

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

: fb.com/vaartha

104 యేళ్ల వృద్ధునికి జైలు నుంచి విముక్తి 5

వ్యోమగాములు లేని గగన్‌యాన్-2025లో..

వరంగల్

Published from Warangal, Karimnagar, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

5-12-2024 గురువారం సంపుటి: 30 సంచిక: 307 పేజీలు: 8+16 వెల: 6.50

కంగారు పెట్టిన భూ 'కంపం'



రెండు తెలుగు రాష్ట్రాల్లో ప్రకంపనలతో పరుగులుతీసిన జనం

మేడారం కేంద్రంగా రిక్టర్‌పై 5.3 తీవ్రత

55 యేళ్ల తర్వాత ఈ స్థాయిలో ఇదే తొలిసారి

మళ్లీ ప్రకంపనలకు అవకాశం: ఎన్‌జిఆర్‌ఐ శాస్త్రవేత్తలు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు4: తెలుగు రాష్ట్రాల్లో పలుచోట్ల స్వల్ప భూ ప్రకంపనలు వచ్చాయి. బుధవారం ఉదయం 7.27 గంటలకు కొన్ని సెకన్ల పాటు భూమి కంపించింది. దీంతో ప్రజలు భయాందోళనకు గురై, ఇళ్ల నుంచి పరుగులు తీశారు. తెలంగాణలోని ములుగు జిల్లా మేడారంలో భూకంప కేంద్రాన్ని అధికారులు గుర్తించారు. దీని తీవ్రత రిక్టర్ స్కేలుపై 5.3గా నమోదైంది. 55 ఏళ్ల తర్వాత తెలుగు రాష్ట్రాల్లో ఈ స్థాయిలో భూకంపం వచ్చిందని ఎన్‌జీఆర్‌ఐ శాస్త్రవేత్తలు తెలిపారు. భూకంప కేంద్రం నుంచి 225 కిలో మీటర్ల పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది.ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, విశాఖపట్నం, జగ్గయ్యపేట, ఏలూరు, నందిగామ సహాపలు ప్రాంతాల్లో భూప్రకంపనలు వచ్చాయి. తెలంగాణలోని హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాలతో పాటు ఉమ్మడి ఖమ్మం, రంగారెడ్డి,కరీంనగర్, వరంగల్ జిల్లాల పరిధిలో భూమి కంపించింది. గుజరాత్‌లో భూకంపం రిక్టర్ స్కేల్‌పై 3.7తీవ్రత నమోదైంది. హైదరాబాద్ నగర పరిధిలోని వనస్థలిపురం, హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ పరిసర ప్రాంతాల్లో భూ ప్రకంపనలు వచ్చాయి. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ములుగు, హనుమకొండతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని కొత్తగూడెం, భద్రాచలం, మణుగూరు, చింతకాని, చర్ల, ఇల్లెందు, నాగులవంచ ప్రాంతాల్లో భూమి కంపించింది. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సుమారు 3 సెకన్ల పాటు భూ ప్రకంపనలు వచ్చినట్లు స్థానికులు తెలిపారు. మరోవైపు మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లోనూ భూమి కంపించినట్లు తెలుస్తోంది. మహారాష్ట్రలోని సిర్వంచ,అహేరి, గడ్చిరోలి, చంద్రాపూర్‌లో స్వల్ప భూప్రకంపనలు వచ్చాయి. ములుగు సమీపంలో ఉదయం వచ్చిన భూకంపంతో ఎలాంటి నష్టం జరగలేదని జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా

>>2

ఇందిరమ్మ రాజ్యంలో యువ వికాసం

యేడాది పాలనలో 55,143 ఉద్యోగాలు భర్తీ చేశాం

పదేళ్ల పాలన, పదినెలల పాలనను ప్రజలు బేరీజు వేసుకోవాలి

ఎకరంలో కోటి రూపాయల ఆదాయం పొందే రహస్యం చెప్పని కెసిఆర్

1.53 కోట్ల మె. ట. వడ్లు పండించి రికార్డు సృష్టించాం

పెద్దపల్లి జిల్లా విజయోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్

రూ.1024 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెద్దపల్లి జిల్లాలో బుధవారం జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న సిఎం రేవంత్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: ప్రభుత్వ రంగంలోనే కాకుండా ప్రైవేట్ రంగంలో కూడా యువతకు ఉపాధి లభించేలా నైపుణ్య శిక్షణపై దృష్టి సారించామని, నిరుద్యోగ సమస్యను శాశ్వతంగా తొలగించే దిశగా కృషి చేస్తున్నామని, రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంలో యువ వికాసానికి బాటలు వేశామని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా బుధవారం పెద్దపల్లి జిల్లా పెద్ద కల్వలలో నిర్వహించిన యువ వికాసం విజయోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. యువ వికాసం విజయోత్సవ సభలో పాల్గొనేందుకు పెద్దపల్లి జిల్లాకు వచ్చిన ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డికి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు ఘనస్వాగతం పలికారు. అనంతరం పెద్ద కల్వలలో ఏర్పాటు చేసిన యువ వికాసం విజయోత్సవ సభకు చేరుకున్న సిఎం రేవంత్ రెడ్డి జిల్లాలో 1024 కోట్ల 90లక్షలతో చేపట్టి పలు అభివృద్ధి కార్యక్రమాలకు వర్చువల్‌గా శంకుస్థాపన

>>2

9 నుంచి అసెంబ్లీ

పలు కీలక చట్టాలు ఆమోదించేందుకు సర్కార్ సన్నద్ధం

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు4: సభా సమరం షురూ కానుంది. తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు ఈనెల 9న ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేశారు. డిసెంబర్ 9న ఉదయం 10.30 గంటలకు సమావేశం ప్రారంభం కానున్నాయి. పలు అంశాలు ఈ సమావేశాల్లో చర్చించనున్నట్లు తెలుస్తోంది. పలు కీలక చట్టాల ఆమోదానికి రేవంత్ సర్కార్ సిద్ధం చేస్తోంది. పంచాయతీ ఎన్నికలపై చర్చించే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాలు ఎన్ని రోజులు నిర్వహిస్తారనేది ఈనెల 9న సభ వాయిదా పడిన అనంతరం జరిగే బీఏసి సమావేశంలో నిర్ణయించనున్నారు. సంక్రాంతి తర్వాత రైతు భరోసా నిధులు రైతుల ఖాతాల్లో వేస్తామని సిఎం రేవంత్‌రెడ్డి ఇటీవల ప్రకటించారు. అందుకు సంబంధించిన విధి విధానాల రూపకల్పనపై ఏర్పాటైన మంత్రివర్గ ఉపసంఘం ఇప్పటికే పలు అంశాలతో కూడిన నివేదికను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ

>>2

హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహం పెడతాం -సిఎం రేవంత్

7

ఐటి కేంద్రంగా హైదరాబాద్

బుధవారం సిఎం రేవంత్ తో భేటీ అయిన గూగుల్ ప్రతినిధుల బృందం

దేశంలోనే మొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ ఏర్పాటుకు కీలక ఒప్పందం

ఎఐ ఆధారిత భద్రత, పరిశోధనలకు వేదిక

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు 4: డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందు వరుసలో ఉందని, ఐటీ సంస్థలకు హైదరాబాద్ కేంద్రంగా మారిందని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం గూగుల్ కంపెనీతో కీలక ఒప్పందం చేసుకుంది. హైదరాబాద్‌లో దేశంలోని మొట్టమొదటి గూగుల్ సేఫ్టీ ఇంజినీరింగ్ సెంటర్ (జిఎస్ఈసీ)ని నెలకొల్పేందుకు గూగుల్ కంపెనీ ముందుకొచ్చింది. గూగుల్ చీఫ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ఆఫీసర్ రాయల్ హాన్సెన్ అధ్వర్యంలోని కంపెనీ ప్రతినిధి బృందం బుధవారం జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో భేటీ అయ్యారు. గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు వల్ల ప్రపంచ వ్యాప్తంగా ఎదురవుతున్న సైబర్ సమస్యలపై హైదరాబాద్ కేంద్రంగా పరిష్కారం లభిస్తుందని సిఎం రేవంత్‌రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్‌లో స్థాపించే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ప్రపంచంలోనే 5వది. ఏషియా పసిఫిక్ జోన్లో టోక్యో తర్వాత ఏర్పాటు చేస్తున్న రెండో సెంటర్ ఇదే. గూగుల్ సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ (జిఎస్ఈసీ) ప్రత్యేకమైన అంతర్జాతీయ సైబర్ సెక్యూరిటీ హబ్. ఇది అధునాతన భద్రత,ఆన్‌లైన్ భద్రతా ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో కీలక పాత్ర పోషిస్తుంది. అత్యాధునిక పరిశోధన,ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత భద్రత, సైబర్ సెక్యూరిటీ నిపుణులు, పరిశోధకులకు ఈ సేఫ్టీ సెంటర్ సహకార వేదికగా ఉపయోగపడుతుంది. దేశంలో నైపుణ్యాభివృద్ధిని పెంపొందించి, ఉపాధి పెంచడం, సైబర్ సెక్యూరిటీ సామర్థ్యాలు పెంపొందించే లక్ష్యంగా ఈ సెంటర్ పని చేస్తుంది. ఇప్పటికీ భారీ సంఖ్యలో ఉద్యోగులున్న గూగుల్ ప్రపంచంలోనే అతిపెద్ద కార్యాలయాన్ని హైదరాబాద్‌లో నిర్మిస్తోంది.ఈ ఏడాది అక్టోబర్ 3న జరిగిన గూగుల్ ఫర్ ఇండియా 2024 కాన్క్లేవ్‌లోనే సేఫ్టీ ఇంజనీరింగ్ సెంటర్ ఏర్పాటు విషయాన్ని ఆ కంపెనీ ప్రకటించింది. అప్పటి నుంచి జీఎస్ఈసీని తమ రాష్ట్రంలోనే నెలకొల్పాలని, గూగుల్ పెట్టుబడులను ఆహ్వానించేందుకు వివిధ రాష్ట్రాలు పోటీ పడ్డాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన సందర్భంగా గూగుల్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హాన్సెన్ మాట్లాడుతూ.. డిజిటల్ స్కిల్ డెవలప్‌మెంట్‌లో తెలంగాణ ముందంజలో ఉందని అన్నారు. 'ప్రపంచ వ్యాప్తంగా ఐటీ, ఐటీ ఇంజనీరింగ్ సర్వీసెస్ అభివృద్ధికి హైదరాబాద్ కేంద్రంగా ఉంది. ఇప్పటికే ప్రపంచంలో పేరొందిన అయిదు టెక్ కంపెనీలు గూగుల్, మైక్రోసాఫ్ట్, ఆపిల్, అమెజాన్, ఫేస్‌బుక్ ఇక్కడే ఉన్నాయి. ఇప్పుడు సేఫ్టీ సెంటర్ ద్వారా స్థాయిలో సైబర్ సేఫ్టీ సమస్యలను వేగంగా పరిష్కరించే వీలుంటుందని అభిప్రాయపడ్డారు. ఈ సెంటర్ ఏర్పాటుతో వేల సంఖ్యలో ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి.

నేడే 'మహా' సిఎం ప్రమాణం

ఫడ్నవిస్‌తో పాటు షిండే, అజిత్‌లు కూడా

ఆజాద్ మైదాన్‌లో భారీ ఏర్పాట్లు

ముంబయి,డిసెంబరు 4: మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవిపై నెలకొన్న ఉత్కంఠ ఎట్టకేలకు వీడింది. బిజెపి శాసనసభా పక్ష నాయకుడిగా దేవేంద్ర ఫడ్నవిస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బుధవారం విధాన్‌సభ ఆవరణలో జరిగిన బిజెపి శాసనసభా పక్ష సమావేశంలో కేంద్ర పరిశీలకులు ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, గుజరాత్ మాజీ సీఎం విజయ్‌రూపానీలు ఎమ్మెల్యేలతో చర్చలు జరిపారు.

>>2

'పట్నం' క్వాష్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, డిసెంబరు4: బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. కొడంగల్ కోర్టు ఇచ్చిన రిమాండ్ ఉత్తర్వులను కొట్టివేయాలంటూ దాఖలైన క్వాష్ పిటిషన్‌ను తిరస్కరిస్తూ న్యాయమూర్తి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. కింది కోర్టులు ఇచ్చిన ఉత్తర్వులను కొట్టేయాలన్న నరేందర్‌రెడ్డి పిటిషన్‌ను ధర్మాసనం తిర స్కరించింది. నిందితుడు దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను మెరిట్స్ ఆధారంగా పరిశీలించాలని సంబంధిత కోర్టును హైకోర్టు ఆదేశిం చింది. లగచర్ల దాడి ఘటనలో బోంరాస్‌పేట పోలీసులు పట్నం నరేందర్ రెడ్డిని ప్రధాన నిందితుడిగా చేర్చారు.

>>2

పిఎస్ఎల్వి-సి59 ప్రయోగం నేటికి వాయిదా

సాంకేతిక వైఫల్యమే కారణం

నేటి సాయంత్రం 4.12 గంటలకు మళ్లీ ప్రయోగిస్తాం

5

పురుషులకే నెలసరి వస్తే..

ఆ సమస్య తెలుస్తుంది..

ఎంపిలో న్యాయమూర్తుల తొలగింపుపై సుప్రీం గరంగరం

న్యూఢిల్లీ, డిసెంబరు 4: ఒక మహిళా జడ్జికి గర్భస్రావం అయిన పరిస్థితిని కనీస పరిగణనలోనికి తీసుకోకుండా తొలగించడాన్ని సుప్రీంకోర్టు తీవ్రంగా పరిగణించింది. మధ్యప్రదేశ్ హైకోర్టు నిర్ణయాన్ని సువోమోటోగా విచారణ జరిపింది. ఆశించిన స్థాయిలో పనితీరు లేదనే కారణంతో ఆరుగురు సివిల్‌జ డ్జిలను తొలగిస్తూ మధ్యప్రదేశ్ హైకోర్టు గత ఏడాది సంచలన నిర్ణయం ప్రకటించింది. వారిలో నలుగురిని తిరిగి విధుల్లోకి తీసుకోవాలని హైకోర్టు ఫుల్‌బెంచ్ నిర్ణయించింది.

>>2

తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చితే చరిత్ర క్షమించదు

అప్పుల మీద కాదు.. రేవంత్ రెడ్డి తప్పుల మీద ప్రజల్లో చర్చ

సిఎంపై ఘాటైన వ్యాఖ్యలు చేసిన మాజీ మంత్రి కెటిఆర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,డిసెంబరు4: తెలంగాణ తల్లి విగ్రహం మార్చాలని సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, ఎమ్మెల్యే కేటీఆర్ తీవ్రంగా స్పందించారు. సీఎం రేవంత్ తీరుపై నిప్పులు చెరిగారు. ఆయన బుద్ధి కురచ బుద్ధి అంటూ ఘాటైన వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, కేసీఆర్ మీద కోపంతో రేవంత్ రెడ్డి.. తెలంగాణ తల్లి రూపాన్ని మార్చుతున్నారని విమర్శించారు. తన ప్రయత్నాన్ని రేవంత్ రెడ్డి విరమించుకోవాలని కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. లేదంటే,నాలుగేళ్ల తరువాత జరగాల్సిన కార్యక్రమం జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. రాహుల్ గాంధీ తండ్రి విగ్రహాన్ని పెట్టిన స్థానంలో భవిష్యత్‌లో తెలంగాణ తల్లి విగ్రహం ఉంటుందని తేల్చి చెప్పారు. 2007లో తెలంగాణ తల్లి విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేశారని గుర్తు చేసిన కేటీఆర్.. తెలంగాణ సమాజం గొప్పతనానికి తెలంగాణ తల్లి నిదర్శనం అని పేర్కొన్నారు. కానీ, నేడు తెలంగాణ తల్లిని పేదరికానికి నిదర్శనంగా రేవంత్ రెడ్డి మార్చారని విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ఆనావాళ్ళు రూపుమాపుతాననటం ఆయోదయోగ్యం కాదన్నారు. ఇందిరాగాంధీ ప్రతిష్టించిన భరతమాత రూపాన్ని వాజపేయి మార్చలేదని గుర్తు చేశారు. ట్యాంక్ బండ్‌పై ఎన్టీఆర్ పెట్టిన విగ్రహాల గురించి మాట్లాడే రేవంత్.. కేసీఆర్ పెట్టిన అంబేద్కర్ విగ్రహం గురించి ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. నూతన సచివాలయం, కమాండ్ కంట్రోల్ సెంటర్ కేసీఆర్ విజన్‌కు నిదర్శనం అని పేర్కొన్నారు. పరాజితుల చరిత్రను చెరిపే మూర్ఖపు కుట్రకు రేవంత్ తెరతీశారని కేటీఆర్ నిప్పులు

>>2

ప్రతి సోమవారం హైడ్రా ఫిర్యాదుల స్వీకరణ

3

ఒకే గొడుగు కిందకు గ్రామీణ బ్యాంకులు

తెలంగాణ స్టేట్ గ్రామీణ బ్యాంకుగా మార్పు

దేశ వ్యాప్తంగా 43 బ్యాంకులు 28కి కుదింపు

నాబార్డుకు కేంద్రం ఉత్తర్వులు

హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త: నాబార్డు పరిధిలోని రీజినల్ రూరల్ బ్యాంకులన్నింటినీ కలిపి తెలంగాణ స్టేట్ గ్రామీణ బ్యాంకుగా ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపింది. ఈ మేరకు 2025 జనవరి నుంచి అందుబాటులోకి తీసుకురావాలని జాతీయ వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి బ్యాంకు (నాబార్డు)కు బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. తెలంగాణలో ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ సేవలు అందిస్తుయి. వీటిని విలీనం చేసి తెలంగాణ గ్రామీణ బ్యాంక్‌గా చేస్తారు. తెలంగాణలోని ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికా స్ బ్యాంక్ విభాగాన్ని ఇందులో విలీనం చేస్తారు. కాగా తెలంగాణలో రీజనల్ రూరల్ బ్యాంకులకు సంబంధించి 950 పైగాశాఖలు, 17 ప్రాంతీయ కార్యాలయాలతో రాష్ట్రంలో అతిపెద్ద నెట్‌వర్క్‌ను కలిగి ఉన్నాయి. రాష్ట్ర విభజన జరిగిన 2014కు సంబంధించి గత అక్టోబర్‌లో ఆస్తులు, అప్పుల విభజనకు రెండు తెలుగు రాష్ట్రాలు సమ్మతించడంతో తెలంగాణ స్టేట్ గ్రామీణ బ్యాంకు ఏర్పాటుకు మార్గం సుగమమైంది. ఈ నేపథ్యంలో రాష్ట్రం మొత్తానికి ఒకే గ్రామీణ బ్యాంకు ఏర్పాటు చేయాలని కేంద్రం నాబార్డుకు సూచించింది. కాగా ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల విలీనానికి కేంద్రం మరో అడుగు ముందుకేసింది. ఇప్పటికే నవంబర్ 20లోగా గ్రామీణ బ్యాంకుల స్పాన్సర్ బ్యాంకుల నుంచి విలీనంపై అభిప్రాయాలు సేకరించింది. దేశంలోని 43 గ్రామీణ బ్యాంకులను 28గా విలీనం చేయాలని కేంద్రం నిర్ణయించింది. ప్రధానంగా ఖర్చుల నియంత్రణ కోసం దేశంలోని పలు గ్రామీణ బ్యాంకుల విలీనానికి ఆమోదం తెలిపినట్లు సమాచారం. దశల వారీగా బ్యాంకుల విలీన ప్రక్రియ చేపట్టిన ఆర్థిక మంత్రిత్వ శాఖ నాలుగో దశలో గ్రామీణ బ్యాంకుల విలీన ప్రక్రియ చేపడుతోంది. ఈ దశలో 43 గ్రామీణ బ్యాంకుల సంఖ్య విలీనం చేసి 28కు తగ్గించనుంది. విలీన ప్రక్రియకు ఇప్పటికే కేంద్ర ఆర్థిక శాఖ ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం.

>>2

పెద్దపల్లి జిల్లాలో బుధవారం జరిగిన విజయోత్సవ కార్యక్రమంలో అభివాదం చేస్తున్న సిఎ రేవంత్, డి. సిఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, శ్రీధర్‌బాబు తదితరులు

మార్చితే చరిత్ర క్షమించదు

>> చెరిగారు.కాంగ్రెస్ ఏడాది పాలనపై తీవ్ర వ్యాఖ్యలు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఏమున్నది గర్వకారణం? అని ప్రశ్నించారు కెటిఆర్. రేవంత్ రెడ్డి సన్నాసి ముఖ్యమంత్రిగా నిలిచిపోతారని వ్యాఖ్యానించారు. తప్పుడు కూతలు కూస్తోన్న రేవంత్ రెడ్డిని విడిచిపెట్టేది లేదని హెచ్చరించారు. రుణమాఫీ పాక్షికంగా మాత్రమే జరిగిందని,ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెబుతున్న దాని ప్రకారం రాష్ట్రంలో రూ.11, 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ జరిగిందన్నారు. డబ్బు సంచులతో దొరికిన దొంగ రేవంత్ అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దొంగనే దొంగ అన్నట్లు ముఖ్యమంత్రి వ్యవహారముందని విమర్శించారు. గురుకుల విద్యార్థులను బీఆర్ఎస్ ఎవరెస్ట్ ఎక్కించిందని.. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం పాడె ఎక్కిస్తోందంటూ నిప్పులు చెరిగారు. కేసీఆర్‌కు వెయ్యి ఎకరాల్లో ఫాంహౌస్ ఉందని నిరూపిస్తే రేవంత్ కే రాసిస్తామని కేటీఆర్ సవాల్ విసిరారు. రేవంత్ పాలనలో ప్రజలకు తిప్పలు.. తెలంగాణకు లక్షల కోట్లు అప్పులే మిగిలాయన్నారు. జోసెఫ్ గోబెల్ ఆదర్శంగా ముఖ్యమంత్రి, మంత్రులు పాలన చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పాలనలో ఎనుములు బ్రదర్స్ మాత్రమే బాగుపడ్డారని కేటీఆర్ ఆరోపించారు.తెలంగాణ రైజింగ్ కాదు.. రేవంత్ బ్రదర్స్ రైజింగ్.. తెలంగాణ ఫాలింగ్ నడుస్తోందని కేటీఆర్ విమర్శించారు. భవిష్యత్‌లో రేవంత్ బ్రదర్స్ ఆస్తులు అదానీని దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసం లేదన్నారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి కుర్చీకే కళంకం తీసుకొచ్చారన్నారు. కేసీఆర్‌ను తిట్టడం.. దేవుళ్ళ మీద ఒట్లు తప్ప రేవంత్ చేసిందేమీ లేదన్నారు. తెలంగాణ రైజింగ్ ఎట్లనో సీఎం రేవంత్ చెప్పాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి, కేసీఆర్ గాయం, కవిత అరెస్ట్ సహా.. ఏడాదిగా అనేక ఆటు పోట్లు ఎదుర్కొన్నామని కేటీఆర్ పేర్కొన్నారు. ఏడాది కాలంగా కేసులను సైతం తట్టుకుని నిలబడ్డామన్నారు. కాంగ్రెస్ బాధితులతో తెలంగాణ భవన్ జనతా గ్యారేజ్‌గా మారిందన్నారు. కేసీఆర్ నాయకత్వంలో మరో నాలుగేళ్లు పోరాటానికి సిద్ధంగా ఉన్నామని చెప్పారు. అప్పుల మీద కాదు.. రేవంత్ రెడ్డి తప్పుల మీద ప్రజల్లో చర్చ జరగాలన్నారు. 2 లక్షల ఉద్యోగాల హామీనిచ్చిన రేవంత్, రాహుల్ గాంధీ బండారం బయటపెడతామన్నారు. రేవంత్ చేస్తున్న అరాచకాలపై రాహుల్ గాంధీకి లేఖ రాస్తామని కెటిఆర్ తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ పెద్దలు కొన్ని అబద్దాలు పదేపదే వల్లె వేస్తుంటే బాధ అనిపిస్తుంది. ఒక అబద్దాన్ని వందసార్లు చెప్తే నిజమైపోతదనే నానుడి ఏదైతో ఉందో దాన్ని అనుసరించుకుని ఇవాళ జోసెఫ్ గోబెల్స్‌ను ఆదర్శంగా తీసుకుని ఈ సీఎం, మంత్రివర్గం ప్రయత్నం చేస్తోంది.

తరగతి గదిలోనే టీచర్ అనుమానాస్పద మృతి

పిల్లలు కొట్టడంవల్లే మృతిచెందాడని భార్య ఫిర్యాదు

రాయచోటి,డిసెంబరు 4: కడపజిల్లాలో తీవ్ర విషాదం నెలకొంది. తరగతి గదిలోనే ఓ ఉపాధ్యాయుడు అనుమానాస్పద స్థితిలోమృతిచెందాడు. పోలీసులు మృతుని బంధువులు తెలిపిన వివరాలప్రకారం రాయచోటి పట్టణం కొత్తపల్లి ఉర్దూ హైస్కూలులో ఎజాస్ అహ్మద్ అనే ఉపాధ్యాయుడు తరగతి గదిలోనే కుప్పకూలాడు. విద్యార్థులు అల్లరిచేస్తుండగా వారిపై కేకలువేసే సమయంలో గుండెపోటుకు గురై కుప్పకూలినట్లు తెలుస్తోంది వెంటనే గమనించిన సిబ్బంది ఆయన్ను రాయచోటి ఆసుపత్రికి తరలిస్తుండగా అప్పటికే మృతిచెందాడని వైద్యులు ధృవీకరించారు. అయితే తన భర్తది గుండెపోటు కాదని తరగతి గదిలో ముగ్గురు విద్యార్థులు బలంగా కొట్టడం వల్లే చనిపోయాడడని మృతుని భార్య రెహమూన్ ఆరోపించారు. మృతుని భార్య ఫిర్యాదుమేరకు పోలీసులు కేసునమోదుచేసిదర్యాప్తు చేస్తున్నారు.టీచర్‌మృతదేహాన్ని పోస్టుమార్టంకోసం ఆసుపత్రికి తరలించారు.

కొట్టివేసిన హైకోర్టు

>> గత నెల 13వ తేదీన నరేందర్ రెడ్డిని అరెస్ట్ చేసిన పోలీసులు, కొడంగల్ కోర్టులో హాజరుపర్చిన సంగతి తెలిసిందే.అధికారులపై దాడికి పట్నం నరేందర్ రెడ్డి కుట్ర పన్నారని, ప్రజలను రెచ్చగొట్టారని ఈ మేరకు రిమాండ్ రిపోర్టులో పోలీసులు పేర్కొన్నారు. భూసేకరణకు వ్యతిరేకంగా పలు సందర్భంగా బహిరంగంగా మాట్లాడి, ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలకు కూడా పాల్పడినట్లు పోలీసులు పేర్కొన్నారు.

ఈ రిమాండ్ రిపోర్టు ఆధారంగా కొడంగల్ కోర్టు పట్నం నరేందర్ రెడ్డికి గత నెలలో రిమాండ్ విధించింది. దీంతో పోలీసులు నరేందర్ రెడ్డిని చర్లపల్లి జైలుకు తరలించారు. రిమాండ్ రిపోర్టులో పోలీసులు తప్పుడు అంశాలు పేర్కొన్నారని, కోర్టు సైతం వాటిని పరిశీలించకుండానే రిమాండ్ విధించిందని పట్నం నరేందర్ రెడ్డి హైకోర్టులో పిటీషన్ దాఖలు చేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు భూసేకరణకు వ్యతిరేకంగా గొడవ వాతావరణం సృష్టించినట్లు తాను వాంగ్మూలం ఇచ్చినట్లు పోలీసులు రిమాండ్ రిపోర్టులో పేర్కొన్నారని తెలిపారు.

తన నుంచి ఎవరూ వాంగ్మూలం సేకరించలేదని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. తన అరెస్ట్ సందర్భంగా పోలీసులు సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పుల ప్రకారం నడుచుకోలేదని నరేందర్ రెడ్డి తరఫు న్యాయవాది కోర్టుకు తెలిపారు. అధికారులపై దాడి చేసిన సురేష్ రాజ్‌తో పట్నం నరేందర్ రెడ్డి తరచూ మాట్లాడారని పోలీసు తరఫు న్యాయవాది కోర్టులో వాదించారు. ఇరువైపుల వాదనలు విన్న కోర్టు రెండు వారాల క్రితం తీర్పును రిజర్వు చేసింది. ఈ రోజు వెల్లడించిన తీర్పులో నరేందర్ రెడ్డి క్వాష్ పిటీషన్‌ను కొట్టేసింది.

9 నుంచి అసెంబ్లీ

>> అంశాలను అసెంబ్లీలో చర్చించి రైతు భరోసా, అర్హులైన రైతులకే దక్కే విధంగా ముందుకు వెళ్లాలని ప్రభుత్వం యోచిస్తోంది. కొత్తగా తీసుకురానున్న ఆర్వోఆర్ చట్టంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగుతున్న కులగణన సర్వే ద్వారా వచ్చే గణాంకాలను అసెంబ్లీలో పెట్టి చర్చించే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి.

బీసీ రిజర్వేషన్,పలు కొత్త చట్టాలు అసెంబ్లీలో చర్చించనున్నట్లు తెలిసింది. అసెంబ్లీ సమావేశాలకు ప్రతిపక్ష నేత కెసిఆర్ రావాలని సిఎం రేవంత్‌రెడ్డి వివిధ సందర్భాలలో డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో కెసిఆర్ వస్తారా? లేదా? అనే దానిపై రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చ జరుగుతోంది.

యువ వికాసం

>> చేశారు. సభా ప్రాంగణంలో సమీపంలో ఏర్పాటు చేసిన ఆపరేషన్ గరుడ, యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ, డిఈఈటి, టాస్క్, ఎన్ఎస్ఐసి, న్యాక్, యువజన క్రీడ శాఖ, సింగరేణి సంస్థ ద్వారా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను సిఎం పరిశీలించారు. అనంతరం గ్రూప్ 4, సింగరేణి పరీక్షల్లో ఉత్తీర్ణ పొంది ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా నియామక పత్రాలు పంపిణీ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో యువతకు నైపుణ్య త అందించే దిశగా ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్శిటీ కిమ్స్ ఆసుపత్రి, లక్ష్య సంస్థ, రెడింగ్ టన్, లాజిస్టిక్ స్కిల్ కౌన్సెల్, జిఎంఆర్ ఎయిర్ పోర్ట్స్, డాక్టర్ రెడ్డి ల్యాబ్స్, ఆర్‌బిందు ఫార్మా, బ్లూవీల్స్ వంటి 7 సంస్థలకు మధ్య ఎంఓయూ పూర్తి చేశారు. ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలను యువతకు చేరువ చేసేందుకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన డిఈఈటి (డిజిటల్ ఎంప్లాయిమెంట్ ఎక్చేంజ్ ఆఫ్ తెలంగాణ)ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా యువ వికాస విజయోత్సవ సభకు హాజరైన ప్రజలను ఉద్దేశించి సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడారు. గత సంవత్సరం ప్రజలు ఇచ్చిన విలక్షణమైన తీర్పు కారణంగా ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, కరీంనగర్ గడ్డ నుంచి తెలంగాణ ఏర్పాటు చేస్తామని ఆనాడు సోనియా గాంధీ ఇచ్చిన మాట మేరకు 2014లో తెలంగాణ ఏర్పాటు చేశామని తెలిపారు. అత్యధికంగా 2లక్షల ఎకరాలలో సన్న రకం వడ్లు పండించిన రైతులు పెద్దపల్లి జిల్లాలో ఉన్నారని, 95శాతం రైతుల ఖాతాలలో డబ్బులు పడ్డాయని అన్నారు. నిరుద్యోగ యువతకు ప్రజా ప్రభుత్వం సంవత్సర పాలనలో 55వేల 143 ఉద్యోగాలు భర్తీ చేశామని, హోం, విద్యా, వైద్య, గ్రూప్స్, రెవెన్యూ, పశు సంవర్ధక శాఖ, పంచాయతీ మొదలగు వివిధ ప్రభుత్వ శాఖలలో ఖాళీలను నింపామని అన్నారు. నరేంద్ర మోడీ గుజరాత్‌కు ముఖ్యమంత్రిగా 14 ఏళ్ల, దేశ ప్రధానిగా 11 ఏళ్ల పని చేశారని, ఏ సంవత్సరమైనా గుజరాత్‌లో 50వేల ఉద్యోగాలు ఇచ్చారా అని ప్రశ్నిస్తూ చర్చకు కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి సిద్ధమా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వం లక్షా 2వేల కోట్లు ఖర్చు పెట్టి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మిస్తే కూలిపోయిందని, శ్రీశైలం, నాగార్జున సాగర్, నెట్టెంపాడు, కల్వకుర్తి, బీమా, కోయిల్ సాగర్, ఎల్లంపల్లి ప్రాజెక్టులు ఎలా ఉన్నాయో, కాళేశ్వరం ఎలా ఉందో కెసిఆర్ చూడాలని అన్నారు. కాళేశ్వరం నుంచి చుక్క నీరు పారనప్పటికీ స్వతంత్రం వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు చరిత్రలో ఎన్నడూ లేనంతా ఏ రాష్ట్రం ఉత్పత్తి చేయనంతగా 66లక్షల ఎకరాల్లో 1.53కోట్ల మెట్రిక్ టన్నుల వడ్లు పండించి, రికార్డు సృష్టించామని అన్నారు. నేడు ప్రజా ప్రభుత్వంలో రైతులకు ప్రతి గింజకు మద్దతు ధరతోపాటు బోనస్ రావడం లేదా రైతులు ఆలోచించుకోవాలని అన్నారు. అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే 25లక్షల 35వేల మంది రైతు కుటుంబాలకు 21వేల కోట్ల రూపాయల రెండు లక్షల వరకు రుణ మాఫీ చేసి చరిత్ర దేశంలోనే ఏదైనా రాష్ట్రానికి ఉందంటే అది తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి మాత్రమేనని అన్నారు. స్వయం సహాయ సంఘాలను గతంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని, రాబోయే 10 సంవత్సరాలలో కోటి మంది మహిళలను కోటీశ్వర్లును చేస్తామని అన్నారు. ఐకెపి కేంద్రాలు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, ఆర్టీసీలో కిరాయి బస్సులు వంటి ప్రతి వ్యాపారంలో మహిళలను భాగస్వామ్యం చేస్తామని అన్నారు. ప్రతి పేద వాడికి విద్యను దగ్గరికి చేసే ప్రయత్నంలో భాగంగా ఏ ప్రాంతంలో జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, పాలిటెక్నిక్ కళాశాలు లేవో పరిశీలించి, మంజూరు చేస్తామని, శాతావాహన యూనివర్శిటీకి లా కాలేజీ, ఇంజనీరింగ్ కాలేజీ మంజూరు చేస్తున్నామని అన్నారు. ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలు పద్ధతి ప్రకారం చెల్లిస్తున్నామని, 40శాతం డైట్ ఛార్జీలు, 200 శాతం వరకు కాస్మోటిక్ చార్జీలు పెంచామని, కోటి 10లక్షల మంది ఆడబిడ్డలకు ఉచితంగా బస్సు ప్రయాణం, 3700 కోట్లు ఖర్చు పెట్టామని, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ సరఫరా చేస్తున్నామని తెలిపారు. 21 నుంచి 35 సంవత్సరాలు మనిషి జీవితంలో చాలా కీలకం, కోచింగ్ సెంటర్ల చుట్టూ తిరిగే యువకులకు విముక్తి కల్పించామని, 5 సంవత్సరాల కోసం ప్రజలు తీర్పు ఇచ్చారని, ఒక్క రోజుల్లోనే అద్భుతాలు జరుగుతాయా, ఏ పనికైనా ఒక పద్ధతి ఉంటుందని అన్నారు. సన్న రకం ధాన్యానికి బోనస్ ఇస్తున్నందుకు ప్రతిపక్ష నాయకుడు కెసిఆర్ ప్రజా ప్రభుత్వాన్ని అభినందించాలని, అప్పుడు ఆయన స్థాయి పెరుగుతుందని అన్నారు. అంతకు ముందు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, ఎమ్మెల్యేలు చింతకుంట విజయ రమణా రావు, మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, పిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ప్రజలను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, ఉన్నత స్థాయి అధికారులు సంబంధిత అధికారులు తదితరులున్నారు.



మాజీ రాష్ట్రపతి ఆర్. వెంకటరామన్ జయంతి సందర్భంగా ఒడిశాలోని భువనేశ్వర్‌లో బుధవారం ఆయన చిత్రం పటం వద్ద పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము.

కంగారు పెట్టిన భూ 'కంపం'

>> ఉందని రాష్ట్ర విపత్తు నిర్వహణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అర్వింద్ కుమార్ తెలిపారు. భూకంపంపై ఎక్స్ వేదికగా ఆయన స్పందించారు. గోదావరి సమీప ప్రాంతంలోని ములుగు వద్ద 5.3 తీవ్రతతో ఉదయం ఉదయం 7.27 నిమిషాలకు భూకంపం వచ్చిందని అన్నారు. దిల్లీలోని నేషనల్ సెంటర్ ఫర్ సెస్మాలజీని సంప్రదించినట్లు తెలిపారు. 40 కిలోమీటర్ల లోతులో భూమిలో ప్రకంపనలు వచ్చాయని, ఎక్కువ లోతులో ఉండండంతో తీవ్రత తక్కువగా ఉందని పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఉన్న సమాచారం మేరకు ఎలాంటి నష్టం జరగలేదన్న అర్వింద్ కుమార్ ప్రకంపనల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తి అప్రమత్తంగా ఉందని తెలిపారు. ములుగు పరిసర జిల్లాల కలెక్టర్లు, అధికారులతో మాట్లాడి పరిస్థితులను ఆరా తీస్తున్నామని అందరినీ అప్రమత్తం చేసినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, గుంటూరు ప్రాంతాల ప్రజలు కూడా ఈ భూ ప్రకంపనల ప్రభావాన్ని చూశారు.

ములుగు కేంద్రంగా వచ్చిన ఈ భూకంపం ప్రభావంతో దాదాపు 225 కి.మీ. వ్యాసార్థంతో భూమి 5 సెకండ్ల దాకా కంపించింది. ఈ నేపథ్యంలో భూ ప్రకంపనలకు గల కారణాలపై ఎన్‌జీఆర్ఐ శాస్త్రవేత్తలు స్పందించారు. భూకంప తీవ్రత 6 వరకు ఎలాంటి ప్రమాదం లేదని ఎన్‌జీఆర్ఐ సైంటిస్ట్ డాక్టర్ శేఖర్ తెలిపారు. గోదావరి పరివాహక ప్రాంతాల్లో భూ ప్రకంపనలు కామన్ అని చెప్పారు. మళ్లీ భూ ప్రకంపలు వచ్చే అవకాశాలు ఉన్నాయని వెల్లడించారు. అయితే తమ అంచనా ప్రకారం భూ ప్రకంపనల తీవ్రత 6కు మించకపోవచ్చని అభిప్రాయపడ్డారు. 1969లో భద్రాచలంలో అత్యధికంగా 5.7 తీవ్రతతో నమోదైందని తెలిపారు. భూప్రకంపనలతో భయాందోళనలు చెందాల్సిన అవసరం లేదని చెప్పారు.కాగా, గోదావరి పరివాహక ప్రాంతంలో భూ ప్రకంపనలు వచ్చాయని ఎన్‌జీఆర్ఐ డైరెక్టర్ తెలిపారు. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలపైనే ఎక్కువ ప్రభావం ఉందని పేర్కొన్నారు. నది పరివాహక ప్రాంతాల నుంచి 300 కి.మీ.వరకు భూకంప ప్రభావం ఉంటుందని అన్నారు. అందువల్లే హైదరాబాద్‌లో భూమి కంపించిందని వివరించారు. మళ్లీ భూ ప్రకంపనలు వచ్చే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. పాత భవనాలు, పగుళ్లు వచ్చిన భవనాలను ఖాళీ చేయడం మంచిదని సూచించారు.

నేడే 'మహా' సిఎం ప్రమాణం

>> చివరకు ఫడ్నవిస్‌ను ఏకగ్రీవంగా ప్రతిపాదించడంతో మూడోసారి ముఖ్యమంత్రిగా దేవేంద్ర గంగాధర ఫడ్నవిస్ ప్రమాణస్వీకారానికి అడ్డంకులు తొలగిపోయాయి. నిన్నమొన్నటివరకూ ఏక్‌నాథ్‌షిండేతో ఉన్న అభిప్రాయబేధాలకు తెరపడింది. హైకమాండ్‌జోక్యంతో షిండే మెత్తబడినట్లే తెలుస్తోంది. సుమారు పక్షంరోజులపాటు కొనసాగిన అనిశ్చితికి ముఖ్యమంత్రి, ఇద్దరు డిప్యూటీ సీఎంల నియామకంతో తెరపడుతోంది. అలాగే మహాయుతి పార్టీల శాసనసభా పక్ష సమావేశంలోకూడా ఫడ్నవిస్‌సీఎం అభ్యర్థిత్వానికి ఆమోదం లభించడంతో ముగ్గురు దిగ్గజనేతల సమక్షంలో గవర్నర్‌ణు కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించాలని లేఖ ఇచ్చారు. దీనితో గవర్నర్ రాధాకృష్ణన్‌కూడా ప్రభుత్వం ఏర్పాటుచేసి మెజార్టీనిరూపించుకోవాలని సూచించారు. గురువారం ఆజాద్‌మైదాన్‌లో సాయంత్రం ఐదు గంటలకు ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవిస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్‌షిండే, అజిత్‌పవార్ లచేత గవర్నర్‌ప్రమాణస్వీకారంచేయిస్తారు.

ఈ ముగ్గురు మాత్రమే తొలుత ప్రమాణంచేస్తారని, కేబినెట్‌పదవుల పంపకాలు ముగిసిన తర్వాతకేబినెట్‌ప్రమాణ స్వీకారం ఆపై స్పీకర్ ఎన్నికలు కొనసాగుతాయని కేంద్రదూతలు ప్రకటించారు. మహాయుతి సమైక్యంగా పనిచేస్తోందని ఈసందర్భంగా ఆర్థికమంత్రి ప్రకటించారు. 2014నుంచి 2019వరకూ సీఎంగా ఉన్న ఫడ్నవిస్ 2019లో రెండోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణం చేసినప్పటికీ రాజకీయ సమీకరణాల నేపథ్యంలో ఐదురోజులకే రాజీనామా చేసారు. తర్వాత మళ్లీ ఇపుడు మూడోసారి సీఎం పగ్గాలుచేపడుతున్నారు. కార్పొరేటర్‌స్థాయినుంచి అంచలంచెలుగా ఎదుగుతూ ముఖ్యమంత్రి పదవికి చేరిన ఫడ్నవిస్ బిజెపి హైకమాండ్ ముఖ్యంగా ప్రధానిమోడీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాలకు అత్యంత విధేయుడు. అయితే కేబినెట్‌లో కీలక పదవులు కోరుతున్న షిండే డిమాండ్‌కు బిజెపి హైకమాండ్ ఎలా స్పందిస్తుందన్నది చూడాలి. కేబినెట్‌లోపదవుల పంపకం బాధ్యతలను కూడా ఫడ్నవిస్‌కే కేంద్రం అప్పగించిందని సమాచారం. తనకు ముఖ్యమైన హోం, రెవెన్యూ, ఆర్థికశాఖలు ఇవ్వాలని ముందుగా షరతులు పెట్టిన షిండే చివరి నిమిషంలో సర్దుకుపోయినట్లు తెలుస్తోంది.

వారం - వర్జ్యం

తేది : 05-12-2024, గురువారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయనం,
హేమంత ఋతువు, శుక్లపక్షం,
చవితి మ.12.50
ఉత్తరాషాఢ సా.5.26
వర్జ్యం : రా.9.24-11.00
దు.ఉ.10.15-11.00, 2) మ.2.42-3.27
శుభసమయం : ఉ.3.45-4.20,
సా.6.00-7.00
రాహుకాలం - మ.1.30-3.00

వారఫలం

మేషం: జీవిత భాగస్వామితో ఏర్పడిన విభేదాలు పరిష్కరింపబడతాయి. వ్యవహారాలలో విజయం

వృషభం: ఆశించిన బదిలీ లేక ఉద్యోగపరమైన ఉన్నతిని పొందుతారు. కాంట్రాక్టులు లాభిస్తాయి.

మిథునం: తీసుకునే నిర్ణయాలు గొప్పగా ఉండవు. నిష్ఠాతుల సలహాలను పరిగణలోనికి తీసుకోవడం మంచిది.

కర్కాటకం : ఇతరులకు కీలకమైన బాధ్యతలను అప్పగించండి. సోదరీ వర్గాన్ని ఆదరిస్తారు.

సింహం: కుటుంబ బాధ్యతలను, వృత్తి వ్యాపారాలను సమపాళ్ళలో సమర్థించుకోగలుగుతారు.

కన్య : అధిక ధనవ్యయాన్ని కలిగి ఉంటారు. ముఖ్యమైన కార్యక్రమాలు సకాలంలో పూర్తి చేస్తారు.

తుల : ఇంటా బయటా అనుకూలంగా వుంటుంది. స్థిరాస్తి వివాదాలు తీరి నూతన ఒప్పందాలు కుదుర్చుకుంటారు.

వృశ్చికం: కోర్టు కేసుల నుండి బయట పడతారు. మాటల చాతుర్యంతో ఎదుటి వారిని ఆకట్టుకుంటారు.

ధనుస్సు: పాతమిత్రుల నుండి విలువైన సమాచారం అందుకొంటారు. స్థలం కొనుగోలు చేస్తారు.

మకరం: వృత్తి, వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయి. ఉద్యోగులకు బదిలీల సూచన.

కుంభం: సంఘంలో పలుకుబడి కలిగిన వ్యక్తులతో పరిచయాలు ఏర్పడతాయి. ధనలాభం.

మీనం : ఆరోగ్య సమస్యలు ఎదురైనా అధిగమిస్తారు. అత్యత్నంగా అవకాశాలు కలిసి వస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోరి, హైదరాబాద్

పురుషులకే నెలసరి వస్తే..

>> ఊరట దక్కని ఇద్దరు ఎంత విజ్ఞపినతచేసినా ఉన్నతన్యాయస్తానం వినిపించుకో లేదు. అయితే ఓ న్యాయమూర్తి తనకు గర్భస్రావం కావడంతోపాటు తన సోదరుడు కేన్సర్‌బారినపడినట్లు హైకోర్టు ధర్మాసనం ముందు వివరణ ఇచ్చినప్పటికీ ఎలాంటి ఫలితం లేకపోయింది. ఈకేసును సుమోమో టోగా స్వీకరించినజస్టిస్ నాగరత్న, ఎన్‌కె సింగ్‌లతోకూడిన ద్విసభ్య ధర్మాసనం విచా రణ చేపట్టింది. ఆ న్యాయమూర్తికి గర్భ విచ్ఛిత్తి జరిగింది. అటువంటి మహిళ మానసికంగా శారీరకంగా ఎంతో వేదనకు గురవుతుంది. పురుషులకూ నెలసరి వస్తే ఆసమస్య ఏంటనేది తెలిసేది అని జస్టిస్ బివి నాగరత్న వ్యాఖ్యలుచేసారు. అలాగే ఆరోగ్య పరిస్థితులను పరిగణనలోనికి తీసుకోకుండా కేవలం పనితీరు ఆధారంగా ఆమెను తొలగిస్తూ మధ్యప్రదేశ్ హైకోర్టు తీసుకున్న నిర్ణయం తప్పుపట్టారు. అలాంటినరపమాణాలు పురుష న్యాయమూర్తులకు కూడా ఉండాలని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఈక్రమంలో సివిల్‌జడ్జిల తొలగింపు విదివిదానాలపై వివరణ ఇవ్వాలని మధ్యప్రదేశ్ హైకోర్టును ఆదేశిస్తూ తదుపరి విచారణను డిసెంబరు 12వ తేదీకి వాయిదావేసింది.

గ్రామీణ బ్యాంకులు

>> మూడు దశల బ్యాంకుల విలీనంలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల సంఖ్య 196 నుంచి 43కి తగ్గింది. ఇప్పుడు వీటి సంఖ్య 28కి చేరనుంది. దేశంలోని పలు రాష్ట్రాల్లో సుమారు 15 ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు విలీనం కానున్నాయి. ఇందులో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన నాలుగు బ్యాంకులు ఉండగా, ఉత్తర్ ప్రదేశ్ లో 3, పశ్చిమ బెంగాల్ 3, బిహార్, గుజరాత్, జమ్మూ, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఒడిశా, మహారాష్ట్ర, కర్ణాటకలలో రెండేసి ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులు ఉన్నాయి. ఈ పరిస్థితుల్లో కేంద్రం ప్రభుత్వం బ్యాంకుల అధిపతులకు రాసిన లేఖలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకుల ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకుని వాటిని మరింత ఏకీకృతంచేయాల్సి నఅవసరాన్ని తెలియజేసింది. ఈ విలీనం ఆర్ఆర్బీల కమ్యూనిటీ కనెక్షన్‌లను బలోపేతం చేయడానికి, వాటి సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించనది అని పేర్కొంది. ఇక 1976 ఆర్ఆర్బీ చట్టం ప్రకారంఏర్పాటు చేసిన ఈ బ్యాంకులు గ్రామీణ ప్రాంతాల్లోని చిన్న రైతులు, వ్యవసాయ కార్మికులు, చేతివృత్తుల వారికి రుణాలు, ఇతర సేవలను అందిస్తున్నాయి. ఈ చట్టాన్ని 2015లో సవరించారు. ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం ఆర్ఆర్బీలలో 50 వాటాను కలిగి ఉంది. స్పాన్సర్ బ్యాంకులు 35 , రాష్ట్ర ప్రభుత్వాలు 15 వాటా కలిగి ఉన్నాయి.

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/12/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:23	SINGAM SERIES Dr No:23
1st Prize Rs.100000/- 172916	1st Prize Rs.100000/- 321122
2nd Prize Rs.7000/- 59624	2nd Prize Rs.7000/- 36090
3rd Prize Rs.3500/-	3rd Prize Rs.3500/-
16904 24395 25930 37653 67843	04639 09338 21982 37216 38167
82234 85067 93224 94412 98065	57777 58915 64893 67186 94840
4th Prize Rs.200/-	4th Prize Rs.200/-
2982 3408 4301 6441 6470	1015 3119 4586 6316 6360
7656 8320 9184 9756 9970	6926 7410 7452 9567 9569
5th Prize Rs.100/-	5th Prize Rs.100/-
1308 2012 2024 2533 6003	0479 1213 2900 4224 4529
7230 7802 7944 9478 9900	5244 6989 9121 9651 9815
6th Prize Rs.50/-	6th Prize Rs.50/-
0057 2198 4047 5623 6856 8501	0072 1994 3300 4759 6464 8364
0168 2429 4343 5726 6924 8594	0142 2012 3323 4777 6542 8403
0256 2579 4462 5782 7000 8658	0177 2029 3330 4910 6553 8524
0397 2584 4513 5904 7083 8719	0308 2088 3673 5195 6738 8614
0569 2659 4530 5983 7161 8859	0388 2131 3768 5201 6907 8728
0596 2785 4532 6098 7212 8885	0563 2221 3781 5209 6924 8810
0732 2963 4696 6109 7303 8954	0687 2260 3818 5496 6958 8992
0852 3021 4727 6226 7363 9055	0726 2391 4313 5499 6978 9035
1165 3081 4949 6366 7412 9147	0746 2569 4390 5522 7017 9115
1208 3576 5010 6416 7425 9439	0918 2937 4394 5645 7256 9132
1550 3578 5032 6445 7457 9658	1060 2943 4528 5806 7296 9325
1607 3601 5154 6544 7861 9695	1120 2993 4564 5919 7839 9332
1648 3615 5316 6607 7895 9737	1171 3050 4571 5938 7883 9401
1711 3634 5341 6649 7906 9817	1540 3209 4616 6244 8004 9593
1798 3814 5368 6695 8108 9827	1697 3219 4654

కాళేశ్వరం,పోలవరం భద్రతపై అనిశ్చితి సృష్టించిన భూకంపం

భూకంపాలకు బాటలు వేస్తున్న భారీజలాశయాలు

భూమి గట్టిభాగంపై నీటిపీడన ప్రభావంతో తరుచూ ప్రకంపనలు

హైదరాబాద్,డిసెంబరు 4,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రం ములుగు జిల్లా కేంద్రంకు ఈశాన్యంవైపు 50కి.మి దూరంలో భూకంపకేంద్రం ఉండటంతో తెలుగు రాష్ట్రాలలో గోదావరి నదిపై ఉన్న కాళేశ్వరం, పోలవరం ప్రాజెక్టులపై భద్రతపై అనిశ్చితి ఏర్పడింది. మేడిగడ్డ ఇప్పటికే కుంగిపోగా,పోలవరం వరుస వరదలతో కొట్టుకొని పోయిన డయాఫ్రంవాల్,తరుచూ కోతకు గురవుతున్న నదీగర్భం, రాక్‌ఫిల్ డ్యామ్ నిర్మించాల్సిన ప్రాంతంలో దెబ్బతినడం ప్రాజెక్టు నిర్మాణంలో ఇబ్బందులు పెడుతుంటే ఇప్పుడు గోదావరి బేసిన్‌లో భూకంపం రావడంతో ఈ ప్రాజెక్టుల భవిష్యత్‌పై పరివాహక ప్రాంతంలో భయాలు పెంచేస్తున్నాయి. బుధవారం ఉదయం 7.27 నిమిషాలకు భూమికంపం వచ్చింది. రిక్టర్ స్కేల్‌పై 5.0గా తీవ్రత నమోదైంది. దీనికారణంగా భూకంప కేంద్రం నుంచి 225కి.మి పరిధిలో ప్రకంపనల ప్రభావం కనిపించింది.కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్, పోలవరం నిర్మాణాల వల్ల భూపొరల్లో 40 కిమి కింద నీటిపీడన ప్రభావం ఏర్పడటం వల్ల కూడా తరుచూ భూపలకలు విరగడం వల్ల కూడా ఈ ప్రకంపనలు వచ్చే అవకాశం ఉంటుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఉత్తరతెలంగాణ ప్రాంతం,కరీంనగర్,వరంగల్, ఖమ్మం,ఆదిలాబాద్ అంతేకాదు రంగారెడ్డి తదితర పూర్వజిల్లాల పరిధిలో భూప్రకంపనాలు నమోదైనాయి. ఆంధ్రప్రదేశ్‌లోని విజయవాడ, ఏలూరు, విశాఖపట్నం వరకు భూమి కంపించింది. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగుబాటుతో ఇప్పటికే అక్కడి భూభౌతిక పరిస్థితిపై అనేక అనుమానాలు ఉన్నాయి. గోదావరి నదిలో అవక్షేపణ (సెడిమెంటేషన్) అధికమోతాదులో ఉండటంతో అక్కడ భూపొరల్లో కదలికలు కూడా ఉంటాయి.మరోవైపు సింగరేణి బొగ్గు గనులు అండర్‌గ్రౌండ్,ఓపెన్‌కాస్టులు గనులు ఉండటంతో ఈ ప్రాంతంలోని పోలవరం, కాళేశ్వరం ప్రాజెక్టులు ఉండటంతో వాటి భవితవ్యంపై కూడా ప్రజలు ఆందోళన చెందుతున్నారు. సింగరేణి గనులు తవ్వడం కృత్రిమ జలాశయాలు పెరిగిపోవడంతో నేల మొత్తదనం ఎక్కువై భూకంప తరంగాలు వేగంగా వ్యాపించే పరిస్థితులు భూమిలో ఏర్పడ్డాయని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.పోలవరం జలాశయం 118800 చ.మై. ఎపి,తెలంగాణ,చత్తీస్‌ఘడ్ ఒరిస్తా రాష్ట్రాలు పరివాహక ప్రాంతం విస్తరించి 194టిఎంసిల నీటిని నిలుపుకొనే సామర్థ్యం కలిగి ఉంటుంది.గరిష్ఠ నీటిలోతు 32.08 మీటర్లు అంటే 150అడుగుల నీటి మట్టం ఉంటుంది. కాళేశ్వరం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులో మేడిగడ్డ, అన్నారం,సుందిళ్ళ బ్యారేజిల నుంచి 160టిఎంసిల నీటిని ఎత్తిపోయడానికి డిజైన్ చేశారు. 16.17టిఎంసిల గరిష్ఠనీటి సామర్థ్యం కలిగిన ఈ ప్రాజెక్టు నిర్మించిన కొద్ది నెలలకే కూలడం మొదలు పెట్టింది. 2023 అక్టోబరులో ఏడవబ్లాక్ మొత్తం కుంగిపోయింది.పెద్దరిజర్వాయర్లు భూకంపాలను సృష్టించడానికి ప్రభావితం చేస్తాయని చెప్పడానికి మహారాష్ట్రలోని కొయినా ఆనకట్ట ఒక ప్రయోగశాలగా మారింది. ఆరు దశాబ్దాల క్రితం మన దేశంలో కొయినా ప్రాజెక్టు పరిసరాలలో 1967డిసెంబరు 10న భూకంపం సంభవించడంతో 200 మంది ప్రజలు చనిపోయారు వేలాది మంది గాయాలపాలైనారు 80శాతంకు పైగా ఇళ్ళు నేలమట్టమైనాయి. డ్యామ్‌కు ఐదు కిలోమిటర్ల దూరంలోనే భూకంపకేంద్రం ఉన్నది. సహజవనరులను అతిగా ధ్వంసంచేయడం, అభివృద్ధిపేరుతో ప్రకృతి విధ్వంసం చేయడం భూస్వభావం మార్పులు లోనై ఇంలాంటి పరిణామాలు ఏర్పడుతున్నాయి. భూకంపకేంద్రం ఉన్న ప్రాంతంలోనే ఆగస్టు 31న గాలిదుమారం ఆకస్మికంగా వచ్చిదాపు లక్షకుపైగా చెట్లు నూటాయాభై ఎకరాలలో కూలిపోయాయి. వీటికి సమీపంలో ఒకవైపు మేడిగడ్డ బ్యారేజి మరోవైపు పోలవరం డ్యామ్ ఉంది. తెలుగురాష్ట్రాలలో బుధవారం ఉదయం వచ్చిన భూప్రకంపనలపై జిఎస్ఐ సీనియర్ సైంటిస్టు గుండ రమేష్ మాట్లాడుతూ తెలంగాణలో గ్రానైట్‌పొరలతో ఉంటుందని కాళేశ్వరం పొలవరం రిజర్వాయర్ల వల్ల కలిగిన నీటి ఒత్తిడి కారణంగా భూకంపం వచ్చిందని చెప్పడానికి ఏలాంటి ఆధారాలు లేవని అభిప్రాయపడ్డారు. కృత్రిమనీటి నిల్వల జలాశయాల వల్ల 90కిపైగా భూకంప ప్రదేశాలు ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడ్డాయి.

సీనియర్ సైంటిస్ బివి సుబ్బారెడ్డి భూకంపాలకు వివిధ కారణాలు ఉంటాయని కాళేశ్వరం ప్రాజెక్టు ఒక కారణమై ఉండొచ్చని అభిప్రాయపడ్డారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మించిన ప్రాంతం భూకంప వైపరిత్యంకు అనుకూల ప్రదేశంగా ఉందని నీటిపీడనం ఎక్కువైతే భూకంపం వచ్చే అవకాశం ఉటుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఎన్‌జిఆర్ఐ అధికారి డాక్టర్ శేఖర్ భద్రాచలంలో 1969లో కూడా సంభవించిందని గోదావరి పరివాహక ప్రాంతంలో ఇది మామూలే అని,మళ్ళీ భూకంపం వచ్చే అవకాశం ఉందని ప్రజలు భయాందోళన చెందాల్సిన అవసరంలేదని భరోసా ఇచ్చే ప్రయత్నంచేశారు. జిఎస్ఐ సీనియర్ సైంటిస్ట్ గుండ రమేష్ మాట్లాడుతూ హిమలయపర్వత ప్రాంతాల్లో నేలలో గట్టిదనం ఉండదని అక్కడ ప్రమాదకరమైన భూకంపాలు వస్తాయని ముఖ్యంగా వాయువ్య భారతంలో తీవ్రమైన భూకంపాలు వచ్చే అవకాశం ఉంటుందని లాతూరు అనుభవాలను ఆయన గుర్తుచేశారు. హిమాలయాలు అవి ఒకప్పుడు సముద్రాలని అక్కడ నేల మెత్తదనంగా ఉంటుందని జోన్-5లో ఉన్న ఏరియాల్లో తీవ్రత ఎక్కువ ఉంటుంది. 1969 జూలై 5న భద్రాచలం వద్ద రిక్టర్‌స్కేల్‌పై5.7తొ అత్యధిక తీవ్రత కలిగిన భూకంపం వచ్చిందని ఆయన తెలిపారు. తెలంగాణ,ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించిన సహజ జలాశయాలు,కృత్రిమ జలాశయాలు భూకంపాల వల్ల దెబ్బతింటాయని కూలిపోతాయనే భయం వూహాజనితమని ఆయన అభిప్రాయపడ్డారు.

ఫోన్ ట్యాపింగ్ కేసుపై హైకోర్టును ఆశ్రయించిన హరీష్ రావు

హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త: రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో తనపై నమోదైన కేసును కొట్టి వేయాలని కోరుతూ మాజీ మంత్రి హరీష్ రావు బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. కాంగ్రెస్ నాయకుడు, సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హరీష్ రావుతో పాటు హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావుపై పంజాగుట్ట పోలీసు స్టేషన్‌లో మంగళవారం నాడు కేసు నమోదవడం విదితమే. ఈ సందర్భంగా చక్రధర్ గౌడ్ హరీష్ రావుపై తీవ్రమైన ఆ రోపణలు చేయడం విదితమే. దీనిపై హరీష్ రావు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తూ కేవలం రాజకీయ కారణాలతో తనపై కేసు నమోదు చేసినందున దీనిని కొట్టి వేయాలని కోరారు. హరీష్ రావు పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన హైకోర్టు దీనిపై పోలీసులకు నోటీసులు జారీ చేసింది.

చెక్ పోస్టుల్లో ఎసిబి దాడులు: పలుచోట్ల నగదు జప్తు

హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త: రాష్ట్ర సరిహద్దుల్లో గల రవాణా శాఖ చెక్‌పోస్టుల్లో ఎసిబి అధికారులు బుధవారం ఆకస్మికంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా పలుచోట్ల లెక్కలోలేని నగదు భారీగా లభించడంతో వాటిని జప్తుచేశారు. చెక్‌పోస్టుల్లో భారీగా అక్రమాలు జరుగుతున్నాయని అందిన సమాచారం మేరకు హైదరాబాద్ నుంచి ఎసిబి అధికారుల ప్రత్యేక బృందాలు ఆయా ప్రాంతాల చెక్‌పోస్టులకు ఉదయమే వెళ్లాయి. ఎసిబి అధికారులు డ్రైవర్లు, క్లీనర్ల వేషాల్లో వెళ్లడంతో చెక్‌పోస్టుల్లో వున్న సిబ్బంది వారిని గుర్తించకుండా ఎప్పటిలాగే లంచాలు డిమాండ్ చేయడం గమనార్హం. ఎసిబి అధికారులు కూడా తాము ఎవరైనదీ చెప్పకుండా సిబ్బంది కోరినట్లుగా లంచాలు ఇచ్చినట్లే ఇచ్చి ఆ తరువాత తాము ఎవరన్నదీ చెప్పడంతో అక్కడున్న వారు ఒక్కసారిగా షాక్‌కు గురయ్యారు. ఈ క్రమంలో ఆదిలాబాద్ లోని భోరజ్ చెక్‌పోస్టులో రూ.62,500లు, విష్ణుపురం చెక్‌పోస్టులో రూ.86,500లు, ఆలంపూర్ చెక్‌పోస్టులో 29,200 రూపాయలు పట్టుబడ్డాయి. ఈ మూడు చెక్‌పోస్టుల్లోవున్న రవాణా శాఖ అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎసిబి అధికారులు సిఫార్సు చేయగా అనుమతి లేకుండా వున్న బయటి వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారించి వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. వీటితోపాటు మరో ఏడు చెక్‌పోస్టుల్లో కూడా నగదు లభ్యమయ్యింది. ఇక్కడి సిబ్బందిపైనా చర్యలకు ఎసిబి అధికారులు ఆదేశించారు. ఎసిబి డిజిగా విజయ్ కుమార్ బాధ్యతలు చేబట్టిన తరువాత రవాణా శాఖ చెక్‌పోస్టులపై ఎసిబి దాడులు జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

బంగ్లాదేశ్ హిందువులను కాపాడే సైనిక చర్యలు చేపట్టాలి: ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి

ఆ దాడులను నిరసిస్తూ, హిందువుల రక్షణకై భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హిందూ ఐక్యవేదిక సంఘీభావ సభ

హైదరాబాద్ (ధర్మాచౌక్), డిసెంబరు 4, ప్రభాతవార్త: బంగ్లాదేశ్ లోని హిందువులను కాపాడేందుకు సైనిక చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే రాజాసింగ్ విజ్ఞప్తి చేశారు. బుధవారం ఇందిరా పార్క్ వద్ద బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ, హిందువుల రక్షణకై భాగ్యనగర్ గణేష్‌ఉత్సవ సమితి ఆధ్వర్యంలో హిందూ ఐక్యవేదిక సంఘీభావ సభ పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సభనుద్దేశించి రాజాసింగ్ మాట్లాడుతూ బంగ్లాదేశ్ హిందువులను చంపడానికి పెద్ద ఎత్తున పాక్ సైన్యం వెళ్లినట్లు జాతీయ మీడియా ద్వారా తెలుస్తోందని, ఇంకా నిరీక్షిస్తే అక్కడ ఒక్క హిందువు కూడా

బుధవారం జరిగిన సంఘీభావ సభలో మాట్లాడుతున్న రాజాసింగ్

మిగిలే పరిస్థితి లేదని ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ పరిస్థితుల నేపధ్యంలో మున్ముందు భారతదేశంలోని హిందువులు సైతం ఖచ్చితంగా మరింత పోరాట పటిమను పెంపొందించుకోవాలని సూచించారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రాజ్యవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గాంధీ, నెహ్రూ సహా ఆనాటి కాంగ్రెస్ పెద్దలు అనాలోచితంగా చేసిన నిర్ణయాలతో నేటి బంగ్లాదేశ్‌లో కానీ, నాటి పాకిస్తాన్‌లో కానీ హిందువులు, సిక్కు లు చెప్పలేని దారుణాలకు గురయ్యారని గుర్తుచేశారు. త్రిదండి దేవనాథ జీయర్‌స్వామి మాట్లాడుతూ ధర్మశాస్త్రాలు శాంతిని ప్రబోధించినప్పటికీ ఆపత్కాలంలో రక్షించుకోవల్సిన కర్తవ్యాన్ని కూడా తెలియచేశాయంటూ వివరించారు. ఈ కార్యక్రమంలో ఇస్కాన్ మాధవస్వామి, శ్రీశక్తి పీఠం చెనారస్ బాబూజీ, స్వామి నారాయణ పీఠానికి చెందిన నీలకంఠ విద్యాపీఠ్ స్వామిజీ హరిదర్శన్, దుర్గానందపురి స్వామిజీ, ఆర్ఎస్ఎస్ నేత బర్ల సుందర్‌రెడ్డి, బీజేపీ కార్పోరేటర్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

విశ్వేశప్రసన్నతీర్థస్వామికి పెద్దమర్యాద

తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి: కలియుగప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం విచ్చేసిన కర్నాటక ఉడిపి పెజావర్ మఠం పీఠాధిపతి విశ్వేశప్రసన్నతీర్థస్వామికి టిటిడి అధికారులు పెద్దమర్యాదతో స్వాగతం పలికారు. బుధవారం ఉదయం శిష్యులతో కలసి తిరుమలకు వచ్చిన స్వామికి బేడి ఆంజనేయస్వామి ఆలయం వద్ద టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, బోర్డు సభ్యుడు భానుప్రకాష్‌రెడ్డి, టిటిడి వింగ్ ఎస్ఇ ఎన్వీవిరామ్‌కుమార్, ఆలయ పేష్కార్ రామకృష్ణ, పారుపత్తేదార్ హిమత్‌గిరి ఆలయ సాంప్రదాయంగా స్వాగతం పలికారు. మహద్వారం నుండి ఆలయంలోనికి చేరుకున్న విశ్వేశప్రసన్నతీర్థ స్వామి తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. ఆనందనిలయంలోనికి చేరుకుని వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని కానుకలు సమర్పించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

పిఎస్ఎల్వి - సి 59 విజయవంతం కావాలి

తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి: శ్రీహరికోట నుండి బుధవారం ఉదయం ప్రయోగించాల్సిన పిఎస్ఎల్వి సి 50న రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ ఇస్రో శాస్త్రవేత్తలు తిరు మలకు వచ్చారు. బుధవారం వేకువ జామున స్వామివారి సుప్రభాత సేవలో ఇస్రో ప్రతినిధులు ఆలయంలోనికి చేరుకుని నమూనా రాకెట్‌కు స్వామివారి పాదాలచెంత ఉంచి పూజలు చేశారు. శ్రీవారి ఆశీస్సులందుకున్నామని శాస్త్రవేత్తలు విశ్వాసం వ్యక్తం చేశారు.

రాష్ట్రం అభివృద్ధిలో ముందంజ

ఎపి మంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి

తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం, ముఖ్య మంత్రి చంద్రబాబు నాయు డు నాయకత్వంలో సుపరి పాలన దిశగా అడుగులు వేస్తోందని, అభివృద్ధిలో దేశంలో ముందంజలో ఉండా లని దేవదేవుడు శ్రీవేంకటేశ్వర స్వామిని వేడుకున్నట్లు రాష్ట్రమంత్రి డోలా బాలవీరాంజనేయస్వామి తెలిపారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఏడుకొండల

స్వామిని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. బుధవారం ఉదయం మంత్రి కుటుం బంతో కలసి ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. టిటిడి అధికారులు స్వామివారితీర్థప్రసాదాలు అందజేశారు.

పంచమిసారె ఊరేగింపునకు ఏర్పాట్లు సిద్ధం

తిరుమల,డిసెంబర్ 4ప్రభాత వార్తప్రతినిధి: తిరుచానూరులో కొలువైన శ్రీపద్మావతిఅమ్మవారికి జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్స వాల్లో చివరఘట్టమైన పంచమి తీర్థానికి అశేషసంఖ్యలో భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఏర్పాట్లపై టిటిడి, పోలీసు, విజిలెన్స్ సంయుక్తంగా పర్యవే క్షించారు. తిరుమల శ్రీవారి నుండి తిరుచానూరు అమ్మవారికి సారే ఊరేగింపుగా తీసుకురానుండటంతో ఇందుకు తిరుపతి అలిపిరి నుండి నగరంలో ఊరేగింపుగా వెళ్ళే మార్గాలను పరిశీలించారు. టిటిడి ఇఒ శ్యామలరావు, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, టిటిడి జెఇఒ వీరబ్రహ్మం,తిరుపతి శాంతిభద్రతల అదనపు ఎస్పీ రవిమనోహరచారి తదితరులు అన్ని ప్రాంతాలను పరిశీలించారు. శుక్రవారం (రేపు)జరిగే పంచమిని విజయవంతం చేయడంతోబాటు భక్తులకు అసౌకర్యంలేకుండా సౌకర్యాలు కల్పించాలని ఆదేశించారు.

ప్రజా పాలనలో పేదవాడి సొంతింటి కల సాకారం

ఇందిరమ్మ లబ్దిదారుల ఎంపికకు రంగం సిద్ధం

పారదర్శక ఎంపిక కోసం మొబైల్ యాప్

నేడు ప్రారంభించనున్న సీఎం రేవంత్ రెడ్డి

6వ తేదీ నుంచి లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ

ప్రతీ పేదవాడికి ఇల్లు ఇస్తాం : మంత్రి పొంగులేటి

హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త : తెలంగాణలో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపికకు రంగం సిద్ధమైంది. లబ్దిదారుల పారదర్శక ఎంపిక కోసం ప్రత్యేక మొబైల్ యాప్ సిద్ధమైంది. ఈ యాప్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నేడు రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. రాజకీయ పార్టీలు, ప్రాంతాలు అన్న తేడా లేకుండా అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇళ్లు అందిస్తామని ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. లబ్దిదారుల ఎంపిక నుంచి ఇళ్ల పంపిణీ పూర్తయ్యే వరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివిగా వాడుకోవాలని అధికారులు ఇప్పటికే నిర్ణయించారు. గ్రామీణ ప్రాంత ప్రజలను దృష్టిలో పెట్టుకుని యాప్‌లో తెలుగు వర్షన్ ఉండేలా జాగ్రత్తలు తీసుకున్నట్లు సమాచారం. ఈ మేరకు బుధవారం రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీని వాసరెడ్డి విడుదల చేసిన ప్రకటనలో రాష్ట్రంలో నీడలేని పేదలందరికీ ఇం దిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వం సంకల్పించిందనీ, ఈ పథకం అమలుకు ఉన్న అవరోధాలను అధిగమిస్తూ అవసరమైన కార్యాచరణను వేగవంతం చేసిందని తెలిపారు. లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా జరిగేలా ఎలాంటి అవినీతికి ఆస్కారం లేకుండా రాజకీయ ప్రమేయానికి తావు లేకుండా అర్హులైన వారిని ఎంపిక చేయడానికి వీలుగా మొబైల్ యాప్‌ను రూపొం దించామని స్పష్టం చేశారు.

కాగా, దేశంలోని ఏ రాష్ట్రంలోనూ లేని విధంగా ఒక్కో ఇంటికి రూ.5 లక్షలు ఆర్థిక సాయం అందిస్తున్నామనీ, మహిళల పేరు మీద ఇండ్లు మంజూరు చేస్తున్నామనీ, ఈ ఇండ్లకు నాలుగు దశల్లో లబ్దిదా రులకు చెల్లింపులు చేయనున్నారు. మధ్యవర్తుల ప్రమేయానికి ఆస్కారం లేకుం డా నేరుగా లబ్దిదారుని బ్యాంకు ఖాతాలో నగదును జమ చేస్తారు. లబ్దిదారులు తమ సౌలభ్యాన్ని బట్టి 400 చదరపు అడుగులకు తగ్గకుండా ఎంత విస్తీర్ణం లోనైనా నిర్మించుకోవచ్చు. రాష్ట్రంలోని ప్రతీ మండల కేంద్రంలో ఇందిరమ్మ మోడల్ హౌస్ నిర్మాణాలను చేపడతారు.

హైడ్రా మరో కీలక నిర్ణయం

ప్రతి సోమవారం ఫిర్యాదుల స్వీకరణ

జనవరి నుంచి అమలు చేయనున్నట్లు వెల్లడి

హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త: అక్రమ నిర్మాణాల కూల్చివేతల కోసం కాంగ్రెస్ సర్కార్ హైడ్రా తీసుకొచ్చిన విషయం తెలిసిందే. చెరువులు, ప్రభుత్వ స్థలాలు, పార్కులు, రోడ్లు, నాలాల సంరక్షణే కాకుండా విపత్తుల నిర్వహణపై కూడా హైడ్రా పనిచేస్తుంది. అయితే, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకు హైడ్రా తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకుంది. ఆక్రమణలపై ప్రజల నుంచి ఫిర్యాదులు తీసుకోవాలని నిర్ణయించింది. ఈ మేరకు కొత్త ఏడాదిలో ప్రతి సోమవారం బుద్ధభవన్లో ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరించనున్నారు.

చెరువులు, నాలాలు, పార్కుల ఆక్రమణలపై ఆర్జీలు ఇవ్వొచ్చని హైడ్రా తెలిపింది కాగా, ఇటీవల బడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని పార్కు స్థలం కబ్జా చేశారని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు ఫిర్యాదు చేశారు. ఆయన వెంటనే స్పందించి పార్కు స్థలం ఆక్రమణకు గురైనట్లు తేల్చి చర్యలు చేపట్టారు. పార్కును కాపాడినందుకు కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు.

తిరుమలలో ఆక్రమణలపై చైర్మన్ నాయుడు ఆగ్రహం

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి: కలియుగవైకుంఠం తిరుమలకొండపై దుకాణాదారులు,హోటళ్ళు,ఇతరత్రా వ్యాపారులు లైసెన్స్ పొందిన సమయంలో పేర్కొన్న నిబంధనల మేరకు వ్యాపారాలు చేసుకోవాలని, అనధికారఆక్రమణలకు పాల్పడితే చర్యలు తప్పవని టిటిడి బోర్డు ఛైర్మన్ బిఆర్‌నాయుడు హెచ్చరించారు. కేటాయించిన స్థలం కంటే అధికంగా స్థలాలను ఆక్రమించుకుని వ్యాపారాలు చేస్తున్న వాటిని వెంటనే తొలగించాలని ఆయన ఆదేశించారు. నిబంధనలు ఉల్లంఘించి వ్యాపారాలు చేస్తున్న వారిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. టిటిడిలో రెవెన్యూ, పంచాయతి,విజిలెన్స్ అధికారులు తమ పనితీరును నిక్కచ్చిగా సాగించాలన్నారు. టిటిడి ఛైర్మన్ హోదాలో ఆయన తిరుమలలో పరిస్థితులు, వ్యాపారాలు, దుకాణాదారులకు లైసెన్స్‌లు, హాకర్లు అనధికార వ్యాపారాలు ఇతరత్రా వాటిపై అవగాహన కల్పించుకున్నారు.దీంతో బుధవారం మధ్యాహ్నం ఆయన రెవెన్యూ, పంచాయతి, విజిలెన్స్ అధికారులతో కలసి తిరుమలలో వరాహస్వామి విశ్రాంతి భవనం ప్రాంతం, షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ తనిఖీల్లో దుకాణాదారులకు కేటాయించిన స్థలం కంటే అధికంగా ఆక్రమించుకోవడం, వ్యాపారాలు చేస్తుండటంపై అసహనం వ్యక్తం చేశారు. ఇలాగే ఆక్రమణలు ఉంటే చర్యలు తప్పవని తెలిపారు. దుకాణాల లైసెన్స్‌లు, హాకరు లైసెన్స్‌లను ఆయన తనిఖీ చేశారు. టిటిడి ఎస్టేట్ అధికారి వెంకటేశ్వర్లు, విఎస్ఒ సురేంద్ర,ఇతర అధికారులు పాల్గొన్నారు.

తప్పుచేశా.. రీల్స్ చేయడం పొరబాటే - క్షమాపణ చెప్పిన యువతి

తిరుమల,డిసెంబర్ 4ప్రభాతవార్తప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి బుధవారం ఉదయం వచ్చిన పూజిత యువతి తిరుమలకు చేరుకునే ముందు అలిపిరి సప్తగిరి తనిఖీ కేంద్రానికి కొంతముందే ఓ పాటకు డాన్స్ చేసింది. ఈ డాన్స్ రీల్స్‌ను కొందరు సెల్‌ఫోన్‌లో చిత్రీకరించి సామాజిక మాధ్య మాల్లో వైరల్ చేశారు. దీంతో యువతి చేసిన పాట అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద కావడంతో ఆలయ పవిత్రత, టిటిడి నిబంధనలు ఉల్లంఘిం చిందని సామాజిక మాధ్యమాల్లో భక్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై టిటిడి విజిలెన్స్ అధికారులు కూడా యువతిపై కేసు నమోదు చేసేందుకు చర్యలకు ఉపక్రమించారు.వాతావరణానికి ఆకర్షితురాలై పాటకు రీల్స్‌డాన్స్ చేయడం జరిగిందని, అది తప్పని ఊహించలేదని వీడియో రిలీజ్ చేసింది.

బొటానికల్ గార్డెన్‌లో కొత్తప్రాజెక్టులు

బుధవారం బొటానికల్ గార్డెన్ ఆవరణలో ఏర్పాటు చేసిన అభివృద్ధిపనులను ప్రారంభిస్తున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, వర్చువల్‌గా టిజిఎఫ్‌డిసి ఆఫీసు కాంప్లెక్సులను ప్రారంభిస్తున్న దృశ్యం

కొత్తగా వృక్షపరిచయ క్షేత్రం, వర్చువల్ సఫారీ సెంటర్ ప్రారంభం

పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్ (గచ్చిబౌలి), డిసెంబరు 4 ప్రభాతవార్త: ప్రజా పాలన ప్రజా విజయోత్స వాల్లో భాగంగా తెలంగాణ అటవీ అభివృద్ధి సంస్థ(టిజిఎఫ్‌డిసి) ఆధ్వర్యంలో కొం డాపూర్‌లోని కోట్ల విజయభాస్కర్‌రెడ్డి బొటానికల్ గార్డెన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బుధవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి పాల్గొని పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. నగరంలో సుందరీకరణ, పచ్చదనం పెంపొందించి ఆహ్లాదకర వాతావరణం ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో బొటానికల్ గార్డెన్ ఆవరణలో పలు అత్యాధునిక హంగులతో నూతన వసతులను ఏర్పాటు చేశారు. తెలంగాణ అటవీ, దేవాదాయ శాఖమంత్రి కొండా సురేఖతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై బొటానికల్ గార్డెన్‌లో అభివృద్ధి చేసిన ఎకో టూరిజం, వృక్షక్షేత్రం, వర్చువల్ మోడల్ వైల్డ్‌లైఫ్ మోడల్ సఫారీ కేంద్రాలను బుధవారం ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీంతో పాటు కొత్త గూడెం - పాల్వంచ, సత్తుపల్లి డివిజనల్ మేనేజర్ ఆఫీసు కాంప్లెక్సులను బొటానికల్ గార్డెన్ నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. దీంతో పాటు ఫారెస్ట్ ఎకో టూరిజం అభివృద్ధి కార్యాలయానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. గార్డెన్‌లో 75 వనాలతో నూతనంగా రూపొం దించిన వృక్ష పరిచయ క్షేత్రాన్ని, నూతనంగా ఏర్పాటు చేసిన వర్చువల్ వైల్డ్‌లైఫ్ సఫారీ మోడల్ కేంద్రాన్ని ప్రారంభించారు. టిజిఎఫ్‌డిసి నూతనంగా అందుబా టు లోకి తీసుకువచ్చిన వాహనాలను ప్రారంభించిన ముఖ్య మంత్రి అందులోని బ్యాటరీ వాహనంలో గార్డెన్ మొత్తం పరిశీలించి మరింత అభివృద్ధి చేయాలని అధికా రులకు సూచించారు. గార్డెన్‌లో ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను తిలకించిన ముఖ్యమంత్రి, అక్కడికి వచ్చిన స్కూల్ పిల్లలతో మాట్లాడారు. ముఖ్యమంత్రి ప్రారం భోత్స వ కార్యక్రమం అనంతరం మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ టిజిఎఫ్‌డిసిఎల్ దేశంలోనే శాశ్వత అటవీ యాజమాన్యం, ఎకో టూరిజం రంగంలో అ

వార్త

సంకల్ప బలం ఉన్నవాడు ప్రపంచం మొత్తాన్నే తనకు అనుకూలంగా మలచుకోగలుగుతాడు.

-గోథే

రోజులు మారాయి

ఒకప్పుడు కుటుంబ నియంత్రణ పథకాలంటూ ఊదరకొట్టిన దేశాలు ఇప్పుడు సంతానోత్పత్తి శీఘ్రగతిన జరగాలనడం విశేషం. ఇప్పుడు ప్రపంచమంతా ప్రతి జంటకూ అధిక సంతానే ముద్దనే ధోరణిలో ఉన్నాయి. ఆర్ఎస్ఎస్ అధినేత మోహన్ భగవత్ తాజాగా దేశంలో ప్రతిజంట ముగ్గురు పిల్లలకు జన్మనివ్వాలని పిలుపునివ్వడంతో పలువురు రాజకీయ నేతలు మాత్రం ఇదెక్కడి తంటా! అని విమర్శల్లోకి దిగుతున్నారు. సామాజికాంశాలతో ముడిపడి ఉన్న సమస్యకు పరిష్కారం ఏమిటో విజ్ఞులు, శాస్త్రజ్ఞుల మేధావి వర్గంతో చర్చించదగిన విషయం. అలా కాకుండా రాజకీయ ఉద్దండుల నుంచే సంతానోత్పత్తి తగ్గిపోతుందన్న భావనతో పిలుపులు, సందేశాలు వెలువడుతున్నాయి. జనాభాలో క్షీణత వలన సమాజ ప్రగతి మసకబారుతుందన్న వారి ఆలోచనను ఏమాత్రం కొట్టిపారేయలేం. ఆలోచించదగిన విషయమే. గతంలో కుటుంబ నియంత్రణ పద్ధతుల అమలులో చైనాతో పోటీపడినట్లే ఇప్పుడు సంతానోత్పత్తి రేటు పెంచాల్సిన విషయంలో కూడా అదే దేశంతో మనం పోటీ పడుతున్నాం. భారత దేశంలో జనాభా తగ్గుదల ఆందోళనకరమే. జపాన్, చైనా వంటి మిగతా దేశాల దారిలో భారత్ కూడా ఈ అంశంపై ప్రచారంలో దిగింది. ఆ దేశాలు గతంలో కుటుంబ నియంత్రణ చికిత్సలకిచ్చినట్లే ఇప్పుడు సంతానోత్పత్తికి కూడా ప్రోత్సాహకాలు ఇవ్వడం ప్రారంభించాయి. భారతదేశంలోమహిళల సగటు లేదా సంతానోత్పత్తి రేటు 2.1 కంటే తక్కువగా ఉంది. నిజానికిది జనాభా తగ్గుదల లేక నిలకడగా ఉండే రేటుగా భావిస్తుంటారు. ఇక్కడే చిక్కొచ్చిపడింది. ఈ రేటు ఇంకాస్త తగ్గిందంటే జనాభా తగ్గుదలను సూచిస్తుంది. ఇకపై ఇలాంటి పరిస్థితి కొనసాగితే ఈ భూమ్మీద సమాజం అంతరించిపోతుందన్నది ఒక భయం పట్టుకొంది. భారత జనాభా విధానం ఇదే చెబుతోంది. సమాజ మనుగడ సాధించాలంటే జననాల రేటును పెంచుకోవడం తప్పనిసరి. 1950 ప్రాంతంలో ఒక మహిళ సంతానోత్పత్తి రేటు తన జీవిత కాలంలో 4.7గా ఉండేది. కానీ ఆ తర్వాత కాలంలో బాగా తగ్గిపోయింది. 2017లో సంతానోత్పత్తి రేటు 2.4 శాతానికి తగ్గింది. ఈ అంశంపై యూనివర్సిటీ ఆఫ్ వాషింగ్టన్ వారి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌హెల్త్ మెట్రిక్స్ అండ్ ఇవాల్యుయేషన్ అధ్యయన ఫలితాలను బట్టి చూస్తే 2100 సంవత్సరం నాటికి జనాభా వృద్ధి రేటు 1.7 శాతానికి పడిపోయే అవకాశం ఉంది.2064 నాటికి ప్రపంచ జనాభా 970 కోట్లకు చేరుకుంటుందని అటుపై మరో 35యేళ్లకు 880 కోట్లు జనాభా మిగిలి ఉంటారని ఆ అధ్యయన సారాంశం. ఇలా ప్రతి 35-40 యేళ్లకు 90 కోట్ల మంది తగ్గితే జనాభా కోసం వెదుక్కోవాల్సి ఉంటుందని కొందరు పాశ్చాత్యులు లెక్కలు వేస్తున్నారు. ఒకపక్క పెరిగే జనాభాకు అవసరమైన ఆహార భద్రత కోసం హరిత, శ్వేత విప్లవాలంటూ సంస్కరణలు, ప్రయోగాల ద్వారా సత్ఫలితాల కోసం వెంపర్లాడుతున్నాం. ప్రకృతి వైపరీత్యాలు కరువు కాటకాలు, తుఫాన్లు, వరదలు కారణంగా జనాభా తగ్గే అవకాశం ఉందని ఒక అరచనా. అలాగే ఆహార కొరత కూడా ఉండొచ్చుననేది ఇతర అంశాల గణాంకాలు చెబుతున్నాయి. ఏదిఏమైనా సంతానోత్పత్తి రేటు తగ్గిపోతుందన్న అంచనాలు బహు ఆందోళనలకు దారితీస్తున్నాయి. రష్యా వంటి దేశాలు కూడా ఈ అధ్యయనాలపై ఆందోళన చెందుతున్నాయి. ఇదంతా దేశానికొచ్చిన ప్రమాదమే తప్ప ఏఒక్క దేశానికో సంబంధించింది కాదని నిర్ధారణ అయింది. కాబట్టే ఈ నేపథ్యంలో రష్యా దేశం జనాభా తగ్గుదలను అరికట్టేందుకు, జనన శాతం పెంచేందుకు ప్రత్యేక చర్యలుచేపట్టింది. ప్రపంచంలోనే తొలిసారిగా 'మినిస్ట్రీ ఆఫ్ సెక్స్' అనే ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయనుంది. ఎక్కువ మంది పిల్లల్ని కనమంటూ ప్రోత్సాహకాలుఅందచేస్తోంది. జపాన్, ఇటలీ,జర్మనీ వంటి అభివృద్ధి చెందిన దేశాలలో తక్కువ జనన నిరోధరేటు కారణంగా యువతపెరుగుదల తగ్గిపోయింది. వృద్ధులకు సహాయపడే వారిసంఖ్య కూడా తగ్గిపోతుందనే వాదన ఉంది. కాలుష్య, పర్యావరణ, వాతావరణ మార్పులు కూడా ఎక్కువ మంది పిల్లల్ని కనే పరిస్థితి లేకుండా మహిళలకు ఆటంకం కలిగిస్తున్నాయి. దీనికి తోడు వివాహాలు ఆలస్యమవడం వంటి కారణాలు కూడా సంతానోత్పత్తికి అవరోధాలుగా ఉన్నాయి. జనాభా సంక్షోభం ఎదుర్కొనే దేశాల విషయానికొస్తే పిల్లల పెంపకానికి మద్దతు లేక దాని ప్రభావం జనాభా అభివృద్ధి మీద పడుతోంది. జనాభారేటు తక్కువవుతుందన్న పెచ్చరికలున్న దేశాలలో జనాభా అభివృద్ధి అవశ్యకతనుతెలియచెప్పడమే కాకుండా ఆర్థిక ప్రోత్సాహకాలు వంటివి కూడా ఇవ్వడం అవసరం. అభివృద్ధి చెందిన దేశాలు సైతం ఇప్పుడు ప్రోత్సాహకాలు ఇచ్చే దిశగా యోచిస్తున్నాయి. జనాభా పెరుగుదలలో ఆర్థికాభివృద్ధి ముడిపడి ఉంటుందన్నది ఒక భావన.అందుకే దేశ సమతుల అభివృద్ధి కోసం జనాభా పెంపుదల అవసరంగా గోచరిస్తోంది. సంప్రదాయ కుటుంబ వ్యవస్థలు,ఆర్థికపరిమితులు ఆదాయవ్యత్యాసాలు ప్రస్ఫుటంగా ఉన్న భారత దేశంలో ప్రతిజంట ముగ్గురు సంతానానికి కారకులవ్వాలన్న సూచన ఆమోదయోగ్యం కాకపోవచ్చు. ప్రభుత్వాలే ఆయా కుటుంబాలకు జీవన పర్యంతం ఏవేని ఆర్థిక ప్రోత్సాహకాలు కల్పించే అవకాశముంటేనే ఇలాంటి పిలుపులు విజయవంతమౌతాయేమో ప్రయోగాత్మకంగా చూడాలి.కానీ ప్రస్తుత తరుణంలో భారతీయ సమాజం ఇలాంటి పిలుపులకు పెద్దగా స్పందిస్తుందని అనుకోవడం అత్యాశే అవుతుంది.

స్వచ్ఛంద సేవ ఉద్యమంలా సాగాలి

స్వచ్ఛంద సేవ ప్రపంచవ్యాప్తంగా ఉద్యమంగా కొనసాగించటానికి ఐరాస కృషి చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వలు స్వచ్ఛంద సంస్థలు ఎన్‌జిఓలు సంస్థలను ప్రోత్స హిస్తు భాగస్వాములను చేస్తూ అన్ని దేశాల్లో స్వచ్ఛంద సంస్థలను సమన్వయం చేస్తూ ఐరాస వలు కార్యక్రమాలు నిర్వహిస్తుంది. ప్రపంచంలో అంతర్యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు వరదలు భూకంపాలు వైరస్లు సంభవించినప్పుడు వలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమస్యల్లో చిక్కుకున్న వారిని ఆదుకుంటున్నారు. 1985 నుండి ఐరాస లక్షలాది మంది వలంటీర్లతో స్వచ్ఛందసేవను అందిస్తుంది. హెచ్ఐవి/ ఎయిడ్స్ అదుపు ఎయిడ్స్ వ్యతిరేక ప్రచారం భూకంపాలు సునామీ, వరదలు ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు, ఘర్షణలు, కరోనా లాంటి మహమ్మారి సమయంలో స్వచ్ఛంద సేవకులు అక్కడికి చేరి బాధితులకు సేవలు అందిస్తున్నారు.

నేదునూరి కనకయ్య

స్వ వ త్యాగానికి ప్రతీక,సమాజ మార్పుకు మార్గదర్శి మనిషికి సేవాభావం ఆత్మ సంతృప్తిని ఇస్తుంది. సమాజానికి సేవచేయాలని చాలా మంది చెపుతారు. కాని కొంతమంది మాత్రమే దానిని ఆచరిస్తారు. నేడు స్వచ్ఛందంగా సేవ చేసేవారు ప్రపంచంలో ఎక్కువగానే ఉన్నారు.ఎలాంటి ప్రతిఫలం లేకుండా లాభాన్ని ఆశించకుండా జగతిని జాతినికష్టాల్లో వున్న వారికి ఆపన్నహస్తం అందిస్తూ మేము ఉన్నాము అనే భరోసా భద్రతను అందిస్తూ వారి రక్షణ కొరకుకృషి చేస్తున్న వారు ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. స్వచ్ఛంద సేవకులు చేసే సేవకు విలువకట్టలేం లాభాపేక్ష లేకుండా మానవీయ కోణంలో సేవచేస్తున్న వారికోసం వలంటీర్ల కోసం స్వచ్ఛంద సేవా ప్రాధాన్యత పట్ల అవగాహన చైతన్యం కలిగించి ప్రపంచ శాంతి అభివృద్ధికి మద్దతుగా వలంటీరీజాన్ని మెరుగుపర్చడం కోసం కష్టాల్లో వున్న వారికి ఎలాంటి లాభాపేక్ష లేకుండా వారిని రక్షి ంచేందుకు ముందుకు వస్తున్న సేవలను గుర్తించడం కోసం మానవీయత దృక్పథంతో స్వచ్ఛంద సేవలను విస్తృత పరిచి ప్రపంచ ప్రజలను మోటివేట్ చేయాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్య సమితి 5 డిసెంబర్ నాడు "అంతర్జాతీయ స్వచ్ఛంద సేవకుల దినోత్సవం" (ఇంటర్ నేషనల్ వలంటీర్స్ డే) ప్రపంచ వ్యాప్తంగా అన్ని దేశాలలో నిర్వహిస్తుంది. స్వచ్ఛంద సేవ ప్రపంచవ్యాప్తంగా ఉద్య మంగా కొనసాగించటానికి ఐరాస కృషి చేస్తుంది. ప్రపంచ వ్యాప్తంగా రెడ్‌క్రాస్ స్కౌట్స్ అండ్ గైడ్స్ పలు స్వచ్ఛంధ సంస్థలు ఎన్‌జిఓలు సంస్థలను ప్రోత్సహిస్తు భాగస్వా ములను చేస్తూ అన్ని దేశాల్లో స్వచ్ఛంద సంస్థలను సమ న్వయం చేస్తూ ఐరాస పలు కార్యక్రమాలు నిర్వహిస్తుంది.
ప్రపంచంలో అంతర్యుద్ధాలు, ప్రకృతి వైపరీత్యాలు వరదలు భూకంపాలు వైరస్లు సంభవించినప్పుడు వలంటీర్లు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సమస్యల్లో చిక్కుకున్న వారిని ఆదుకుంటున్నారు. 1985 నుండి ఐరాస లక్షలాది మంది వలంటీర్లతో స్వచ్ఛందసేవను అందిస్తుంది. హెచ్ఐవి/ ఎయిడ్స్ అదుపు ఎయిడ్స్ వ్యతిరేక ప్రచారం భూకంపాలు సునామీ, వరదలు ప్రకృతి వైపరీత్యాలు, యుద్ధాలు, ఘంర్షణలు, కరోనా లాంటి మహమ్మారి సమయంలో స్వచ్ఛంద సేవకులు అక్కడికి చేరి బాధితులకు సేవలు అందిస్తున్నారు. ఐక్యరాజ్యసమితి 130 దేశాలలో 86 ఫీల్డ్ యూనిట్లలో ఐరాస వలంటీర్స్ సంఘం ఏర్పడింది. ఐరాస గుర్తించిన 7700 మంది వలంటీర్లు ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడ ఏమి జరిగినా అక్కడకు చేరి సేవలు అందిస్తున్నారు. వీరిలో 80 శాతం మంది అభివృద్ధి చెందిన దేశాల నుండి సేవలు అందిస్తున్నారు. మిగతావారు సమస్యలు ఎదుర్కుంటున్న దేశాలకు చెందిన

వారు ఉన్నారు. 2000సం॥ నుండిఐరాస ఆన్లైన్ వలంటీర్స్ విభాగం అందుబాటులోకి వచ్చింది. ఈ విభాగం ఫ్రెంచ్ స్పానిష్, ఇంగ్లీష్ భాషల్లో "ఆన్లైన్ సేవలు "అందించే వలంటీర్స్ పని చెస్తున్నారు.2014లో16.134 సందర్భాలలో వలంటీర్లు విశేష సేవలు అందించారు. వలం టీర్స్ స్వచ్ఛందంగా ప్రపంచ వ్యాప్తంగా సామాజిక ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలలో క్రియాశీలక పాత్ర పోషిస్తున్నారు. ప్రపంచంలో ఉన్న పేదరికం నిరక్షరాస్యత, ఆర్థిక అసమానతలు సామాజిక అసమానతలను స్త్రీ పురుష వివక్ష ఆకలి చావులు, బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన లింగ వివక్ష ఊమెన్ ట్రాఫికింగ్, బానిసత్వ నిర్మూలన పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణ ప్రకృతి వైపరీత్యాలనుండి ప్రజల ను రక్షి ంచడం. వైద్య, ఆరోగ్య సేవలు అందించడం జాతీయ అంతర్జాతీయ ఉపద్రవాల నుండి ప్రజలను ఆదుకోవడం పునరావాస సౌకర్యాల ఏర్పాటులో వలంటీర్స్ గణనీయమైన సేవలు అందిస్తున్నారు. వలంటీర్లు స్వచ్ఛంద సేవా ద్వారా ప్రభుత్వాలు అమలుచేస్తున్న పలు అభివృద్ధి సంక్షేమ పథకాలలో ప్రజలను భాగస్వాములను చేసి ప్రభు త్వ పతకాల ఫలితాలు ప్రజలకు చేరవేయడంలో వారధిగా "సమన్వయ కర్తలు' గా పనిచేస్తూ సామాజిక ఆర్థిక మా ర్పుకు కృషిచేస్తున్నారు. సమాజ అభివృద్ధిలో ప్రజలను స్వచ్ఛందంగా పాల్గొనేవిధంగా మోటివెట్ చేయడం. మానవ వనరుల వికాసం నైపుణ్యాభివృద్ధి సాంకేతిక వృద్ధి సమా చార విస్తరణ, మెరుగైన ఆరోగ్య వ్యవస్థ కొరకు స్వచ్ఛంద సేవకులు విశేష కృషిచేస్తున్నారు. ప్రపంచాన్ని వేధిస్తున్న 8 సమస్యలను మిల్లినియమ్ డెవలప్మెంట్ గోల్స్ సాధించడం లో వలంటీర్స్ పాత్రగుర్తించింది. హెచ్ఐవి/ ఎయిడ్స్ వ్యాప్తి అడ్డుకోవడం ,సంపూర్ణ అక్షరాస్యత సాధించడం ప్రాథమిక విద్య అభివృద్ధి, మొదలగు సమస్యల పరిష్కారానికి వలం టీర్లు చేస్తున్న కృషి అనన్య సామాన్యమైంది. యూరపేలో వలసలు,పేదరికం మౌలిక వసతుల కొరత వున్నప్రాంతాల్లో వలంటీర్స్ సేవలు ఎంతో అవసరం. వలెంటరుగా పని చేస్తూ ఎంతో మందికి స్ఫూర్తి కలిగించడం సమాజ సేవలో ఇతరులను భాగస్వాములను చేయడం ఈ ఏడాది ఐక్య రాజ్యసమితి అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా దినోత్సవం లక్ష్యం" గ్లోబల్ ఆఫ్ లాస్ గివ్ వలంటీర్స్ ఏ హ్యాండ్" అందుకే స్వచ్ఛంధ సేవకు చేయూతనిద్దాం.బాధితులకు బాసటగా నిలుదాం. సోషల్ వర్క్‌ను పాఠ్యాంశంగా ప్రవేశ పెట్టాలి. కేంద్ర రాష్ట్రస్థానిక ప్రభుత్వాలు,పాఠశాల కళాశాల స్థాయిలో స్వచ్ఛంద సేవా గుణం విద్యార్థుల్లో పెంపొందించడం కోసం విద్యార్థులను సోషల్ వర్క్ స్వచ్ఛంద సేవా కార్యక్రమాలలోభాగస్వాములను చేసే పాఠ్యాంశాలను ప్రవేశ పెట్టాలి. ప్రభుత్వం పౌరసమాజం, స్వచ్ఛంద సంస్థలు మహిళా యువజన సంఘాలు వ్యాపార వర్తక సంఘాలు స్వచ్ఛంధ సేవాను ఒక ఉద్యమంగా కొనసాగించాలి. విశ్వమానవ సౌభ్రాతృత్వం తో మానవాభివృద్ధికై జరిగే కృషిలో స్వచ్ఛంద సేవా వాలంటీర్స్ క్రియాశీలక పాత్ర పోషించి సమాజానికి దశ దిశ నిర్దేశకులుగా నిలువాలని ఆశిద్దాం.యువత రాజకీయ రంగంలో భాగస్వాములై మెరుగైన సమాజనిర్మాణానికి ఉద్యమిస్తారని ఆశిద్దాం.

రాష్ట్రంలో మరిన్ని మహిళా జైళ్లు అవసరం

ముచ్కుర్ సుమన్ గౌడ్

సాధించుకున్న రాష్ట్రంలో అన్ని రంగాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర రక్షణ వ్యవస్థలో,నేరాలను అదుపు చేసే సంస్కరణలుచేసి నేరస్తులను సక్రమంగామార్చే వ్యవస్థలో పోలీస్ శాఖతోపాటు జైళ్లశాఖ కూడా ముఖ్యమైన శాఖ. పెరుగుతున్న జనాభాను దృష్టిలో ఉంచుకొనినేరాలను అదుపు చేస్తూ శిక్షపడిన వారిని సంస్కరణ చేస్తూ రాష్ట్రాన్ని సురక్షితంగా ఉంచేలా భవిష్యత్తు చర్యలు అవసరం. కాబట్టి ఉమ్మడి రాష్ట్రంలో జైళ్లశాఖలో అనేక ఇబ్బందులుఎదుర్కొన్న స్వరాష్ట్రంలో ఇంకా సమస్యలు కొన్ని తీరడంలేదు. జనాభాకి తగ్గట్టుగా రాష్ట్రంలో జైళ్లు అభివృద్ధి అవసరం కాబట్టి మహిళలకు ప్రత్యేక జైలు హైదరాబాద్ నగరంలో మాత్రమే ఉంది. తర్వాత వరంగల్ జైలు కూల్చివేసిన తర్వాత అనేక ఇబ్బందులు ఏర్పడినవి. సిబ్బందికి మహిళా ఖైదీలను వరంగల్ నుండి హైదరాబాద్‌కుతరలించడంతో స్పెషల్ మహిళా జైలులో ఖైదీలసంఖ్య ఎక్కువ పెరిగింది. జైళ్ల శాఖ అధికారులు నర్సంపేటలో సబ్‌జైలుని మహిళలకి కేటాయించడం జరిగింది. కానీ వరంగల్ జైలు కూల్చివేసిన నష్టాన్ని అది భర్తీ చేయలేకపోతుంది. హైదరాబాద్ రేంజ్‌లో ప్రత్యేక మహిళా జైలు ఉంది. హైదరాబాద్ మట్టుపక్కల జిల్లాల వారికి ఉద్యోగులకు సిబ్బందికి ఖైదీలకు సౌకర్యంగా ఉంది. కానీ వరంగల్ రేంజ్‌లో ప్రత్యేక మహిళా జైలు లేకపోవడంతో ఉమ్మడి నిజామాబాద్ అదిలాబాద్, కరీంనగర్ వంటి జిల్లాలో ఉన్నసిబ్బందికి, ఖైదీలకు తీవ్ర అన్యాయం జరుగుతుంది. కాబట్టి నర్సంపేటలో మహిళల కోసం సబ్ జైల్ ఏర్పాటు చేసినా అది రాష్ట్రబార్డర్‌లో ఉన్నది. సిబ్బందికి శిక్ష పడిన ఖైదీలకు కూడా దూరమే. కాబట్టి కరీంనగర్‌లో లేదా నిజామాబాద్‌లో ప్రత్యేక మహిళా సెంట్రల్ జైలు ఏర్పాటు సిబ్బందికి, శిక్ష పడిన ఖైదీలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది. వరంగల్ రేంజ్ పరిధిలో గల కొన్ని సబ్ జైళ్లు మూసివేసినారు అందులో అన్ని సౌకర్యాలు బస్టాండ్ కి దగ్గరలో ఉన్నజైలు ఆర్మూర్ సబ్‌జైలు కాబట్టి నిజామాబాద్‌ని సెంట్రల్ జైలు చేసిన అది నిజామాబాద్ నగరానికి దూరంగా ఉండటంతో మహిళా సిబ్బందిని కేటాయించిన ఇప్పటివరకు జైళ్ల శాఖ మహిళా ఉద్యోగులు అక్కడ విధులు నిర్వహించడం లేదు. అంటే నిజామాబాద్ సెంట్రల్ జైలు మహిళా సిబ్బందికి ఏమి ఉపయోగకరంగా లేదు. కాబట్టి నగరానికి దూరంగా ఉండటంతో అక్కడ మహిళ ఉద్యోగులు విధులు నిర్వహించడానికి ఇష్టపడటం లేదు. అక్కడ నియామకమైన సిబ్బంది అటాచ్మెంట్‌లతో ఇన్ని రోజులు వేరే జైల్లో విధులు నిర్వహిస్తున్నారు. ఇన్ని రోజులు అక్కడ మహిళా ఖైదీలను మహిళ హోంగార్డులతోనే అక్కడమహిళా జైలు నడిపిస్తున్నారు. జైళ్ల శాఖకి సంబంధించిన మహిళలు ఒక్కరు కూడా నిజామాబాద్ సెంట్రల్ జైల్లో ఎవరు విధులు నిర్వహించడం లేదు. కాబట్టి ప్రభుత్వం జైళ్ల శాఖ అధికారులు ఆలోచన చేసి అన్ని వసతులు ఉన్నా నిజామాబాద్ సెంట్రల్ జైలు పరిధిలోగల ఆర్మూర్ సబ్ జైలు ని మహిళా ప్రత్యేక జైలుగా అభివృద్ధి చేయాలి. నిజామాబాద్ సెంట్రల్ జైలుని పూర్తిగా పురుషులకు కేటాయించి అర్మూర్ సబ్ జైలుని మహిళా జైలుగా ఏర్పాటు చేస్తే అన్ని విధాలుగా అభివృద్ధి అవుతుంది. ఆర్మూర్ మహిళా సబ్ జైలుగా ఏర్పాటు చేస్తే మూసేసిన సబ్ జైలుని కూడా తెరిచినట్లు అవుతుంది. భవిష్యత్తులో అభివృద్ధి కోసం జైళ్లశాఖ భూములను కాపాడుకోవాలి. ఇప్పటికే గతంలో ఎన్నో భూములను జైళ్ల శాఖ కోల్పోవాల్సి వచ్చింది. కాబట్టి నగరం మధ్యలో ఉన్న ఆర్మూర్ సబ్ జైలు స్థలంని కూడా వేరే శాఖలకి కేటాయించక ముందే జైలు శాఖ అధికారులు ప్రభుత్వంతో చర్చలు జరిపి మూసేసిన ఆర్మూర్ సబ్ జైలును తిరిగి ప్రారంభం చేయాలి. పోలీస్ శాఖలో ఎంతో కీలకంగా పనిచేసిన మహిళా ఉన్నతాధికారిని జైళ్ల శాఖకు డైరెక్టర్ జనరల్ అధికారిగా నియామకమైన నుండి జైళ్ల శాఖలో ఎన్నో సంస్కరణలు తీసుకొని వచ్చి అభివృద్ధి చేస్తున్నారు. ఎన్నో కీలకమైన నిర్ణయాలు తీసుకొని సిబ్బంది, ఖైదీల సమస్యలను పరిష్కరించడంలో జైళ్లశాఖ అభివృద్ధిలో కీలకంగా మారుతున్న సందర్భంగా ఉన్నత అధికారిగా ఉన్నప్పుడే మహిళా సిబ్బందికి న్యాయం చేసేవిధంగా భవిష్యత్తు అభివృద్ధి దృష్టిలో ఉంచు కొని భవిష్యత్తులో తీసుకునే నిర్ణయాలు సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలి. పోలీస్ నియామక బోర్డు ద్వారా జైళ్ల శాఖ సిబ్బందిని నియమిస్తున్నారు. అందరు మాదిరిగానే రాసే పోటీ పరీక్ష ఒక్కటే పరిగెత్తిన పరుగు ఒక్కటే. వేసుకున్న యూనిఫామ్ ఒక్కటే, కానీ పోలీసు సిబ్బందికి ఉండే ఆరోగ్య భద్రత జైళ్ల శాఖ సిబ్బందికి లేదు. ఏడాదికి ఒకసారి ఇచ్చే యూనిఫామ్ అలవెన్స్, పైసలు పోలీస్ సిబ్బందితో పోలిస్తే జైళ్ల శాఖ సిబ్బందికి చాలా తక్కువగా ఇస్తున్నారు. నియామకం ఒక్కటే కానీ నిబంధనలు వేరు. పేరుకే ప్రభుత్వ ఉద్యోగం కానీ ఆరోగ్య సమస్య వస్తే భద్రత లేని బ్రతుకులు వారివి కాబట్టి ప్రభుత్వం ఆలోచన చేసి జైళ్ల శాఖ ఉద్యోగులకు ఆరోగ్య భద్రత కల్పించాలి. అన్ని శాఖ లకు ఇచ్చినట్లే యూనిఫామ్‌లు, అలవెన్స్ పెంచాలి.

మనం తాగుతున్నది జలమా! గరళమా?

సిద్ధగౌని సుదర్శన్

భూ మిమీద వృక్షాలు, జంతువులు, మానవాళి మనుగడకు, వాటి పెరుగుదలకు గాలి తరువాత ముఖ్యమైనది నీరు. ఇది ప్రకృతి సమస్త జీవులకు ప్రసాదించిన ఒక అపురూపమైన పదార్థం. ప్రకృతిలో ఉన్న సమస్త జీవు లకు నీరు ప్రాణాధారం. తొలి జీవి పుట్టుక నీటితోనే జరి గింది. తాగునీరు అరుదైన వస్తువుగా మారింది. గ్రామాల్లో, పట్టణాల్లో నివసించే కోట్లాది ప్రజలకు స్వచ్ఛమైన తాగు నీరు సరఫరా చేసే ప్రక్రియ సక్రమంగా నిర్వర్తించలేకపోతు న్నాయి పలు దేశాలు. అధిక జనాభా కలిగిన భారతదేశం కూడా స్వచ్ఛమైన తాగు నీరు అందించలేకపోవడంతో అతి పెద్ద సమస్యగా రూపుదాల్చింది. దేశంలోని 80 శాతం జనాభా మంచినీళ్ల రూపంలో విషం తాగుతున్నారు. ఆ విషయాన్ని ఇండియన్ పార్లమెంట్ సాక్షి గా బయటపెట్టారు. దిగ్భ్రాంతి కలిగించేలా రాజ్యసభ చెప్పిన లెక్కల ప్రకారం దాదాపు భారతదేశ జనాభా విషపూరిత మంచినీళ్లు తాగుతున్నారు. అన్ని రాష్ట్రాల్లోని భూగర్భ జలాల్లో విషపూరిత లోహాలు అధికంగా ఉన్నట్లు వెల్లడించింది. దేశ జనాభాలో 80శాతానికి పైగా ప్రజలు భూమి నుండి నీటిని పొందుతున్నారు. భూగర్భ జలాల్లో ప్రమాదకర లోహాలు నిర్దేశిత ప్రమాణాన్ని మించి ఉన్న నీళ్లను తాగుతున్నారని జల్ శక్తి మంత్రిత్వ శాఖ చెబుతోంది. తాగు నీటి వనరులు కలుషితమై ఉన్న నివాస ప్రాంతాల సంఖ్యను రాజ్యసభ బయట పెట్టింది. ఆ నివేదిక ప్రకారం 671 ప్రాంతాలు ఫ్లోరైడ్, 814 ప్రాంతాలు ఆర్సెనిక్, 14,079 ప్రాంతాలు ఇనుము, 9,930 ప్రాంతాలు లవణీయత, 517 ప్రాంతాలు నైట్రేట్, 111 ప్రాంతాలు భారీ లోహాలతో ఉన్న భూగర్భ జలాలు ఉన్నాయని వివరించింది. భూగర్భ జలాల్లోని విషనగరాల కంటే గ్రామాలలో చాలా తీవ్రంగా ఉంది. గ్రామాల్లో తాగు నీటికి ప్రధాన వనరులు చేతి పంపులు, బావులు, నదులు లేదా చెరువులు. సాధారణంగా గ్రామాల్లో ఈ నీటిని శుభ్రం చేయడానికి మార్గం లేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలు విషపూరితమైన నీటిని తాగాల్సి వస్తోందని రాజ్య సభ వెల్లడించింది. ప్రభుత్వం జల్ జీవన్ మిషన్‌ను ఆగస్టు 2019 లో ప్రారంభించినట్లు లోక్‌సభకు తెలిపింది. దీని కింద 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికి కుళాయిల ద్వారా తాగునీరు సరఫరా చేయాలి. కానీ, ప్రభుత్వం ఇచ్చిన డేటా ప్రకారం ఇప్పటివరకు 9.81కోట్ల కుటుంబాలకు కుళాయి నీటినిసరఫరా చేస్తున్నారు. ఇది కాకుండా,అమృత్ 2.0 పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అక్టోబర్ 2021లో ప్రారంభించింది. దీని కింద, వచ్చే 5 సంవత్సరాలలో అంటే 2026 నాటికి అన్ని నగరాలకు కుళాయి నీటిని సరఫరా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారని రాజ్యసభ వేదికగా ప్రభుత్వం చెబుతోంది. నీరు రాష్ట్రానికి సంబంధించిన అంశమని, కాబట్టి ప్రజలకు తాగునీరు అందించాల్సిన బాధ్యత రాష్ట్రాలదేనని కేంద్రప్రభుత్వం పార్ల మెంటు వేదికగా తెలపడం గమనార్హం. అయితే కేంద్ర ప్రభుత్వం

కూడా స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అనేక పథకాలు అమలు చేస్తోందని వివరించింది.భారత దేశ వ్యాప్తంగా జనాభా తాగుతోన్న విషపూరిత మంచి నీళ్ల గురించి రాజ్యసభ వేదికగా కేంద్రం చెప్పిన ముఖ్య అంశాలివి. 25 రాష్ట్రాల్లోని 209 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో లీటరుకు 0.01 మి.గ్రా కంటే ఎక్కువ ఆర్సెనిక్ ఉంటుంది. 29 రాష్ట్రాల్లోని 491 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో ఐరన్ లీటరుకు 1 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 11 రాష్ట్రాల్లోని 29 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో కాడ్మియం లీటరుకు 0.003 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది.16 రాష్ట్రాల్లోని 62 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భజలాల్లో క్రోమి యం లీటరుకు 0.05 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. 18 రాష్ట్రాల్లోని 152 జిల్లాల్లోని కొన్ని ప్రాంతాల్లో భూగర్భ జలాల్లో యురేనియం లీటరుకు 0.03 మి.గ్రా కంటే ఎక్కువగా ఉంటుంది. ఒక వ్యక్తి ప్రతిరోజూ సగటున 3 లీటర్ల నీరు తాగుతాడని సాధారణంగా నమ్ముతారు. అయితే ప్రభుత్వ పత్రాల ప్రకారం ఆరోగ్యంగా ఉండాలంటే రోజూ కనీసం 2 లీటర్ల నీరు తాగాలి. మీరు ప్రతిరోజూ 2 లీటర్ల నీరు తాగితే, కొంత మొత్తంలో విషం శరీరంలోకి ప్రవేశిస్తుంది. భూగర్భ జలాల్లోని ఆర్సెనిక్, ఇనుము,సీసం, కాడ్మియం, క్రోమియం, యురేనియం నిర్దేశిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉండటం వల్ల మన ఆరోగ్యంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అధిక ఆర్సెనిక్ అంటే చర్మ వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం పెరుగుతుంది. అధికఇనుము అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి నాడీవ్యవస్థకు సంబంధించి న వ్యాధులను సూచిస్తుంది.నీటిలో అధిక మొత్తంలో సీసం మన నాడీ వ్యవస్థపై ప్రభావం చూపుతుంది. అధిక స్థాయి కాడ్మియం మూత్రపిండాల వ్యాధుల ప్రమాదాన్ని పెంచుతుంది. అధిక మొత్తంలో క్రోమియం చిన్నప్రేగులలో వ్యాపించే హైపర్‌ప్లాసియాకు కారణమవుతుంది. ఇది కణితుల ప్రమాదాన్ని పెంచుతుంది. త్రాగే నీటిలో యురేనియం అధికంగా ఉండటం వల్ల కిడ్నీ వ్యాధులు, క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మొత్తం మీద విషపూరిత మంచినీళ్ల తాగుతూ దేశ జనాభా అనారోగ్యానికి గురవుతున్నారు. ఫలితంగా అనారోగ్య భారత్ ది

పిఎస్ఎల్వి-సి59 ప్రయోగం వాయిదా

• సాంకేతిక వైఫల్యమే కారణం • నేటి సాయంత్రం 4.12 గంటలకు ప్రయోగిస్తాం: ఇస్రో • ఉపగ్రహ శ్రేణి ప్రోబా3లోనే సమస్య?

శ్రీహరికోట (తడ), డిసెంబరు 4 ప్రభాతవార్త: శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రం నుంచి బుధవారం సాయంత్రం 4.08 గంటలకు జరగాల్సిన పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగం వాయిదా పడింది. యూరోపియన్ స్పేస్ ఏజన్సీకి చెందిన ఉపగ్రహాలను ఈ రాకెట్ ద్వారా అంతరిక్షంలోకి ప్రవేశపెట్టాల్సి ఉంది. అయితే ఈసా ఉపగ్రహ శ్రేణి ప్రోబా3లో సాంకేతిక లోపం తలెత్తడంతో ప్రయోగాన్ని 28 నిమిషాల ముందు నిలిపివేశారు. పిఎస్ఎల్వి-సి59 కౌంట్ డౌన్‌ను కూడా శాస్త్రవేత్తలు ఆపేశారు. ఈసా శాస్త్రవేత్తలు తమ ఉపగ్రహంలో సాంకేతిక లోపాన్ని గుర్తించి సకాలంలో ప్రయోగాన్ని వాయిదా వేయడం వల్ల ఇస్రోకు కూడా ఎంతో మేలయింది. పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగానికి సంబంధించి మంగళవారం మధ్యాహ్నం నుంచి కౌంట్‌డౌన్‌ను ప్రారంభించారు. రెండు, నాలుగు దశలలో ద్రవ ఇంధనాన్ని దాదాపు నింపేశారు. అనంతరం ఈ ప్రయోగ వీక్షణకు మిషన్ కంట్రోల్ సెంటర్లో శాస్త్రవేత్తలు సిద్ధమయ్యారు. ఇస్రో పిలుపు మేరకు దూర ప్రాంతాల నుంచి సైతం వచ్చిన సందర్శకులు వీక్షకుల గ్యాలరీలో ఆకాశం వైపు చూస్తున్నారు. అదే సమయాన ప్రయోగం వాయిదా పడినట్లు అధికారికంగా ప్రకటించారు. ఈ ప్రయోగాన్ని తిరిగి గురువారం సాయంత్రం 4.12 గంటలకు జరుపుతామని ఇస్రో ప్రకటించింది. వాస్తవానికి బుధవారం ఉదయం నుంచే ఇక్కడ చిరు జల్లులతో మొదలై ఒక దశలో భారీ వర్షం కూడా కురిసింది. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ ఆన వాయితీగా శ్రీహరికోట సమీపంలోని సూళ్లూరు పేట చెంగాళమ్మ ఆలయానికి దర్శనం కోసం వచ్చినప్పుడుకూడా గొడుగులతోనే ఆయన ప్రవేశించారు. ఈ వర్షం కారణంగా ప్రయోగం ఆపేది లేదని కూడా ఛైర్మన్ స్పష్టం చేశారు. అయితే అనంతరం వర్షం కారణం కాకుండా సాంకేతిక లోపంవలన పిఎస్ఎల్వి-సి59 వాయిదా పడింది. దీనితో అటు యూరోపియన్ శాస్త్రవేత్తలు, ఇటు ఇస్రో శాస్త్రవేత్తలు, సందర్శకులు సైతం నిరాశ చెందారు. వర్షాన్ని తట్టుకొని ఎంతో దూరం నుంచి తరలివచ్చిన విద్యార్థులు చివరికి ఉసూరుమంటూ వెనుతిరగక తప్పలేదు.

రాకెట్ ప్రయోగాలు వాయిదాలు కొత్త కాదు

శ్రీహరికోట నుంచి గతంలో కూడా కొన్ని రాకెట్ ప్రయోగాలు చివరి నిమిషంలో వాయిదా పడ్డాయి. అయితే విదేశీ ఉపగ్రహంలో సాంకేతిక లోపం కారణంగా చివరి క్షణాల్లో వాయిదా పడిన సంఘటన ఇదే కావడం విశేషం. గతంలో కౌంట్‌డౌన్ సమయంలో తలెత్తిన అవరోధాలు, కొన్ని కీలక సమయాల్లో లీకేజిలు వంటివి గుర్తించి ప్రయోగాలు వాయిదా వేశారు. 2001లోజిఎస్ఎల్వి తొలిప్రయోగం ఇదేవిధంగా వాయిదా పడింది. ఆఖరు క్షణాల్లో రాకెట్లో ఏర్పాటు చేసి ఉన్న సూపర్ కంప్యూటర్ గుర్తించి ఆ ప్రయోగాన్ని నిలిపివేసింది. అప్పట్లో అంతరిక్ష శాస్త్రవేత్త, మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం షార్‌ను చేరుకుని స్వయంగా సాంకేతిక లోపాన్ని సరిదిద్ది మూడువారాల్లో తిరిగి విజయవంతంగా ప్రయోగించేలా చేశారు. అనంతరం కూడా కొన్ని పిఎస్ఎల్వి రాకెట్ ప్రయోగాలు కూడా శాస్త్రవేత్తలు వాయిదాలు వేసి మళ్లీ విజయవంతం చేశారు. ఈ ప్రయోగం సైతం గురువారం సాయంత్రం నక్సెస్ చేసి తీరుతామని శాస్త్రవేత్తలు గట్టి ధీమాతో ఉన్నారు.

బిబిసి ప్రభావశీలుర మహిళల్లో పూజాశర్మ

న్యూఢిల్లీ, డిసెంబరు 4: ప్రపంచ ప్రసిద్ధ టివి బిబిసి ఈ ఏడాది విడుదల చేసిన వందమంది స్ఫూర్తిదాయక, ప్రభావశీలుర మహిళల జాబితాలో పూజా శర్మ అనే మహిళస్థానం సాధించింది. మూడేళ్లలో ఇప్పటివరకూ ఆమె నాలుగువేలకుపైగా మృతదేహాలకు అంత్యక్రియలు నిర్వహించారు. భారత సంతతి వ్యోమగామి సునీతా విలియమ్స్, ఒలింపిక్ అథ్లెట్లు రెబెకా ఆండ్రేడ్, అల్లిసన్ ఫెలిక్స్, భారత స్టార్ రెజ్లర్ వినేశ్‌ఫోగట్ వంటి వారు ఈ జాబితాలో ఉన్నారు. పూజా శర్మ 1996 జులై ఏడున ఢిల్లీలోని ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించింది. 2022లో వారి కుటుంబంలో అనూహ్య ఘటన జరిగింది. అనారోగ్యం బారినపడి తన తల్లి ప్రాణాలు విడిచింది. దీనికితోడు తన అన్నను పాతకక్షలతో ఆమె కళ్లముందే దారుణంగా హత్యచేసారు. ఆ షాక్‌లో ఆమె తండ్రి కోమాలోకి వెళ్లిపోయారు. తన సోదరుడి అంత్యక్రియలు చేయడానికి ఎవరిని ఆడిగినా ముందుకురాలేదు. దీనితో ఆమే స్వయంగా అంత్యక్రియలు నిర్వహించింది. అప్పటినుంచి ఎవ్వరయినాసరే వారికి అంత్యక్రియలు తానే నిర్వహించాలని ధృఢ నిర్ణయం తీసుకుంది. మృతులు ఏమతానికి చెదినవారైతే ఆ సాంప్రదాయం ప్రకారమే దహన సంస్కారాలు నిర్వహిస్తోంది. బ్రైట్‌ది సోల్ ఫౌండేషన్‌పేరిట ఎన్జీవో స్థాపించింది.

పర్యావరణ సంక్షేమం, వృద్ధాప్య సంరక్షణ, అనాథ పిల్లలకు నివాసం విద్య వంటి వాటికోసం ఈఎన్జీవో కృషిచేస్తోంది. హెచ్ఐవి కౌన్సిలర్ ఉద్యోగం త్యజించింది. తాతయ్య సైనికుడి విదులు నిర్వహించారు. ఆమె అమ్మమ్మకు పింఛన్‌వస్తుంది. ఆసొమ్ము మరికొందరి ఆర్థిక సాయంతో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తోంది. పూజకు ఇన్‌స్టాలో 3.50 లక్షలమంది ఫాలోవర్లు ఉన్నారు.

2025లో వ్యోమగాములు లేని గగన్‌యాన్

షార్ నుంచే రోబోతో అంతరిక్ష యానం: ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

శ్రీహరికోట (తడ), డిసెంబరు 4 ప్రభాతవార్త: వచ్చే ఏడాది మొదటి భాగంలోనే వ్యోమగాములు లేని గగన్‌యాన్ ప్రయోగం శ్రీహరికోట నుంచి జరుపుతున్నట్లు ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. బుధవారం ఉదయం ఆయన సూళ్లూరుపేటలో మీడియాతో మాట్లాడారు. పిఎస్ఎల్వి-సి59 రాకెట్ ప్రయోగం ఒక భిన్నమైనదని ఆయన చెప్పారు. గతంలో సూర్య పరిశోధనల కోసం ఆదిత్య-ఎల్1ను ఇస్రో స్వయంగా రూపొందించి ప్రయోగించిందని, లాగ్రాంజ్ పాయింట్ వద్ద ఆదిత్య ఇప్పటికీ సూర్య పరిశోధనలు చేస్తోందన్నారు. ప్రస్తుతం పూర్తి కమర్షియల్ ఉపగ్రహాలు యూరోపియన్ స్పేస్ ఏజన్సీకి చెందిన ప్రోబా3ని శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్నామని, ఇది కూడా సూర్యుని రహస్యాలు తెలుసుకునేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఎన్ఎస్ఐఎల్ సహకారంతో ఈ ఒప్పందం కుదిరి విదేశీ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నామని సోమనాథ్ చెప్పారు. ఈ ప్రయోగం ప్రత్యేకమైనదని, భూమికి 60వేల కిలోమీటర్ల దూరంలోని అంతరిక్ష కక్ష్యలో మొట్టమొదటిసారి ప్రవేశిస్తుందన్నారు. అంతదూరం నుంచి కూడా శాస్త్రవేత్తలకు విలువైన సమాచారాన్ని అందించే ఉపగ్రహం ప్రయోగిస్తున్నట్లు చెప్పారు. త్వరలోనే షార్ నుంచి పిఎస్ఎల్వి-సి60 రాకెట్‌ను ప్రయోగిస్తున్నామన్నారు. ఇందుకు సంబంధించి శాటిలైట్ తయారవుతుందన్నారు. అంతరిక్షంలో స్పేస్ స్టేషన్‌ను ఇస్రో స్వయంగా రూపొందిస్తోందని, భవిష్యత్‌లో చంద్రయాన్‌కు సంబంధించి మరిన్ని ప్రయోగాలు ఉంటాయని కూడా ఛైర్మన్ ఈ సందర్భంగా చెప్పారు.

హెచ్1బి వీసాలపై ఇమిగ్రేషన్ తాజా అప్‌డేట్

న్యూఢిల్లీ,డిసెంబరు 4: భారతీయులంతా ఎంతో ఉత్కంఠతో ఎదురుచూసే హెచ్‌వన్‌బీ వీసాలకు సంబంధించిన అప్‌డేట్ అమెరికా ఇమిగ్రేషన్‌శాఖ విడుదలచేసింది. హెచ్‌వన్‌బికి ఎంపిక కానివారికి మరికొన్ని రోజుల్లో ఆన్‌లైన్‌లో సమాచారం అందిస్తామని తెలిపింది. వీటిని పంపించడం పూర్తయిన తర్వాత ఎంపికకానివారికి స్టేటస్ సందేశాలు ఆన్‌లైన్‌లో కూడా అందుబాటులో ఉంచుతామని వెల్లడించింది. హెచ్‌వన్‌బి వీసా పిటిషన్ దాఖలుప్రక్రియ ఈ ఏడాది జూన్30తో ముగిసింది. అయితే 30వ తేదీ ఆదివారం కావడంతో జులై ఒకటిన దాఖలయిన పిటిషన్లను కూడా గడువులోగా దరఖాస్తు చేసినట్లుగానే పరిగణిస్తామనియుఎస్‌సిఐఎస్ వెల్లడించింది. వీసాపరిమితినుంచి మినహాయింపు కలిగిన పిటిషన్ల స్వీకరణ పరిశీలన కొనసాగుతుందని స్పష్టంచేసింది. ముఖ్యంగా హెచ్‌వన్‌బి వీసాతో అమెరికాలోపనిచేస్తున్న నిపుణుల ఉద్యోగ నిబంధనలు సంస్థ మార్పువంటి తదితర కారణాలతో దాఖలుచేసే పిటిషన్లను అనుమతిస్తామని తెలిపింది. వివిధ దేశాలకు చెందిన వృత్తినిపుణులసేవలు వినియోగించుకోవాలని భావించే అమెరికా సంస్థలు వీసాలను స్పాన్సర్‌చేస్తాయి. ఇందుకోసం ప్రతి ఏటా 85 వేల హెచ్‌వన్‌బి వీసాలను అమెరికా జారీ చేస్తోంది. వీటిలో 65 వేల వీసాలు రెగ్యులర్ పరిమితికిందకాగా మరో 20 వేల వీసాలను తమ దేశంలో అడ్వాన్స్ డిగ్రీలుచేసినవారికి మాత్రమే ఇస్తుంది. అయితే గూగుల్, ఇన్ఫోసిస్, అమెజాన్, ఐబిఎం వంటి సంస్థలు దిగ్గజ అమెరికన్ సంస్థలు ఈ వీసాల సంఖ్యను ఇటీవల తగ్గించుకుంటున్నట్లు డేటా వివరాలు స్పష్టంచేస్తున్నాయి.

సంభాల్ సరిహద్దుల్లో రాహుల్ నిలిపివేత

ఘజియాబాద్, డిసెంబరు 4: పురావస్తుశాఖ సర్వేచేస్తున్న సంభాల్ మసీదు ప్రాంతంలో పర్యటించేందుకు వెళుతున్న ఎఐసిసి నాయకుడు లోక్‌సభలో ఇండియా కూటమి నాయకుడు రాహుల్‌గాంధీని పోలీసులు నిలువరించారు. శాంతిభద్రతల సమస్య ఉత్పన్నం అవుతుందని అందువల్లనిషేధిత ప్రాంతంలోనికి అనుమతులు ఇవ్వడంలేదని పోలీసులు తెలిపారు. ఘాజిపూర్ సరిహద్దుల్లోనే బుధవారం రాహుల్‌ను అడ్డగించారు. తాను ఒక్కడినే సంభాల్‌కు వెళతానన్నా కూడా పోలీసులు అనుమతించలేదని ఆరోపించారు. ఒక విపక్ష నాయకుడిగా తనను అనుమతించాలని, ఆప్రాంతంలో పర్యటించేందుకు తనకు రాజ్యాంగపరమైన హక్కు ఉందని అన్నారు. రాహుల్‌తోపాటు వయనాడ్ ఎంపి ఆయన సోదరి ప్రియాంక గాంధీ వాద్రా కూడా ఆయన వెంట సంభాల్‌కు బయలుదేరితే ఘాజిపూర్ సరిహద్దుల్లోనే అడ్డుకున్నారు. ప్రియాంకమాట్లాడుతూ రాహుల్‌గాంధీ రాజ్యాంగ బద్దమైన పదవిలో ఉన్నారని, ఆయనకు ఆప్రాంతం సందర్శించే హక్కు రాజ్యాంగపరంగా సంక్రమించిందేనని, బాధిత కుటుంబాలను కలుసుకునేందుకు ఆయను అనుమతించాలని అన్నారు. సంభాల్‌లో నిషేధాజ్ఞలు ఉన్నాయని అందువల్లనే ఆయన్ను నియంత్రించామని జిల్లా పోలీస్ అధికారులు చెపుతున్నారు. తాను ఒక్కడినే సంభాల్‌కువెళ్లేందుకు సిద్ధమేనని అయినా కూడా తనను అడ్డగించారని రాహుల్ ధ్వజమెత్తారు.

ప్రియాంకతో పాటు ఇతర సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఘాజిపూర్ సరిహద్దులకు బుధవారం ఉదయమే చేరుకున్నారు. అప్పటికే అక్కడ భారీ ఎత్తున పోలీసులు మోహరించారు. బారికేడ్లు ఏర్పాటుచేసి వీరి కాన్వాయ్‌ను ముందుకు పోకుండా అడ్డుకున్నారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత బిఎన్ఎస్ఎస్ పరిధిలోసెక్షన్ 163 ప్రకారం నిషేధిత ఆంక్షలున్నాయని, అందువల్ల ఆయన్ను అనుమతించలేమని అధికారులు వెల్లడించారు. సంభాల్ జిల్లా మేజిస్ట్రేట్ రాజేంద్ర పెన్సియా ముందురోజే గౌతమ్‌బుద్ధ నగర్, ఘజియాబాద్ ఎస్పీలకు లేఖరాసారు.

అమ్రోహా, బులంద్‌షహర్‌జిల్లాల్లో నిషేధిత ఆంక్షలు ప్రవేశపెట్టాలనికోరారు. కలెక్టర్‌జారీ చేసిన నిషేధిత ఉత్తర్వులతోనే తాము రాహుల్ గాంధీ బృందాన్ని యుపి గేట్‌వద్ద అడ్డగించినట్లు ఘజియాబాద్ పోలీస్ కమిషనర్ అజయ్‌మిశ్రా తెలిపారు. గతనెల 19వ తేదీ నుంచి సంభాల్ మసీదువద్ద ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ముఘల్‌ప్రాంత మసీదును సర్వేచేయాలని కోర్టు ఉత్తర్వులు జారీచేయడంతో ఈ ఘర్షణ ప్రారంభం అయింది. హరిహర్ దేవాలయాన్ని కూల్చివేసి మసీదునిర్మించారని ఆరోపణలున్నాయి. షాహి జమ ఆ మసీదులో రెండోసారి సర్వేజరుగుతున్న సందర్భంగానే ఘర్షణలు చెలరేగాయి. నలుగురు చనిపోయారు. అనేక మంది తీవ్ర గాయాలపాలయ్యారు.

ఇజ్రాయెల్ దళాలు పాలస్తీనా నుండి వైదొలగాలి

ఐరాస సర్వసభ్య సమావేశంలో తీర్మానం

న్యూయార్క్, డిసెంబరు 4: తమ భూభాగాలను ఇజ్రాయెల్ ఆక్రమించుకోవడం చట్టవిరుద్ధమని ప్రకటించాలని అంతర్జాతీయ న్యాయస్థానాన్ని పాలస్తీనా కోరుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పాలస్తీనా భూభాగాన్ని ఇజ్రాయెల్ దళాలు వీడాలంటూ ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో తీర్మానం ప్రవేశపెట్టారు. 1967 నుంచి తూర్పు జెరూసలెం సహా పలు ప్రాంతాలను ఇజ్రాయెల్ ఆక్రమించడంపై శాంతియుత పరిష్కారం కోరుతూ ప్రవేశపెట్టిన ముసాయిదా తీర్మానంపై ఐక్యరాజ్యసమితిలో ఓటింగ్ నిర్వహించారు. కాగా దీనికి అనుకూలంగా భారత్‌తో సహా 157 దేశాలు ఓటు వేశాయి. అమెరికా, ఇజ్రాయెల్, అర్జెంటీనా సహా ఇతర 8 దేశాలు ఈ తీర్మానానికి వ్యతిరేకంగా ఓటేశాయి. కాగా ఉక్రెయిన్, ఉరుగ్వే, పరాగ్వే, జార్జియా, ఈక్వెడార్, చెకియా, కామెరూన్ వంటి దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలకు ముగింపు పలికి, శాశ్వత శాంతిని నెలకొల్పాలని ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశంలో భారత్ పునరుద్ఘాటించింది. ఇజ్రాయెల్ ఆక్రమిత పాలస్తీనా భూభాగాల్లో సైనిక దాడులు, విధ్వంసం, ఉగ్రవాద, హింసాత్మక చర్యలను తక్షణమే నిలిపివేయాలని ఈ తీర్మానం స్పష్టం చేసింది. ఆ ప్రాంతాల నుంచి వైదొలగాలని ఇజ్రాయెల్‌ను డిమాండ్ చేసింది. 1947లో అప్పటికి బ్రిటిష్ పాలనలో ఉన్న పాలస్తీనాకు రెండుగా విభజించి అరబ్బులకు పాలస్తీనా, యూదులకు ఇజ్రాయెల్ ఏర్పాటు చేయాలని ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ తీర్మానించింది. అప్పటికి బ్రిటిషర్ల అధీనంలో ఉన్న భూభాగంలో 55 శాతం ఇజ్రాయెల్‌కు, 45 శాతం పాలస్తీనాకు ఇవ్వాలని నిర్ణయించారు. యూదులు ఈ ప్రతిపాదనకు అంగీకరించగా, పాలస్తీనావాసులు ససేమిరా అన్నారు. దీంతో ఐక్యరాజ్యసమితి ప్రతిపాదన అమలుకు నోచుకోలేదు.

ఇంతలో ఇజ్రాయెల్ యూదులు అధికంగా ఉండే ప్రాంతాన్ని స్వతంత్ర దేశంగా ప్రకటించుకుంది. వెంటనే చుట్టూ ఉన్న ఇతర అరబ్ దేశాలతోపాటు పాలస్తీనీయులు ఇజ్రాయెల్‌పై యుద్ధం ప్రకటించారు. ఆ యుద్ధంలో ఇజ్రాయెల్ నెగ్గి మరింత భూభాగాన్ని సొంతం చేసుకుంది. తర్వాత జరిగిన అరబ్ యుద్ధాల్లోనూ విజయం సాధించడంతో ఇజ్రాయెల్ భూభాగం పెరుగుతూ పోయింది. పాలస్తీనీయులు ఇజ్రాయెల్‌లో వెస్ట్ బ్యాంక్, గాజాలాంటి కొన్ని ప్రాంతాలకే పరిమితం కావాల్సి వచ్చింది. పాలస్తీనా, ఇజ్రాయెల్‌ల మధ్య సరిహద్దుల విషయంలో ఘర్షణలు చెలరేగాయి.

దీంతో 57 ఏళ్ల క్రితం ఇజ్రాయెల్ ఆక్రమణలో ఉన్న తమ భూభాగాలను తిరిగి అప్పగించి ప్రత్యేక దేశంగా పాలస్తీనాను ఏర్పాటు చేయాలని ఆ దేశం కోరుతోంది. కాగా ప్రస్తుతం ఇరుదేశాల మధ్య యుద్ధం కొనసాగుతోంది.

36 యేళ్ల జైలుజీవితం నుంచి 104 యేళ్ల వృద్ధుడికి విముక్తి

కోల్‌కత్తా, డిసెంబరు 4: సుదీర్ఘకాలం జైలుశిక్ష అనుభవించిన శతాధిక వృద్ధుడికి విముక్తి లభించింది. పశ్చిమబెంగాల్‌లోని మాల్డా కరెక్షనల్ హోంనుంచి 104 ఏళ్ల ఖైదీకి జైలుజీవితంనుంచి విముక్తి లభించింది. ఇపుడు తన కుటుంబంతో కలిసి తోటమాలిపనులు చేసుకుంటానని చెపుతున్నాడు. రస్కిత్ మోండల్ 36 యేళ్లక్రితం అంటే 1988లో ఒక భూవివాదంలో తనసోదరుడిని హత్య చేసిందుకుగాను జైలుశిక్ష పడింది. ఏడాది పాటు బెయిల్‌పై ఉన్నప్పటికీ తిరిగి మళ్లీ జైలుకు వెళ్లాడు. సెషన్స్‌కోర్టు, హైకోర్టు ఆతని అభ్యర్థనలను తిరస్కరించడంతో మళ్లీ జైలుకే వెళ్లాల్సి వచ్చింది. మాల్డాజిల్లాలోని మానిక్‌చక్‌ప్రాంతానికి చెందిన మోండల్ జైలుబయట మీడియాతో మాట్లాడుతూ ఇక తన పూర్తికాలాన్ని తోటమాలిపనికి మొక్కలు పెంచడానికి కుటుంబసభ్యులతో గడిపేందుకు వెచ్చిస్తానని చెప్పాడు. తనకు ఇపుడు 108 ఏళ్లని చెపితే ఆయన కుమారుడు మాత్రం 104 ఏళ్లని చెప్పాడు. జైలు అధికారులు కూడా 104 ఏళ్లు అని నిర్ధారించారు. అయితే తనకు ఎన్నేళ్లు జైలులో ఉన్నానన్నది చెప్పలేనని వృధాప్యం వల్ల గుర్తులేదన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులతో తన తండ్రి విడుదలయ్యారని మోడల్‌కుమారుడు చెప్పాడు. కొన్నేళ్ల జైలుశిక్ష తర్వాత ప్రతి ఖైదీకి విముక్తి పొందే వాక్కు ఉందని జైలుజీవితంలో మంచి రిమార్కులు సాధిస్తే సత్వర విడుదలకు వీలవుతుందన్నారు. అందువల్లనే సుప్రీం తన తండ్రిని విడుదలచేసిందన్నారు. శతాధికవృద్ధులు అత్యంత అరుదుగా మాత్రమే జైలులో ఉంటారని ఈసందర్భంగాజైలు అధికారులు తెలిపారు.

ఇడి సమన్లపై హైకోర్టును ఆశ్రయించిన జార్ఖండ్ సిఎం సోరెన్

రాంచి, డిసెంబరు 4: ఇడి అధికారులు జారీచేసిన సమన్లను ఆదరించనందుకుగాను కోర్టులో స్వయంగా హాజరుకావాలని జారీచేసిన సమన్లపై జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్‌సోరెన్ హైకోర్టును ఆశ్రయించారు. స్థానిక కోర్టు బుధవారం స్వయంగా హాజరుకవాలని సమన్లు జారీచేసింది. ముఖ్యమంత్రిగా ప్రమాణంచేసిన సోరెన్ తనకు జారీ అయిన సమన్లను రద్దుచేయాలని లేదా స్టే విధించాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. తమ విచారణకు హాజరుకావాలని వరుసగా ఎనిమిది సమన్లు జారీచేసినా స్పందించలేదని, అందువల్ల విచారణకు హాజరుకావాలని ఆదేశాలివ్వాలని స్పెషల్ ఎంపి ఎమ్మెల్యేకోర్టు గతనెల 25వ తేదీన ఇడి పిటిషన్‌వేసారు. దీనితో కోర్టు బుధవారం హాజరుకావాలని ఆదేశాలు జారీచేసింది. ఈ ఆదేశాలను సోరెన్ హైకోర్టులో సవాల్‌చేసారు. ఈ ఫిర్యాదు తొలుత చీఎ ్జ్యుడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో దాఖలుచేసారు. తదనంతరం ఎంపిఎమ్మెల్యే కోర్టుకు గత జూన్3వ తేదీ బదలాయించారు. వాస్తవానికి ఈ ఫిర్యాదును ఫిబ్రవరి 20న దాఖలుచేసారు. మనీలాండరింగ్‌నిరోధక చట్టం సెక్షన్ 63 నిఅనుసరించి ఐపిసి 174 ప్రకారం సోరెన్ ఇడి సమన్లను నిర్లక్ష్యంచేస్తున్నారని పిటిషన్ దాఖలుచేసింది.

దక్షిణకొరియా అధ్యక్షుడిపై అభిశంసన తీర్మానం

సియోల్, డిసెంబరు 4: దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్‌పై ఆదేశ పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలు అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టాయి. పార్లమెంటులో మూడింటరెండు వంతుల సభ్యుల మద్దతు ఉంటేనే ఈ తీర్మానంనుంచి అధ్యక్షుడు గట్టెక్కుతారు. కనీసం ఆరుగురు రాజ్యాంగ న్యాయమూర్తులు ఇందుకు అనుకూలంగా ఓటువేయాల్సి ఉంటుంది. దక్షిణ కొరియా పార్లమెంట్‌లో 300 మంది సభ్యులున్నారు. అధనయక్షుడు అభిశంసన గట్టెక్కేందుకు 200మంది సభ్యుల కనీస మద్దతు అవసరం ఈ తీర్మానం శుక్రవారంలోపే ఓటింగ్‌కు తెస్తారని డెమొక్రటిక్‌పార్టీ సభ్యుడు కిమ్‌యోంగ్‌మిన్ అన్నారు. ప్రతిపక్షాలు దేశవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నాయనిఆరోపిస్తూ దక్షిణకొరియా అధ్యక్షుడు యూన్‌సుక్‌యోల్ ముందురోజే ఎమర్జెన్సీ మార్షల్‌లా విధించారు. దీనిపై తీవ్ర వ్యతిరేకత రావడంతోయూన్‌సుక్ తన ప్రకటన విరమించుకున్నా ఆయన తన పదవికి రాజీనామాచేయాలని ప్రతిపక్షాలు డిమాండ్‌చేసాయి. ఈక్రమంలో మార్షల్‌లా అమలును వ్యతిరేకిస్తూ తీర్మానం తీసుకురాగా పార్లమెంట్ ఏకగ్రీవంగా ఆమోదించింది. అనంతరం మార్షల్‌లా అమలు చట్టవిరుద్ధం అంటూ స్పీకర్ ప్రకటించారు. తాజాగా ప్రతిపక్ష డెమొక్రటిక్‌పార్టీ దక్షిణకొరియా అధ్యక్షుడిపై

పార్లమెంటులో అభిశంసన తీర్మానం ప్రవేశపెట్టారు. కాగా యూన్‌సుక్ యోల్ దక్షిణకొరియా అధ్యక్షపదవినుంచి వైదొలిగే యోచనలో ఉన్నట్లు సీనియర్ సలహాదారులు వెల్లడించారు.

రైల్వే టికెట్లపై రూ.56,993 కోట్ల రాయితీ

కేంద్రం భరిస్తుందన్న రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ, డిసెంబరు 4: పార్లమెంట్ సమావేశాలు కొనసాగుతున్నాయి. తాజాగా జరిగిన లోక్‌సభ సమావేశాల్లో కేంద్ర రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కీలక విషయాలు వెల్లడించారు. అన్ని రకాల టికెట్లపై ఏటా రూ.56,993 కోట్ల రాయితీని కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ ప్రతి రైల్వే టికెట్‌పై భారత రైల్వే 46 శాతం రాయితీ ఇస్తోంది. ఒక్కో ప్రయాణికుడు టికెట్‌పై రూ.100 వెచ్చించాల్సిన చోట రూ.54 మాత్రమే ఖర్చు పెట్టేలా చూస్తున్నాం. ఈ రాయితీ అన్ని తరగతుల ప్రయాణికులకు వర్తింపచేస్తున్నాం అని వివరించారు. అత్యంత వేగవంతమైన రైల్వే సేవలపై అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానమిచ్చారు. భుజ్, అహ్మదాబాద్‌ల మధ్య ఇప్పటికే నమో భారత్ రైలు

సేవలను ప్రారంభించాం. ఈ రెండు ప్రాంతాల మధ్య 359 కిలోమీటర్లు ఉండగా కేవలం 5 గంటల 45 నిమిషాల్లో గమ్యస్థానాన్ని చేరుకోవచ్చు. భారత రైల్వే అందిస్తున్న సౌకర్యాలపై ప్రయాణికులు సంతృప్తి చెందుతున్నట్లు భావిస్తున్నాం అని కేంద్ర మంత్రి అన్నారు.

ఆర్మీపోస్ట్‌పై ఉగ్రవాదుల గ్రెనేడ్ల దాడి

జమ్ము, డిసెంబరు 4: జమ్ముకాశ్మీర్‌లోని పూంచ్ జిల్లాలోని ఆర్మీపోస్టుపై ఉగ్రవాదులు రెండు గ్రెనేడ్లను విసరడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. రెండింటిలో ఒకటి పేలింది. అయితే ఎలాంటి హాని జరగలేదని ఆర్మీ వెల్లడించింది. దీనితో ఇపుడు భద్రతా దళాలు ఆప్రాంతంలో ముమ్మర గాలింపుచేపట్టారు. ఆర్మీక్యాంప్ వెనుకనే ఉన్న ఆర్మీపోస్ట్‌పై ఉగ్రవాదులు ఈగ్రనేడ్లు విసిరారు. వాటిలో ఒకటి పేలితే మరోటి పేలకుండా పక్కనపడిపోయింది. దీనితో వెంటనే నిపుణులు ఆ గ్రేనేడ్‌ను పేలకుండా నిర్వీర్యం చేసి గాలింపు చేపట్టారు. పేలిన గ్రేనేడ్ సేఫ్టీపిన్‌ను ఆర్మీ

క్యాంప్ గోడపక్కన లభించింది. భారీ ఎత్తున గాలింపు వేగవంతంచేసారు. ఆర్మీ, పోలీసులు ఈప్రాంతంలో ఉగ్రవాదులను ఏరివేసేందుకు ప్రతి ప్రాంతాన్ని సునిశితంగా పరిశీలిస్తున్నారు.

భారత్ విదేశీరుణం 647 బిలియన్ డాలర్లు!

న్యూఢిల్లీ, డిసెంబరు 4: భారత దేశ విదేశీ రుణం 31 బిలియన్‌డాలర్లుపెరిగి మొత్తం రుణం 646.79 బిలియన్ డాలర్లకు చేరిందని ప్రపంచ బ్యాంకు వెల్లడించింది. 2022లో వడ్డీచెల్లింపులు 15.08 బిలియన్ డాలర్లనుంచి పెరిగి 2023లో అదికాస్తా 22.54 బిలియన్ డాలర్లకు పెరిగిందని బ్యాంకు వివరించింది. 2023లో దీర్ఘకాలిక రుణస్టాక్‌లు ఏడుశాతం పెరిగి 498 బిలియన్ డాలర్లకు చేరుకోగా 2023లో స్వల్ప కాలిక రుణస్టాక్‌లు స్వల్పంగా క్షీణించి 126.32 బిలియన్ డాలర్లకు చేరినట్లు ప్రపంచ బ్యాంకు వెల్లడించింది.

ఈ నివేదికలోనే ఎగుమతుల్లో బాహ్యారుణ స్టాక్ 80శాతం వరకూ ఉంది. 2023 ఎగుమతుల్లో రుణసర్వీసింగ్‌కింద చూస్తే పదిశాతం వరకూ మాత్రమే ఉన్నట్లు ప్రపంచ బ్యాంకు సంతృప్తి వ్యక్తంచేసింది. ప్రపంచ బ్యాంకు విడుదలచేసిన అంతర్జాతీయ రుణనివేదికలో నికర రుణాలలు 33.42 బిలియన్ డాలర్లు ఒక్క ఏడాదిలోనే ఉన్నాయి. 2023లో నిరకంగా ఈక్విటీల్లోకి విదేశీ రుణాలు 46.94 బిలియన్ డాలర్లకు చేరినట్లు బ్యాంకు తన నివేదికలో స్పష్టంచేసింది.

నేటి నుంచి జిల్లాల్లో డెడికేటెడ్ కమిషన్ బహిరంగ విచారణ

నేడు నిజామాబాద్, రేపు ఆదిలాబాద్, 7న కరీంనగర్ జిల్లాల్లో పర్యటన

హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త: రాష్ట్రం లోని వెనుకబడిన తరగతుల(బీసీ) స్థితి గతులను తెలుసుకోవడం కోసం రాష్ట్ర ప్రభుత్వం నియమించిన డెడికేటెడ్ కమిషన్ జిల్లాల పర్యటను తిరిగి ప్రారంభించనుంది. ఇప్పటికే పలు జిల్లాల్లో బహిరంగ విచారణను కొనసాగించిన కమిషన్ నేటి(గురువారం) నుంచి ప్రారంభం కానుంది. నేటి నుంచి 7 వరకు మూడు రోజులపాటు జిల్లాల్లో బహిరంగ విచారణను చేపట్టనుంది. నేడు(గురువారం) నిజామాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల ప్రజలు తమ సమస్యలను చెప్పుకోవడానికి అవకాశం కల్పించారు. రేపు(6న..శుక్రవారం) ఆదిలాబాద్ జిల్లా కలెక్టరేట్‌లో ఆదిలాబాద్, నిర్మల్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల ప్రజల నుంచి, అలాగే ఈ నెల 7న కరీంనగర్ జిల్లా కలెక్టరేట్‌లో కరీంనగర్, పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల ప్రజల నుంచి బహిరంగ విచారణ నిర్వహించి వినతులను స్వీకరించాలని డెడికేటెడ్ కమిషన్ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన ఇప్పటికే జిల్లా కలెక్టర్లకు సమాచారాన్ని అందించింది. కొన్ని జిల్లాల్లో ఇప్పటికే బహిరంగ విచారణను నిర్వహించిన డెడికేటెడ్ కమిషన్ నేటి నుంచి 7 వరకు విచారణను కొనసాగించనుంది. రాష్ట్ర ప్రభుత్వం నవంబర్ 4న డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులిచ్చిన సంగతి తెలిసిందే. కమిషన్ తన విచారణను పూర్తి చేసి ఈ నెల 9న హైకోర్టుకి నివేదికను సమర్పించాల్సి ఉంది.

గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్

ప్రభాతవార్త ప్రధానప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు4: రాష్ట్ర గవర్నర్ ప్రిన్సిపల్ సెక్రటరీగా దాన కిశోర్ నియమితులయ్యారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్ సెక్రటరీగా ఉన్న బుర్రా వెంకటేశం వీఆర్ఎస్ తీసుకొని పబ్లిస్ సర్వీస్ కమిషన్ చైర్మన్ కావడంతో ఖాళీ అయిన ఆ స్థానంలో దాన కిశోర్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ మేరకు ప్రభుత్వప్రధాన కార్యదర్శి శాంతికుమారి బుధవారం ఉత్తర్వులు జారీచేశారు. ఇప్పటికే పుర పాలక, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శిగా, మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీగా దాన కిశోర్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.

వర్గీకరణతో మనువాదులకు అవకాశమివ్వొద్దు

సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్

హైదరాబాద్, డిసెంబరు4, ప్రభాతవార్త: రాష్ట్రంలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ వివాదాలతో మనువాదులకు అవకాశం ఇవ్వకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. రాజ్యాంగం కల్పించిన హక్కులు, రిజర్వేషన్లను కాపాడుకుంటూ, ప్రయివేటు రంగంలో రిజర్వేషన్ల కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన ఈ తరుణంలో రిజర్వేషన్ల వర్గీకరణ అంశంపై గత మూడు రోజులుగా ఎంఆర్‌పీఎస్ మరియు మాలమహానాడు బల ప్రదర్శనలు చేసి, ఒకరినొకరు విమర్శించుకుని, ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తున్నాయని సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆందోళన వ్యక్తం చేశారు. సమాజంలో కుల వ్యవస్థ బలంగా వేళ్ళూనికొని ఉన్న ఈ దశలో మాల, మాదిగల పేరుతో వైషమ్యాలు రెచ్చగొట్టి, వారి ఐక్యతను దెబ్బతీయడం సమంజసం కాదన్నారు. సామాజిక న్యాయం సాధించుకునేందుకు ఇది ఆటంకమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అనైక్యతకు గురిచేసే ఇలాంటి పరస్పర ఆరోపణలు చేసుకోవడం సరైందికాదన్నారు. ఇటువంటి వివాదాలు మతోన్మాదులకు, మనువాదులకు అవకాశమిచ్చి ఎస్సీ, ఎస్టీలను అన్ని ఉపకులాలను అణగదొక్కటానికే దారితీస్తుందని తమ్మినేని అన్నారు. పరిస్థితులను అర్థం చేసుకుని, సంయమనం పాటించాలన్నారు.

బుధవారం హైదరాబాద్‌లో జరిగిన మావేశంలో మాట్లాడుతున్న జి.వారగోపాల్

ఎన్‌కౌంటర్లపై సిట్టింగ్ జడ్జిచే విచారణ జరిపించాలి

ప్రభుత్వం మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి: పౌరహక్కుల సంఘం

హైదరాబాద్ (సైఫాబాద్), డిసెంబరు 4 ప్రభాతవార్త: సిఎం రేవంత్‌రెడ్డి హాయంలో జరిగిన అన్ని ఎన్‌కౌంటర్లపై హైకోర్టు సిట్టింగ్ జడ్జిచే న్యాయ విచా రణ జరిపించాలని, మావోయిస్టులతో చర్చలు జరిపి, శాంతియుత వాతావరణం నెలకోల్పాలని తెలంగాణ పౌర హక్కు ల సంఘం డిమాండ్ చేసింది. ఈ నెల 1వ తేదీన ములు గులో జరిగిన ఎన్‌కౌంటర్ మృతదేహాలను ఫోరె న్సిక్ నిపుణులతో శవ పరీక్షలు నిర్వహించాలని సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు బుధ వారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో హక్కుల నేత ప్రొఫెసర్ జి.హరగోపాల్, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.నారాయణరావు, న్యాయవాది సురేష్‌కు మార్, ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన మధు సహచరి మీనా మాట్లాడుతూ రాజ్యాంగబద్ధమైన పాలనను పాలకులు అందించడం లేదని, ధ్వజమెత్తారు. ఛత్తీస్‌ఘడ్ అడవుల్లో ఉన్న ఖనిజ సంపద కోసమే పాలకులు ఈ ఎన్‌కౌంటర్లు కొనసాగిస్తున్నారని ఆరోపించారు.ములుగులో జరిగిన ఎన్‌కౌంటర్లు నిజంకాదని, అన్నంలో విషం కలిపి చంపినట్లుగా అర్థమవుతున్నదని, పోలీసులకు ఏలాంటి దెబ్బలు తగిలినట్లు సమాచారం లేదన్నారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజా స్వామికబద్ధంగా పరిపాలించాలని, ఎన్‌కౌంటర్లు లేని తెలంగాణను నిర్మి ంచాలని వారు డిమాండ్ చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఆర్.కృష్ణయ్య, జిల్లపల్లి అంజి, నీలవెంకటేష్, వేముల రామకృష్ణ తదితరులు

బిసి కార్పొరేషన్ ద్వారా 10లక్షలు సబ్సిడీ రుణాలు ఇవ్వాలి

ఫెడరేషన్లను కార్పొరేషన్లుగా మార్చి పాలకమండలి నియమించాలి: కృష్ణయ్య డిమాండ్

హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త: బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ రుణాలు మంజూరు చేయాలని ,బిసి ఫెడరేషన్ లను కార్పొరేషన్లుగా మార్చాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం విద్యానగర్లోని బీసీ భవన్ లో బీసీ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అంజి ఆధ్వర్యంలో యువజన సంఘం సమావేశం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం సెక్రెటరీగా ఇతికల సతీష్ కుమార్ ను నియమిస్తూ ఆర్. కృష్ణయ్య నియామక పత్రాన్ని అందించారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ బీసీ కార్పొరేషన్ ద్వారా ప్రతి బీసీ కుటుంబానికి 10 లక్షల సబ్సిడీ రుణాలు ఇవ్వాలని, ప్రస్తుతం ఉన్న 12 కుల ఫెడరేషన్‌లని కార్పొరేషన్లుగా మార్చాలన్నారు. అలాగే దాదాపు 30 కులాలకు కార్పొరేషన్లు లేవు వీటికి కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి చైర్మన్‌లను ఇతర పాలక మండలిలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. బీసీల డిమాండ్లను ప్రభుత్వాన్ని నెరవేర్చని యెడల పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని ఆర్.కృష్ణయ్య హెచ్చరించారు. ఈకార్యక్ర మంలో నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీలం వెంకటేష్, బిసివిద్యార్థిసంఘం అధ్యక్షులు వేముల రామకృష్ణ,సుధాకర్ ముదిరాజ్, నందగోపాల్, రాజేందర్, ఉదయ్ నేత, రఘుపతి, నిఖిల్, ప్రభాకర్, రాందేవ్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు వినతులు స్వీకరించిన ఏక సభ్య కమిషన్

సంగారెడ్డిబ్యూరో, డిసెంబరు 4,ప్రభాతవార్త: సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో ఎస్సీ వర్గీకరణ పై విచారణ జరపడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ డాక్టర్ సమీమ్ అక్తర్ బుధవారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్లో ఎస్సీ కుల సంఘాల నుండి వినతులను స్వీకరించారు. జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు ,ఏక సభ్య కమిషన్ చైర్మన్ కుస్వాగతం పలికారు.జస్టిస్ షమీమ్ అక్తర్ మాట్లాడుతూ, ఎస్సీ కుల సంఘాల నుండి 212 వినతులు అందాయని తెలిపారు. ఎస్సీ వర్గీకరణపై ప్రత్యేక అధ్యయనం కోసం ప్రతి పాదనలు, వినతులు కీలకమైనవని తెలిపారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలనుంచి కుల సంఘాల అభ్యర్థనలు సేకరించి, రాష్ట్ర ప్రభుత్వానికి పూర్తి నివేదిక సమర్పిస్తామని పేర్కొన్నారు.ఉమ్మడి మెదక్ జిల్లాలోని ఎస్సీ కుల సంఘాల నాయకులు అధిక సంఖ్యలో బహిరంగ

సమావేశంలో మాట్లాడుతున్న కమిషన్ చైర్మన్ షమీమ్ అక్తర్

విచారణకు హాజరై తమ తమ వినతులను కమిషన్‌కు అందించారు.అనంతరం కంది మండలకేంద్రంలోని ఎస్సి కాలనీని సందర్శించారు, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సాంఘికసంక్షేమశాఖ అదనపు సంచాలకులు శ్రీధర్ , అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , జిల్లాసాంఘికసంక్షేమశాఖ అధికారి అఖిలేష్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

మహిళాభ్యున్నతితోనే సమాజ ప్రగతి

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ చందానగర్‌లోని మహిళా దక్షత సమితి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగత్ ఉత్సవ్ పాల్గొన్న ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలు

రాష్ట్రస్థాయి విద్యాప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులను అందిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

హైదరాబాద్ (శేరిలింగంపల్లి), డిసెంబరు 4 ప్రభాతవార్త: మహిళాభ్యున్నతితోనే సమాజం ప్రగతిపథంలో పయనిస్తుందని తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు. శేరిలింగంపల్లి నియోజక వర్గంలోని చందానగర్ గంగారంలోని మహిళా దక్షత సమితి విద్యాసంస్థలు, సుమన్ జూనియర్ కళాశాల,వీ.డీ బజాజ్ మహిళా డిగ్రీ కళాశాల,బన్సీలాల్ మలాని నర్సింగ్ కళాశాలల ప్రాంగణంలో స్వాగత్ ఉత్సవ్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్త్రీలు ఎక్కడ గౌరవిం చబడతారో అక్కడ దేవతలు కొలువుంటారని, మహిళలు అభివృద్ధి పథంలో నడిచినపుడే సమాజం పురోగతి సాధిస్తుందన్నారు. నేటి బాలలు రేపటి పౌరులని,దేశం,ప్రపంచం బాగుండాలంటే మహిళలు ఉండాలని దాంతోనే దేశం బాగుంటుందని స్వామి వివేకానంద సూక్తిని ఆయన గుర్తుచేశారు. యువతరంగా కష్టపడితే దేశాభివృద్ధి జరుగుతుందన్నారు. సుమన్ కళాశాల పరిసరాలు,లాబ్స్‌లను పరిశీలించానని, ఎంతో బాగున్నాయని ప్రశంసించారు. మహిళా దక్షత సమితి అధ్యక్షురాలు సరోజ్ బజాజ్ మాత్రం ఆడపిల్లలకు ఉత్తమ విద్య, ఉన్నత అవకాశాలను కల్పించేందుకు ఏలాంటి ఫలితాలు ఆశించకుండా సేవలు అందించటం విశేషమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ,మహిళా దక్షత సమితి ముఖ్య సలహాదారులు,వినోద్ కే అగర్వాల్ మాట్లాడుతూ గత రెండున్న దశాబ్ధాలుగా మహిళా దక్షత సమితి చేస్తున్న సేవలను ఆయన గుర్తుచేశారు. సా ్వగత్ ఉత్సవాలలో భాగంగా విద్యలో రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు గవర్నర్ చేతుల మీదుగా ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో యంబీజీ గ్రూప్ ఛైర్మన్ బిజయ్ మందాని,ప్రముఖ పారిశ్రామిక వేత్త, పిలాంతరపిస్ట్ ప్రకాశ్ గోయంకా,గూగుల్ మాప్స్ సీనియర్ ప్రొగ్రామ్ మేనేజర్ విజయ్ కుమార్‌స్వామి, మహిళా దక్షత సమితి ప్రధాన కార్యదర్శి జి.లక్ష్మీ,కళాశాల ప్రిన్సిపల్ రమాకు మారి, సుశీల పాటిల్,మహిళా దక్షత సమితి సభ్యులు సుబాష్ గోయంక,కృష్ణకుమార్ మలాని, ప్రమోద్ కుమార్, కేడియా, బ్రిడ్జ్ మోహన్ సోని,పరాగ్ బజాజ్,సౌరభ్ కొఠారి,జీవీయుఎన్ మూర్తి, రాజశ్రీజైయిన్, డాక్టర్ పుష్పసంఘి, శంకుతల, జయ బెహతి, అనసూయ,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పోలీసు శాఖలో ఇక ట్రాన్స్‌జెండర్ల సేవలు

సిటీ ట్రాఫిక్ విభాగంలో సహాయకులుగా నియామకం

బుధవారం గోషామహల్‌లోని శివకుమార్ లాల్ పోలీసు స్టేడియంలో ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండర్ల నియామకం కోసం జరిగిన సెలక్షన్‌లో పాల్గొన్న ట్రాన్స్‌జెండర్లతో భేటీ అయిన సిటీ కొత్వాల్ ఆనంద్

హైదరాబాద్,(గోషామహల్) డిసెంబరు 4, ప్రభాతవార్త: పోలీసు శాఖలో ట్రాన్స్‌జెండర్ల సేవలు మొదలుకానున్నాయి. సిటీ ట్రాఫిక్ విభాగంలో ట్రాన్స్‌జెండర్లను ట్రా ఫిక్ అసిస్టంట్లుగా నియమించాలని సిఎం రేవంత్ రెడ్డి చేసిన సూచనల మేరకు బుధవారం నాడు గోషామహల్‌లోని శివకుమార్ లాల్ పోలీసు స్టేడియంలో సెలక్షన్లు జ రిగాయి. సిటీ కొత్వాల్ సి.వి ఆనంద్ ఈ సెలక్షన్లను స్వయంగా పర్యవేక్షించారు. 18 ఏళ్ల పూర్తయి 40 ఏళ్ల లోబడి, పదవ తరగతి పాస్ అయిన వారు ఈ పోస్టుల కు అర్హులుగా నిర్ణయించారు. సంబంధిత మెజిస్ట్రేట్ నుంచి గుర్తింపు కార్డు కలిగి వుండాలి. మొదటి రోజు సెలక్షన్‌లో 58 మంది ట్రాన్స్‌జెండర్లు హాజరు కాగా ఇందు లో 44 మంది ఎంపికయ్యారు. అంతకు ముందు ట్రాన్స్‌జెండర్లకు నిబంధనల మేరకు ఎత్తు కొలతలు నిర్వహించారు. దీంతో పాటు 800 మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్, లాంగ్ జంప్ పోటీలు నిర్వహించారు. వీటిలో ఉత్తీర్ణులైన వారిని ఎంపిక చేశారు. కాగా ఎంపికైన వారిలో 29 మంది వుమెన్ ట్రాన్స్‌జెండర్లు, 15 మంది మగ ట్రాన్స్‌జెండర్లు వున్నారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ అసిస్టంట్లుగా ఎంపికైన ట్రాన్స్‌జెండర్లను ఉద్దేశించి కొత్వాల్ ఆనంద్ మాట్లాడుతూ ట్రాన్స్‌జెండర్ల కమ్యూనిటీకీ మీరు రోల్‌మాడల్‌గా వుండాలని కోరారు. ట్రాఫిక్ అసిస్టంట్లుగా విధుల్లో చేరబోతున్న మీరు సిటీ ట్రాఫిక్ విభాగంతో పాటు రాష్ట్ర పోలీసు శాఖకు పేరు ప్రతిష్టలు తేవా లని ఆయన తెలిపారు. ఈ సెలక్షన్లలో సిటీ ట్రాఫిక్ చీఫ్ విశ్వప్రసాద్‌తో పాటు తూర్పు, పశ్చిమ మండల డిసిపి తదితరులు పాల్గొన్నారు. కాగా ట్రాఫిక్ విభాగంలో ట్రాఫిక్ అసిస్టంట్లుగా చేరనున్న ట్రాన్స్‌జెండర్లకు గోషామహల్‌లోని ట్రాఫిక్ శిక్షణా సంస్థలో పది రోజుల పాటు శిక్షణ ఇవ్వనున్నారు. అనంతరం వీరిని ట్రాఫిక్ విభాగంలో నియమించనున్నారు. సిటీ ట్రాఫిక్ విభాగంలో ప్రస్తుతం పోలీసులతో పాటు హోంగార్డులు విధులు నిర్వహిస్తుండగా వీరికి సహాయకులుగా ఎంపిక చేసిన చౌరస్తాల లో ట్రాన్స్‌జెండర్లను నియమించనున్నారు. మొత్తం వెయ్యిమంది వరకు ట్రాన్స్‌జెండర్లను ట్రాఫిక్ అసిస్టంట్లుగా నియమించాలని సర్కారు నిర్ణయించింది. సిటీ ట్రాఫిక్ విభాగంలో ఈ ప్రక్రియ విజయవంతం అయతే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో దీనిని అమలు చేసేందుకు పోలీసు శాఖ యోచిస్తోంది.

పదేళ్ల క్రితం తప్పిపోయిన బాలుడిని కన్నవారి చెంతకు చేర్చిన డబ్ల్యుఎస్‌డబ్ల్యు

పదేళ్ల క్రితం హైదరాబాద్‌లో తప్పిపోయిన బాలుడిని యుపిలో వుండగా కనుగొని కన్నవారి చెంతకుచేర్చిన డబ్ల్యుఎస్‌డబ్ల్యు అధికారులు. చిత్రం లో డబ్ల్యుఎస్‌డబ్ల్యు డిజి శిఖా గోయల్

హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త: మిస్సింగ్ కేసుల చేధనలో రాష్ట్ర మహిళా భద్రతా విభాగం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు), సిఐడిలోని మానవ అక్రమ రవాణా నిరోధక వి భాగం మరో ఘనతను అందుకుంది. 2014లో హైదరాబాద్‌లోని కంచన్‌బాగ్‌లో 12 ఏళ్ల వయస్సులో ఇంటి నుంచి బయటకు వెళ్లి కనిపించకుండా పోయిన మహమ్మద్ ఖలీల్ ఘోరి కొన్ని రోజుల తరువాత యుపిలోని ప్రయోగరాజ్ వద్ద కాన్పూర్ రైల్వే పోలీసులకు కనిపించాడు. అయితే ఆ సమయంలో ఈ బాలుడు సరైన వివరాలు చెప్పలేక పోవడంతో బాలల సదన్‌లో చేర్చారు. దీని తరువాత 2022లో ఇతన్ని యుపికి చెందిన సంచిసింగ్ అనే ప్రభుత్వ ఉద్యోగి దత్తత తీసుకుని ఇతని పేరును అభినవ్ సింగ్‌గా మార్చి పెంచుకోసాగాడు. అయితే తెలంగాణలో సుధీర్ఘంగా పెండింగ్‌లో వున్న మిస్సింగ్ కేసులను చేధించేందుకు డబ్ల్యుఎస్‌డబ్ల్యుతో పాటు సిఐడి లోని మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం అందుబాటులో వచ్చిన అధునాత సాంకేతిక పరిజ్ఞానం, ముఖ కవళికల గుర్తింపు పరిజ్ఞానం వినియోగించి 10 ఏళ్ల క్రి తం తప్పిపోయిన ఘోరి ఇప్పుడు వుంటే ఎలా వుంటాడనే దానిపై కృత్రిమంగా ఫోటో తయారు చేసి దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలకు పంపాయి. ఇదే సమయంలో యుపి పోలీసులు దత్తత ఇచ్చిన బాలుడి ఫోటో తెలంగాణ డబ్ల్యుఎస్‌డబ్ల్యు పంపిన ఫోటోతో సరిపోవడంతో ఒక పోలీసు బృందం యుపికి వెళ్లి ఆ బాలుడితో మాట్లాడ గా కొన్ని వివరాలు లభ్యమయ్యాయి. ఇదే సమయంలో ఆ బాలుడికి డిఎన్ఎ పరీక్ష నిర్వహించారు. ఈ డిఎన్ఎ హైదరాబాద్‌లోని బాలుడి తల్లిదండ్రుల డిఎన్ఎతో సరిపోయింది. దీని తరువాత యుపిలోని సంచి సింగ్ అనే సర్కారు ఉద్యోగి వద్ద పెరుగుతున్న ఘోరి అలియాస్ అభినవ్ సింగ్‌ను డబ్ల్యుఎస్‌డబ్ల్యు అధికారులు హైదరా బాద్‌కు తీసుకువచ్చి అతని అసలు తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ కార్యక్రమంలో డబ్ల్యుఎస్‌డబ్ల్యు డిజి శిఖా గోయల్ కూడా పాల్గొన్నారు.

కాగా ఈ సందర్భంగా శిఖా గోయల్ మీడియాకు వివరాలు వెల్లడిస్తూ తెలంగాణలో ఈ ఏడాదిలో ఇప్పటి వరకు 22,780 మిస్సింగ్ కేసులు నమోదవగా ఇందులో 19,191 కేసులను చేధించ డం జరిగిందని తెలిపారు. మిస్సింగ్ కేసుల్లో తెలంగాణ 84.25 శాతం ఫలితాలు సాధించంగా దేశవ్యాప్తంగా ఇది 51.1 శాతంగా వుందని ఆమె తెలిపారు.

నేడు మంత్రులతో ముఖాముఖిలో జూపల్లి

హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త: ప్రజలా పాలనలో భాగంగా ప్రజాసమస్యల పరిష్కారానికి మంత్రులతో ముఖాముఖి కార్యక్రమంలో ఎక్సై జ్,టూరిజంశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు గురువారం గాంధీభవన్‌లో పాల్గొంటారు. ఉదయం 11గంటలకు మంత్రి గాంధీభవన్ చేరుకుంటారు.టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ కూడా ఆయన వెంట ఉంటారు. కాంగ్రెస్ కార్యకర్తలు ఇరత ప్రజల సమస్యలుకు సంబంధించి విన్నపాలు స్వీకరిస్తారు. ఏవైనా వెంటనే పరిష్కారం అయ్యేవాటిని ఆయా అధికారులకు ఆదేశాలు జారీచేసి వాటి పరిష్కారంకు కృషి చేస్తారు.

బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులు హైకోర్టులో పిటీషన్‌పై విచారణ 3 వారాలకు వాయిదా

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, డిసెంబరు4: బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాలకు భూ కేటాయింపులపై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. పార్టీ కార్యాలయాలకు చౌకగా భూములు ఇచ్చారంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. హైదరాబాద్‌తోపాటు మిగతా జిల్లాల్లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాల కోసం చౌకగా భూములను దక్కించుకున్నారని పిటిషనర్ ప్రస్తావించారు. రూ.500 కోట్లు విలువైన భూమిని కేవలం రూ.5 కోట్లుకు కేటాయించారని వాదించారు. గజం 100 రూపాయలకే కేటాయింపు జరిగినట్లు న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అధికారులు, జర్నలిస్టులకు భూ కేటాయింపులపై గత నెల 25న ఇచ్చిన సుప్రీం కోర్టు తీర్పుని ఈ సందర్భంగా ప్రస్తావించారు. రెండేళ్లగా ఈ అంశంపై ప్రతివాది మాజీ సీఎం కేసీఆర్ కౌంటర్ దాఖలు చేయలేదని పేర్కొన్నారు. దీనిపై మూడు వారాల్లో కౌంటర్ దాఖలు చేయాలని మాజీ సీఎం కేసీఆర్‌తోపాటు ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ 3 వారాలకు వాయిదా వేసింది.

కాకతీయ ఫాస్ట్ పాసింజర్ వేళలు సవరించండి

పద్మావతి ఎక్స్‌ప్రెస్ భువనగిరిలో నిలుపండి లోక్‌సభలో గళం ఎత్తిన చామల కిరణ్‌కుమార్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త: కాకతీయ ఎక్స్‌ప్రెస్ వేళలు అప్‌అండ్ డౌన్ చేసే వివిధ ప్రైవేటు సంస్థల్లో పనిచేసే ఉద్యోగులకు అనుగుణంగా సవరించాలని లోక్‌సభలో రైల్వేశాఖ మంత్రిని భువనగిరి ఎంపి చామలకిరణ్‌కుమార్‌రెడ్డి కోరారు. భువనగిరి,ఆలేరు,జనగామా ప్రయాణీకులకు సౌకర్యాల కోసం లోక్‌సభలో బుధవారం గళమెత్తినారు. చిరు ఉద్యోగులు తమ ఇళ్ళలో నివాసం ఉంటూ హైదరాబాద్‌లో ఉద్యోగాలకోసం వెళ్ళుతారని వారి ఆదాయం అల్పంగా ఉండటంతో ఇంటివద్దనుంచి వెళ్ళి వస్తారని అందువల్ల రైళ్ళ ఫ్రీక్వెన్సీ పెంచి వారి జీవనోపాధులు పొందడానికి అవకాశం కల్పించాలని ఆయన కోరారు. సికిందరాబాద్-వరంగల్ పుష్‌పుల్ ఫ్రీక్వెన్సీ పెంచాలని ఆయన సూచించారు. మచిలీపట్నం బీదర్ రైలును జనగామా, భువనగిరి, ఆలేరులో నిలుపాలని ఆయన కోరారు. పద్మావతి ఎక్స్‌ప్రెస్ భువనగిరిలో నిలుపాలని ఆయన సూచించారు.

సమగ్ర కులగణన సర్వేకు మరో వారం గడువు పెంచండి

సిఎస్, ప్రణాళిక శాఖ కార్యదర్శికి జాజుల శ్రీనివాస్ గౌడ్ వినతి

ప్రణాళిక శాఖ కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియాకు వినతిపత్రం ఇస్తున్న జాజుల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు

హైదరాబాద్, డిసెంబరు 4,ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగనన సర్వే వందశాతం పూర్తి చేయడానికి ప్రభుత్వం మరో వారం రోజులు గడువు పెంచాలని, ప్రత్యేకించి స్థిరనివాసం లేనటువంటి సంచార జాతులకు స్పెషల్ డ్రైవ్ చేపట్టి సర్వే చేయాలి బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ప్రభుత్వానికి విన్నవించారు. ఈమేరకు బుధవారం సెక్రటేరియట్‌లో ప్రణాళిక శాఖ ప్రధాన కార్యదర్శి సందీప్ సుల్తానియాకు ,ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కార్యాలయం ఓఎస్‌డి విద్యాసాగర్‌కు ఎనిమిది డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సచివాలయం వద్ద ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే 17 జిల్లాల్లో 100 సర్వే పూర్తయిందని ప్రభుత్వం ప్రకటించడానికి ఆయన తపుపటార్లు. అలాంటప్పుడు వం దశాతం సర్వే పూర్తయిందని ఎలా నివేదిక ఇస్తారని ఆయన ప్రశ్నించారు. ముఖ్యంగా పట్టణ ప్రాంతాలలో హైదరాబాద్ లాంటి మహానగరంలో ఇప్పటివరకు 70 శాతం మాత్రమే సర్వే పూర్తి అయిందని ఇంకా 30 శాతం సర్వే పూర్తి కావాల్సి ఉందన్నారు. ఈవిషయంపై ఇప్ప టికే బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, బట్టి విక్రమార్క, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్‌ల దృష్టికి తీసుకుపోయామని ముఖ్య మంత్రి జోక్యం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్‌చారి, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, తాటికొండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా భవన్ వద్ద బారికేడ్లను ఢీకొట్టిన కారు

మాజీ ఎంఎల్ఎ షకీల్ తనయుడు రాహిల్ క్వాష్ పిటిషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు

హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త: నగరంలోని పంజాగుట్ట పరిధిలో గల ప్రజా భవన్ (పూర్వపు ప్రగతి భవన్) వద్ద గత ఏడాది డిసెంబర్ 24వ తేదీన అర్ధ రాత్రి వేళ బిఎండబ్ల్యు కారులో వేగంగా వెళుతూ ట్రాఫిక్ బారికేడ్లను ఢీకొన్న ఘటనలో నిందితుడుగా వున్న బోధన్ మాజీ ఎంఎల్ఎ షకీల్ తనయుడు రాహిల్ అలి యాస్ సాహిల్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్‌ను హైకోర్టు బ

హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహం పెడతాం

సిఎంలు ఎవరు ఉన్నా నంబరు 2గా రోశయ్యే

రోశయ్య మూడో వర్ధంతి సభకు హాజరైన సిఎం రేవంత్‌రెడ్డి

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,డిసెంబరు4: దివంగత మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వ్యూహాత్మక వైఖరి,ఆయనతో కలిసి పనిచేసిన చాలా మంది ముఖ్యమంత్రులకు ఉపయోగపడిందని, ప్రస్తుతం అలాంటి నాయకులు లేరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. డాక్టర్ కొణిజేటి రోశయ్య మెమోరియల్ ఫోరం ఆధ్వర్యంలో హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్లో నిర్వహించిన రోశయ్య మూడో వర్ధంతి సభకు రేవంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలంగాణ విడిపోయే నాటికి 16 వేల కోట్ల మిగులు బడ్జెట్‌గా ఉందంటే కారణం రోశయ్యేనని గుర్తు చేశారు. రోశయ్య ఆర్థిక సామర్థ్యంతోనే తెలంగాణ మిగులు రాష్ట్రంగా ఏర్పడిందన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ప్రశ్నించాలని, ప్రభుత్వంలో ఉన్నప్పుడు సమస్యలు పరిష్కరించాలని రోశయ్య సూచించారని చెప్పారు. మండలిలో రోశయ్యను ఎదురించి మాట్లాడేవాడిని ఆయన తన ఛాంబర్‌కు పిలిచి సలహాలు,సూచనలు ఇచ్చేవారని చెప్పారు. 2007లో శాసన మండలిలో రోశయ్య తనకు చేసిన సూచన తన ఎదుగుదలకు దోహదపడిందన్నారు.50 ఏళ్ల ప్రజా జీవితంలో ఎన్నో పదవులకు వన్నె తెచ్చారని కొనియాడారు. ఈరోజు చట్టసభల్లో ఆయన లాంటి స్ఫూర్తి కొరవడింది. ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే పాలక పక్షాలది ఏదో పోతది అన్నట్లుగా ప్రశ్నించేవారికి మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదు. అలాంటి పరిస్థితుల నుంచి బయటపడాల్సిన అవసరముంది. తెలుసుకుని ప్రశ్నించడం ద్వారా ప్రభుత్వాన్ని ఇరుకునే పెట్టే అవకాశముందన్నారు. హైదరాబాద్‌లో రోశయ్య విగ్రహం లేకపోవడం పెద్దలోటని, వచ్చే ఏడాదిలోపు రోశయ్య విగ్రహ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ట్రబుల్ షూటర్‌గా రోశయ్య కీలక పాత్ర పోషించారు కాబట్టే, వైఎస్సార్ పని ఈజీ అయ్యిందన్నారు. 16 ఏళ్ల రోశయ్య ఆర్థిక మంత్రిగా పనిచేశారని చెప్పారు. సిఎంలు ఎవరు ఉన్నా నంబర్ 2గా రోశయ్యే ఉండేవారన్నారు. రోశయ్య ఎప్పుడూ పైనున్న వారిని దాటాలను కోలేదన్నారు. రోశయ్య తనకు పదవి కావాలని ఏనాడు అడగలేదని, రాష్ట్రం ఆర్థికంగా రాణించాలంటే ఆర్యవైశ్యుల పాత్ర కీలకమన్నారు. అనేక ఒడిదుడుకులు ఎదుర్కొంటేనే రోశయ్య ఆ స్థాయికి వెళ్లారని ఉపముఖ్యమంత్రి భట్టి అన్నారు. ప్రజా ప్రతినిధులందరూ జవాబుదారీతనంతో మెదలాలనేది రోశయ్య ఎప్పుడు చెప్పిన మాటని గుర్తు చేశారు. నమ్మిన సిద్ధాంతాల కోసం జీవించే వ్యక్తి తరాల పాటు గుర్తు ఉంటారని డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.



బుధవారం రోశయ్య మూడోవర్ధంతి సభలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళి అర్పిస్తున్న సిఎం రేవంత్ రెడ్డి తదితరులు

సబ్సిడీల రూపంలో రూ.57వేలకోట్ల ఖర్చు

పార్లమెంట్‌లో రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్

న్యూఢిల్లీ, డిసెంబరు 4: భారతీయ రైల్వే ప్రయాణీకుల కోసం భారీ రాయితీని అందిస్తు న్నదని కేంద్రం ప్రతి ఏటా కోట్లాది రూపాయలు రాయితీల్లో అందిస్తున్నట్లు మంత్రి అశ్వినివైష్ణవ్ పార్లమెంటులో తెలిపారు. లోక్‌సభలో మంత్రి మాట్లాడుతూ అన్ని రకాల టికెట్లపై ప్రతి ఏటా 56,993 కోట్ల రాయితీని కేంద్రం భరిస్తోందని ప్రతి టికెట్‌పైనా ప్రతి వందరూపాయల్లో 46 రూపాయలు కేంద్రం భరిస్తున్నట్లు మంత్రి వివరించారు. అలాగే ఇపుడు అతిపెద్ద రైల్వే స్టేషన్‌ను భారత్‌లో అప్‌గ్రేడేషన్ చేస్తోందని చెప్పారు. రైల్వే కల్పిస్తున్నఈ రాయితీ సదుపాయి అన్ని కేటగిరీల ప్రయాణీకులకు వర్తిస్తుందన్నారు. ఇక రైల్వేలో వేగవంతమైన సేవలపైసభ్యుల ప్రశ్నలకు మంత్రి జవాబిచ్చారు. భుజ్ అహ్మదా బాద్‌లమధ్య ఇప్పటికే నమో భారత్‌రైలు సేవలుప్రారం భించామని కేవలం 5.45 నిమిషాల్లో గమ్యస్థానం చేరుతుందన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా సుమారు 1300 రైల్వే స్టేషన్లు అప్‌గ్రేడ్ అవుతున్నట్లు తెలిపారు. క్రీడా కారులకు రైల్వేఛార్జీల్లో రాయితీని పునరుద్ధరించే యోచనపై నగేష్ బాపురావుపాటిల్ ప్రశ్నకు మంత్రి స్పందించారు. ప్రతి ప్రయాణీకుడికి సబ్సిడీనీ అందించాలని రైల్వే లక్ష్యమని అన్నారు. మహారాష్ట్ర ఎంపి ప్రణితి షిండే ప్రశ్నకు జవాబిస్తూ నిబంధన లమేరకు అన్నివర్గాలకు రాయితీలున్నాయన్నారు. మరో ఎంపి దురై వైకో సీనియర్ సిటిజన్ల రాయితీల రద్దుపై ప్రశ్నలు వేసారు.ఇందుకు సంబంధించి మంత్రి తన సమా ధానం ఇచ్చారు. ప్రయాణీకులందరూ కేంద్రం ఇచ్చే మొత్తం సబ్సిడీ కిందకు వస్తారన్నారు.

బుధవారం అన్నపూర్ణ స్టూడియోలో నాగచైతన్య-శోభితల వివాహ దృశ్యం

పర్యాటకానికి 'జల్లసత్వం

జల పర్యాటక, సాహస క్రీడలకు ప్రాధాన్యం

హుస్సేన్‌సాగర్ వాటర్ స్పోర్ట్స్‌ను లాంఛనంగా ప్రారంభించిన మంత్రి జూపల్లి

హైదరాబాద్, డిసెంబరు4, ప్రభాతవార్త : రాష్ట్రంలో పర్యాటకాన్ని అభివృద్ధి చేసేందుకు జల పర్యాటకం, సాహస క్రీడలకు సరికొత్త రూపు సంతరించుకునే దిశగా సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలోని ప్రజా ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తున్నదని పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. జల పర్యాటకం అభివృద్ధిలో భాగంగా హుస్సేన్ సాగర్‌లో అమరావతి బోటింగ్ క్లబ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వాటర్ స్పోర్ట్స్‌ను మంత్రి జూపల్లి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్ రెడ్డితో కలసి జైల్ స్కిపై కాసేపు విహరించారు. ఈ సందర్భంగా మంత్రి జూపల్లి మాట్లాడుతూ రాష్ట్రంలోని అందమైన పర్యాటక ప్రాంతాలు, పురాతన, చారిత్రక ప్రాంతాలతో పాటు టెంపుల్ టూరిజం, జల, సాహస క్రీడల టూరిజానికి అపారమైన అవకాశాలు ఉన్నాయన్నారు. ఇటీవలి కాలంలో వాటర్ స్పోర్ట్స్ విపరీతమైన ప్రజాదరణ పొందుతున్నాయనీ, దీన్ని దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో జల పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు జల విహార అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపడుతోందని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా నీటి వనరులను పరిశీలించి పర్యాటక అభివృద్ధికి అనుకూలమైన ప్రాంతాలను గుర్తించే పనిలో ఉన్నామని చెప్పారు. అంతర్జాతీయ ప్రాముఖ్యత వచ్చేలా కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలోని సోమశిల బ్యాక్ వాటర్, నాగార్జునసాగర్, ఇతర రిజర్వాయర్లు హైదరాబాద్‌లోని హుస్సేన్ సాగర్ తదితర ప్రాంతాలను తీర్చిదిద్దితే రాష్ట్రంలో జల పర్యాటకం గణనీయంగా అభివృద్ధి చెందుతుందని వివరించారు. పర్యాటక అభివృద్ధి సంస్థ వల్ల స్థానికులకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు రాష్ట్ర ఆదాయం పెరుగుతుందని చెప్పారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా పర్యాటక రంగ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించి దాన్ని అమలు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వానికి వ్యాపారాత్మక ధోరణి లేదనీ, నిరుపయోగంగా ఉన్న వాటిని పర్యాటకులకు అందుబాటులోకి తీసుకొచ్చేందుకు పీపీపీ మోడల్‌లో మౌలిక వసతులు కల్పిస్తామని అన్నారు. హుస్సేన్ సాగర్‌లో పెద్దలు పిల్లలు కలిసి వాటర్ స్పోర్ట్స్ ఎంజాయ్ చేసే విధంగా జెట్‌స్కి, కయక్, జెట్ అటాక్, వాటర్ రోలర్‌ను పర్యాటకులకు అందుబాటులోకి తెచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్ రెడ్డి, అమరావతి బోటింగ్ క్లబ్ సీఈవో తరుణ్ కాకాని తదితరులు పాల్గొన్నారు.

సుఖ్‌బీర్‌సింగ్‌బాదల్‌పై కాల్పులు!

అప్రమత్తం అయి పట్టుకున్న భద్రతా సిబ్బంది

సేవాదార్ శిక్షకొనసాగిస్తున్న రణ్‌బీర్‌పై సమీపం నుంచి కాల్పులు

అమృత్‌సర్, డిసెంబరు 4: పంజాబ్‌లోని అమృత్‌సర్ స్వర్ణదేవాలయం ఆవరణలో కాల్పులు కలకలం రేపాయి. పంజాబ్‌మాజీ ఉప ముఖ్యమంత్రి శిరోమణి అకాలిదళ్‌పార్టీ నేత సుఖ్‌బీర్ సింగ్ బాదల్‌పై ఆగంతకుడు ఒకరు కాల్పులుజరిపారు. ఆయన సేవాదారుగా శిక్షను కొనసాగిస్తుండగా ఈఘటన జరిగింది. స్వర్ణదేవాలయ ప్రవేశద్వారంవద్ద సుఖ్‌బీర్ చక్రాల కుర్చీపై సేవాదార్‌గా ఉండగా ఒక వృద్ధుడు ఆయనను సమీపించాడు. కొన్ని అడుగుల దూరంలోనే ఉనన ఆతడు ప్యాంట్ జేబులోంచి తుపాకీ తీసి సుఖ్‌బీర్‌పైకి కాల్పులుజరిపాడు. సుఖ్‌బీర్ వ్యక్తిగత సిబ్బంది వెంటనే ఆ వృద్ధుడిని అడ్డుకుని పక్కకు లాగేసి తర్వాత పోలీసులకు అప్పగించారు. కాల్పుల ఘటన అనంతరం కూడా సుఖ్‌బీర్ తన శిక్షను కొనసాగించారు. సతీమణి హర్‌సిమ్రత్‌కౌర్ బాదల్‌తో కలిసి స్వర్ణదే వాలయంలో వంటపాత్రలు శుభ్రంచేసారు. నిందితుడు నరైన్‌సింగ్‌చౌరా అని గుర్తించారు.

అసెంబ్లీ పనితీరును విద్యార్థులకు వివరించిన స్పీకర్ ప్రసాద్‌కుమార్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.డిసెంబరు4: జవహర్ బాలమంచ్ సంస్థ ఆధ్వర్యంలో ఎడ్యుకేషన్ టూర్ లో భాగంగా హైదరాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, మంచిర్యాలకు చెందిన 120 మంది విద్యార్థిని, విద్యార్థులు తెలంగాణ అసెంబ్లీని సందర్శించారు.ఈ సందర్భంగా శాసనసభ పనితీరును విద్యార్థులకు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వివరించారు. పియుసి చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే కే. శంకరయ్య, లెజిస్లేచర్ సెక్రటరీ డా.వి. నరసింహా చార్యులు, బాలమంచ్ సంస్థ స్టేట్ చైర్మన్ రిషికేశ్ రెడ్డి, సభ్యులు సునీల్ యాదవ్ , సాయికృష్ణలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం స్పీకర్ ప్రసాద్ కుమార్‌తో కలిసి విద్యార్థులు గ్రూప్ ఫోటో దిగారు.

అసెంబ్లీ,మండలి మెసెంజర్లకు నూతన ద్విచక్ర వాహనాలను అందించిన స్పీకర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.డిసెంబరు4: శాసనసభ, శాసనమండలి మెస్సెంజర్ లకు కేటాయించిన నూతన ద్విచక్ర వాహనాలను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పూజలు చేసి అందించారు.మెస్సెంజర్లు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు సమాచారాన్ని చేరవేయడంతో పాటుగా, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు శాసనసభల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు అందించడంలో సేవలు అందిస్తారు.పియుసి చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే కే. శంకరయ్య, లెజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఆలయాలను తీర్చిదిద్దుతున్నాం

వచ్చే బ్రహ్మోత్సవాలలోగా యాదాద్రి విమాన గోపురం స్వర్ణ తాపడం పనులు పూర్తి

33 మంది జూనియర్ అసిస్టెంట్లకు ఇఒలుగా పదోన్నతి

దేవాదాయ శాఖ వార్షిక ప్రగతి నివేదికలో మంత్రి కొండా సురేఖ

హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త : తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత సామాన్య భక్తులను దృష్టిలో పెట్టుకుని అద్భుతంగా తీర్చిదిద్దుతున్నామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ తెలిపారు. ముఖ్యంగా దేవాలయాల్లో కనీస సౌకర్యాలకు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చిందని వెల్లడించారు. డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ సాధించిన ప్రగతి వార్షిక నివేదికను మంత్రి సురేఖ బుధవారం హైదరాబాద్ శ్రీనగర్ కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయంలో ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్, కమిషనర్ శ్రీధర్, ఆర్జేసి రామకృష్ణారావు, అడిషనల్ కమిషనర్లు జ్యోతి, కృష్ణవేణి, ఏసిలు అంబుజ, లావణ్య, అంజనారెడ్డి, రామాంజనేయులు, సంధ్యారాణి, బాలాజి, రాష్ట్ర ఈవోల సంఘం అధ్యక్షుడు నరేందర్, ఆలయ ఈవో శ్రీనివాసశర్మ, టెంపుల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షుడు రంగారెడ్డి తదితరలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ సంవత్సర కాలంలో దేవాలయాల్లో పేరుకుపోయిన పెండింగ్ పనులను పూర్తి చేస్తూ దేవాలయాల అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తున్నామని చెప్పారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న 33 మంది జూనియర్ అసిస్టెంట్లకు గ్రేడ్ 3 ఈవోలుగా పదోన్నతి కల్పించి వారి కలను నిజం చేసిందనీ, అంతేకాకుండా 16 సంవత్సరాల సుదీర్ఘ కాలం తరువాత ఆలయ ఉద్యోగులు అందరికీ బదిలీలు చేపట్టడంతో పాటు ప్రమోషన్లు కల్పించామని స్పష్టం చేశారు. అలాగే, దాదాపు రూ.400 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని ప్రముఖ దేవాల యాలతోపాటు ఇతర దేవాలయాల్లో అభివృద్ధి పనులకు చర్యలు చేపడుతు న్నామన్నారు. వచ్చే బ్రహ్మోతవాల వరకు యాదగిరిగుట్ట దేవాలయ విమాన గోపురం పనులు పూర్తి చేస్తామనీ, దేశంలోనే ఎత్తయిన స్వర్ణ గోపురంగా ఈ దేవాలయం ఖ్యాతిగాంచనుందని చెప్పారు. అలాగే, భద్రాచలం, వేములవాడ దేవాలయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌లతో కట్టుదిట్టంగా ముందుకు పోతున్నట్లు తెలిపారు. భక్తుల నమ్మకాలు, విశ్వాసాలకు అనుగుణంగా ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లేలా దేవాలయాలను తీర్చిది ద్దుతామని ఈ సందర్భంగా మంత్రి సురేఖ వెల్లడించారు.

అసెంబ్లీ,మండలి మెసెంజర్లకు నూతన ద్విచక్ర వాహనాలను అందించిన స్పీకర్

ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్.డిసెంబరు4: శాసనసభ, శాసనమండలి మెస్సెంజర్ లకు కేటాయించిన నూతన ద్విచక్ర వాహనాలను అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ పూజలు చేసి అందించారు.మెస్సెంజర్లు శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులకు సమాచారాన్ని చేరవేయడంతో పాటుగా, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు శాసనసభల మధ్య ఉత్తర ప్రత్యుత్తరాలు అందించడంలో సేవలు అందిస్తారు.పియుసి చైర్మన్, షాద్‌నగర్ ఎమ్మెల్యే కే. శంకరయ్య, లెజిస్లేచర్ సెక్రటరీ డా. వి నరసింహా చార్యులుఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ఎంపీజే బాలికలు

స్పోర్ట్స్ మీట్‌ను ప్రారంభించిన సోసైటీ కార్యదర్శి సైదులు

హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త: రాష్ట్రంలోని మహాత్మా జ్యోతిరావ్ పూలే బీసీ గురుకులాల్లోని విద్యార్థులు జాతీయస్థాయి క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థుల ప్రతిభాపాటవాలు వెలుగులోకి రావడానికి రాష్ట్ర స్థాయి స్పోర్ట్స్ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుందని బీసీ గురుకుల విద్యాసంస్థల సోసైటీ కార్యదర్శి బడుగు సైదులు అన్నారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలలో భాగంగా జగదేవ్‌పూర్ బాలికల స్కూల్, కాలేజ్ (పుల్లారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల)లో నాలుగు రోజుల పాలు బాలికలకోసం నిర్వహించే స్పోర్ట్స్ మీట్‌ను బుధవారం ప్రారంభించారు. స్పోర్ట్స్ మీట్ లో అండర్ 14, 17, 19 విభాగాల్లో పోటీలు నిర్వహిస్తున్నామని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బీసీ గురుకులాల నుంచి 1400 మంది బాలికలు, 1400 మంది బాలురు ఈ పోటీల్లో పాల్గొంటున్నారని ఆయన అన్నారు.ఎం జె పి బాలురుల కోసం అండర్ 14, 17 ,19 విభాగాల్లో ఈ నెల మూడు నుంచి ఆరో తేదీ వరకు నాలుగు రోజులపాటు జ్యోతిష్మతి ఇంజనీరింగ్ కాలేజ్ అండ్ టెక్నాలజీ తుర్క పల్లిలో స్పోర్ట్స్ మీట్ జరుగుతుందన్నారు. అథ్లెటిక్స్, రన్నింగ్, జంపింగ్, త్రోబాల్, కబడ్డీ,కోకో,చెస్,వాలీబాల్ క్రీడాపోటీలు నిర్వహిస్తున్నామన్నారు.

ఇవి విజయోత్సవాలు కాదు..వికృత ఉత్సవాలు

కేంద్రహోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్

హైదరాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: కాంగ్రెస్ పార్టీ దృష్టిలో పిల్లలకు పురుగులు అన్నం పెట్టడం విజయం. వారి చావులు ఉత్సవాం అంటూ కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కుమార్ విమర్శించారు. ఈమేరకు ఎక్స్ వేదికగా పోస్టు చేశారు.

రింగురోడ్డుపై నుండి కిందపడి కాలిపోయిన లారీ

మేడ్చల్, డిసెంబరు 4. ప్రభాతవార్త : ప్రమాదవశాత్తు రింగురోడ్డుపై నుండి కిందపడిన లారీ మంటల్లో కాలిపోయి, డ్రైవర్ సజీవ దహనమైన సంఘటన మేడ్చల్ పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం నగరంలోని మియాపూర్ నుండి జవహర్‌నగర్ డంపింగ్ యార్డుకు చెత్త తీసుకెళుతున్న ఏపీ13యూక్యూ 3440 నంబరు గల పది టైర్లగల పెద్ద చెత్త వాహనం రింగురోడ్డుపై వెళుతుండగా మేడ్చల్ మండలంలోని గౌదవెల్లి గ్రామ పరిధిలో ఓఆర్ఆర్ అండర్ పాస్ వద్ద అదుపు తప్పి కింద పడిపోయింది. దీంతో వాహనంలో మంటలు చెలరేగి పూర్తిగా కాలిపోగా అందులో ఉన్న లారీ డ్రైవర్ పినబోయిన సందీప్ (25) వహనంలోనే చిక్కుకుని సజీవ దహనమయ్యాడు. మృతుడు సందీప్ భద్రాచలం ఇల్లందుకు చెందిన వాడు కాగా కీసర మండలం నాగారాం మున్సిపల్ పరిధి రాంపల్లిలో నివాసముంటూ లారీ డ్రైవర్‌గా పని చేస్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్చురీకి తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

రూ.210 కోట్లతో ఇండో-యుఎస్ స్టార్టప్ ఇన్నోవేషన్‌ను అబిరో క్యాపిటల్ ప్రోత్సాహం

హైదరాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: ఇండో-యుఎస్ వెంచర్ క్యాపిటల్ సంస్థ అబిరో క్యాపిటల్, ట్రాన్స్ ఫార్మేటివ్ టెక్నాలజీ స్టార్టప్‌లను ప్రోత్సహించే లక్ష్యంతో 25 మిలియన్ (210 కోట్లు)తో ఫండ్‌ను ప్రారంభించింది. ప్రపంచ సవాళ్లను పరిష్కరించడంపై దృష్టి సారించిన ఈ ఫండ్ ఏఐ, జెన్ ఏఐ, ఈఆర్పి సాస్, హెల్త్‌కేర్, ఫైనాన్షియల్ ఇన్‌క్లూజన్, తయారీ, సరఫరా గొలుసు, డెలివరీ వంటి అత్యాధునిక రంగాలలో స్టార్టప్‌లలో పెట్టుబడి పెట్టనుంది. రాబోయే నాలుగు సంవత్సరాల్లో, పేషెంట్ క్యాపిటల్, కార్యాచరణ నైపుణ్యం, గ్లోబల్ నెట్‌వర్క్‌లకు యాక్సెస్‌తో 12 నుంచి 15 స్టార్టప్‌లను బ్యాకప్ చేయాలని అబిరో క్యాపిటల్ లక్ష్యంగా పెట్టుకుంది. అబిరో క్యాపిటల్ వ్యవస్థాపకుడు వంశీ కోరాకు మాట్లాడుతూ "సాధికారత కలిగిన బృందాలు, క్రమశిక్షణతో కూడిన అమలు విజయానికి కీలకమని తాము నమ్ముతున్నామని అన్నారు. అబిరో క్యాపిటల్ సలహాదారు, టిహబ్ మాజీ సిఈఒ మహంకాళి శ్రీనివాస్ రావు మాట్లాడుతూ "స్టార్టప్‌లు నిధులకు మించిన సవాళ్లను ఎదుర్కొంటున్నాయన్నారు. టిహబ్ తాత్కాలిక సిఈఒ సుజిత్ జాగిర్దార్ మాట్లాడుతూ అబిరో క్యాపిటల్‌తో ఈ సహకారం రూపాంతర సవాళ్లను ఎదుర్కోవడంలో స్టార్టప్‌లను శక్తివంతం చేయడానికి మాభాగస్వామ్య దృష్టిని ప్రతిబింబిస్తుందన్నారు. టిహబ్‌లో జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఒలింపిక్ పతక విజేత పి.వి.సింధులు పాల్గొన్నారు.

7, 8, 9 తేదీలలో ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు

9న తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ చేయనున్న సిఎం

భారీ డ్రోన్ షో థమన్, రాహుల్ సిప్లిగంజ్, వందేమాతరంచే మ్యూజికల్ కాన్సర్ట్

హైదరాబాద్, డిసెంబరు 4 ప్రభాతవార్త: ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా ఈ నెల 7,8,9 తేదీలలో జరిగే ముగింపు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తెలిపారు. ప్రజాపాలన విజయోత్సవాల ముగింపు వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై బుధవారం సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ సలహాదారు శ్రీనివాసరాజు, హోం శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రవి గుప్తా, ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా, రోడ్లు, భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్, జిఏడి ముఖ్య కార్యదర్శి రఘునందన్‌రావులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా సిఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, ఉత్సవాల చివరి మూడు రోజుల్లో సచివాలయ ప్రాంగణంలో ముఖ్యమంత్రి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ తోపాటు మూడు రోజుల పాటు సిని రంగ ప్రముఖులచే మ్యూజికల్ నైట్, నగరంలోని ప్రముఖ హోటళ్లు, ట్యాంక్రా, రెస్టారెంట్లు, సంస్థలచే స్టాళ్ళ ఏర్పాటు, భారీ ఎత్తున డ్రోన్ షో, లేజర్ షో, క్రాకర్స్ షో తదితర కార్యక్రమాలుంటాయని తెలిపారు. డిసెంబర్ 7వ వందేమాతరం శ్రీనివాస్ బృందం, 8వ తేదీన రాహుల్ సిప్లిగంజ్, 9వ తేదీన థమన్‌చే సినీ సాంస్కృతిక కార్యక్రమాలుంటాయని తెలిపారు. ఈ సమావేశంలో, పర్యటక శాఖ కార్యదర్శి స్మితా సభర్వాల్, గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి బుద్ధ ప్రకాష్, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, జలమండలి ఎం.డి అశోక్ రెడ్డి, జిహెచ్ఎంసి కమిషనర్ ఇలంబర్తి, సంజయ్ కుమార్ జైన్, హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

హైదరాబాద్‌లో 'పుష్ప' వాడావుడి

నటుడు అల్లు అర్జున్‌ను చూసేందుకు థియేటర్ వద్ద ఎగబడిన ప్రేక్షకులు

హైదరాబాద్ (చిక్కడపల్లి), డిసెంబరు 4 ప్రభాతవార్త:పుష్ప2 చిత్రంలో హీరోగా నటించిన సినీ నటుడు అల్లు అర్జున్ బుధవారం రాత్రి ఆర్టీసీ క్రాస్ రోడ్ సంధ్య థియేటర్లో చిత్రం ప్రీమియర్ షోను వీక్షించాడు. భారీ అంచనాలు నెలకొన్న పుష్పటు డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ నటించిన ఈ భారీ యాక్షన్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా గురువారం విడుదలవుతున్న విషయం తెలిసిందే. ఇప్పటికే రిలీజ్ అయిన ట్రైలర్, పాటలు సామాజిక మాధ్య మాల్లో విషయంగా స్పందన లభిస్తుంది. అల్లు అర్జున్ థియేటర్‌కి వచ్చిన విషయం తెలుసుకున్న ఆయన అభిమానులు పెద్ద ఎత్తున అక్కడ చేరుకొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా పుష్ప2 హంగామా మొదలైంది. పుష్ప2 ప్రిమియర్ షో కోసం బన్నీ సంధ్యథియేటర్‌కు వచ్చారు. అభిమానులతో కలిసి పుష్ప2 చిత్రాన్ని బన్నీ వీక్షి ంచనున్నారు.అల్లుఅర్జున్ రాకతో ఆర్టీసీ క్రాస్ రోడ్డుకు అభిమా నులు భారీగా చేరుకున్నారు.

పవర్ గ్రిడ్ సదరన్ రీజియన్ ఇడిగా నాగరాజు బాధ్యతల స్వీకరణ

హైదరాబాద్, డిసెంబరు 4, ప్రభాతవార్త: పవర్ గ్రిడ్, సదరన్ రీజియన్ ట్రాన్స్ మిషన్ ఎగ్జిక్యూటివ్ డైరక్టరుగా ఎ నాగరాజును కేంద్రం నియమించింది. ఈ సదరన్ రీజియన్ పరిధిలోలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని సబ్ స్టేష న్లతో పాటు, కర్నాటకలోని కొంతభాగం ఉంది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్‌లోని పవర్ గ్రిడ్ సదరన్ రీజియన్‌కార్యాలయంలో ఆయన బాధ్యతలను స్వీకరించారు. నాగరాజు ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్‌లో గ్రాడ్యుయేట్ చేశారు. 1986లో ఎన్టీపీసీలో ఇంజనీర్ ట్రైనిగా అతని వృత్తి ప్రారంభం అయిన తదుపరి, 1991లో పవర్ గ్రిడ్‌లో ఇంజనీర్‌గా చేరారు. 38 సంవత్సరాల కంటే ఎక్కువ అనుభాన్ని కలిగిన నాగరాజు ట్రాన్సిమిషన్ విభాగంలో పనిచ

10 వికెట్ల తేడాతో నెగ్గిన ఇండియా

యుఎఇ 137 రన్స్‌కు ఆలౌట్

ఢిల్లీ: ఆసియా కప్‌లో ఇవాళ జరిగిన మ్యాచ్‌లో ఇండియా -19 జట్టు 10 వికెట్ల తేడాతో యునైటెడ్ అరబిక్ ఎమిరేట్స్ (యూఏఈ) జట్టుపై విజయం సాధించింది. ఫస్ట్ బ్యాటింగ్ చేసిన యూఏఈ జట్టు 44 ఓవర్లలో 137 రన్స్‌కు ఆలౌటైంది. రాయన్ అత్యధికంగా 35 రన్స్ చేశాడు. యుదజిత్ గుహ 3 వికెట్లు తీసుకోగా, చేతన్ శర్మ, హార్దిక్ రాజ్‌లు చెరి రెండు వికెట్లు తీసుకున్నారు. 138 రన్స్ టార్గెట్‌తో బరిలోకి దిగిన ఇండియా జట్టు సునాయాసంగా విజయాన్ని అందుకున్నది. 1601 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 143 రన్స్ చేసి 10 వికెట్ల తేడాతో భారత్ విక్టరీ కొట్టింది. వైభవ్ సూర్యవంశీ 76 పరుగులు, ఆయుష్ మాత్రే 67 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచారు. వైభవ్ ఇన్నింగ్స్‌లో ఆరు సిక్సర్లు, మూడు ఫోర్లు ఉన్నాయి. కాగా కోటి రూపాయలు పెట్టి వైభవ్‌ను ఐపీఎల్‌లో రాజస్థాన్ జట్టు కొన్న విషయం తెలిసిందే.



జాతీయ క్రీడల షెడ్యూల్ ఖరారు

ఉత్తరాఖండ్‌లో జనవరి 28 నుండి ఫిబ్రవరి 14 వరకు

ఢిల్లీ: 38వ జాతీయ క్రీడల నిర్వహణ తేదీలు ఖరారు అయ్యాయి. ఈ జాతీయ క్రీడలకు ఉత్తరాఖండ్ వేదిక కానుంది. ఈ క్రీడలకు 2025, జనవరి 28 నుండి ఉత్తరాఖండ్ ఆతిథ్యం ఇవ్వనుంది. ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ 36వ క్రీడల తేదీ, జాబితాను విడుదల చేస్తూ అధికారిక లేఖను విడుదల చేసింది. 38వ జాతీయ క్రీడలను ఉత్తరాఖండ్లో జనవరి నుండి ఫిబ్రవరి వరకు నిర్వహించనున్నట్లు భారత ఒలింపిక్ సంఘం ఒక లేఖను విడుదల చేస్తూ అధికారికంగా ప్రకటించింది. ఈ పోటీలలో ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ 32 ఒలింపిక్ క్రీడలతో పాటు, ఉత్తరాఖండ్ లోని నాలుగు స్థానిక క్రీడలను చేర్చింది. మల్కామ్, యోగాసన్, రాఫ్టింగ్, కలరిపయట్టులను స్థానిక క్రీడలుగా చేర్చారు. ఈ తీసుకున్న ఈ నిర్ణయం పట్ల ఉత్తరాఖండ్ రాష్ట్ర క్రీడల మంత్రి రేఖా ఆర్య సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇది వారి సన్నాహాలకు ఆమోదముద్ర లాంటిదని అన్నారు. షెడ్యూల్ ప్రకటించిన తర్వాత ఆయా తేదీల ప్రకారం ఉత్తరాఖండ్ ఇప్పటికే సన్నాహాలు చేస్తోందని, ఈ తేదీలను ముఖ్యమంత్రి పుష్కర్ సింగ్ ధామి కూడా సిఫార్సు చేశారని రేఖా ఆర్య తెలిపారు. ఈ కార్యక్రమం అనేక విధాలుగా చారిత్రాత్మకంగా నిలుస్తుందని ఆవిడ అన్నారు. రాష్ట్రంలోని క్రీడాకారులను ప్రోత్సహిస్తూ.. ఇది తమకు అపూర్వమైన అవకాశమని, తమ రాష్ట్ర క్రీడాకారులు సొంత మైదానంలో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వగలరని ఆమె అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడాకారుల సన్నద్ధత శరవేగంగా సాగుతున్నదని, ఉత్తరాఖండ్ క్రీడాకారులు ఈసారి రాష్ట్రానికి పతకాల పట్టికలో ముందు వరుసలో స్థానంలో నిలుపుతారని రేఖ ఆర్య అన్నారు.

వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో మళ్లీ డ్రా

ఢిల్లీ: ప్రపంచ చెస్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్‌లో భారత్, చైనాకు మధ్య మ్యాచ్ మళ్లీ డ్రా అయింది. భారత్ తరపున దొమ్మరాజు గుకేశ్, చైనా తరపున డింగ్ లిరెన్ మధ్య జరుగుతున్న వరల్డ్ చెస్ ఛాంపియన్‌షిప్ మ్యాచ్ గత కొన్ని రౌండ్‌లుగా డ్రాల పరంపర కొనసాగుతోంది.వీరిద్దరి మధ్య జరిగిన ఏడో గేమ్ కూడా

మరోసారి డ్రాగా ముగిసింది. ఛాంపియన్‌షిప్ సమరంలో ఇది వరుసగా నాలుగో డ్రా కావడం విశేషం. ఐదు గంటల 22 నిముషాల పాటు సాగిన గేమ్‌లో 72 ఎత్తుల తర్వాత ఆటను ముగించేందుకు గుకేశ్, లిరెన్ అంగీకరించారు. అయితే కీలక దశలో గెలిచే స్థితిలో నిలిచిన గుకేశ్ దాన్ని వృధా చేసుకోవడం అతడిని నిరాశ పరిచే అంశమైంది. తెల్ల పావులతో ఆడిన గుకేశ్ ఓపెనింగ్ నుంచే దూకుడుగా ఆడి ప్రత్యర్థిపై వత్తిడి పెంచాడు. గుకేశ్ 44వ ఎత్తు తర్వాత లిరెన్ ఓటమికి బాట పడినట్లుగా కనిపించింది. అయితే ఈ గెలుపు అవకాశాన్ని వాడుకోలేక గుకేశ్ వేసిన 45వ ఎత్తు లిరెన్ మళ్లీ కోలుకునేలా చేసింది. ఏడు గేమ్‌ల తర్వాత ఇద్దరూ చెర 3.5 పాయింట్లతో ఉన్నారు.

డబ్ల్యుటిసి రేసులో ఆ 2 జట్ట్

జరిమానా, పాయింట్లలో కోత

బిగ్ షాకిచ్చిన ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్

ఢిల్లీ: జట్లలో కీలక మార్పులు చోటు చేసుకుంటునన ప్రస్తుత పరిస్థితుల్లో ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసు చాలా ఉత్కంఠగా మారింది. భారత్‌తో సహా కొన్ని జట్లు ఇప్పటికీ రేసులో నిలిచాయి. ఆస్ట్రేలియాలో విజయంతో ఆరంభించి తన స్థానాన్ని మెరుగుపరుచుకున్న టీమ్‌ఇండియా, ఇప్పుడు అడిలైడ్‌లో జరిగే రెండో టెస్టులో మరింత పటిష్టం చేసుకోవాలనుకుంటోంది. అయితే, ఈ టెస్టుకు ముందు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) రెండు జట్లపై చర్యలు తీసుకుని ఈ రెండు జట్లకు రెట్టింపు శిక్ష విధించింది. ఈ జట్లు న్యూజిలాండ్, ఇంగ్లాండ్. క్రైస్ట్‌చర్చ్‌లో ఇరు జట్ల మధ్య టెస్ట్ సిరీస్‌లో మొదటి మ్యాచ్ జరిగింది. ఇందులో న్యూజిలాండ్, ఇంగ్లండ్ జట్లు సమయానికి ఓవర్‌లను పూర్తి చేయలేక పోయాయి. ఈ కారణంగా, ఇప్పుడు రెండు జట్లకు జరిమానా విధించింది. కొన్ని పాయింట్లను కూడా తగ్గించింది. క్రైస్ట్‌చర్చ్‌లో జరిగిన మ్యాచ్‌లో ఇంగ్లండ్ 8 వికెట్ల తేడాతో న్యూజిలాండ్‌ను ఓడించింది. కేవలం 4 రోజుల్లోనే ముగిసిన ఈ మ్యాచ్‌లో ఆతిథ్య న్యూజిలాండ్ ఘోర పరాజయాన్ని చవి చూసింది. ఇటీవల భారత పర్యటనలో టీమ్ ఇండియాను 30తో క్లీన్ స్వీప్ చేసిన సంగతి తెలిసిందే. ఇటువంటి పరిస్థితిలో, కివీస్ నుంచి స్వదేశంలో మెరుగైన ప్రదర్శన ఆశించారు. అంతేకాకుండా, ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌లో ఫైనల్‌కు చేరుకోవాలనే ఆశలు కూడా పెరిగాయి. అయితే, 2021 టెస్ట్ ఛాంపియన్ న్యూజిలాండ్ అవకాశాలు దాదాపు ఇప్పుడు ముగిశాయి. ఈ ఓటమితో న్యూజిలాండ్ ఇప్పటికే షాక్‌కు గురైంది. ఇప్పుడు స్లో ఓవర్ రేట్ కారణంగా పాయింట్లు తగ్గడంతో పరిస్థితి మరింత దిగజారింది. ఆ తర్వాత ఐసీసీ కూడా మందలించింది. తాజాగా జరిగిన ఈ మ్యాచ్‌లో ఓవర్లు పూర్తి చేయనందుకు ఇరు జట్లకు శిక్ష విధించింది. మ్యాచ్‌లో అంపైర్లు స్లో ఓవర్ రేట్లకు ఇంగ్లాండ్, న్యూజిలాండ్‌లను దోషులుగా నిర్ధారించారని ఐసిసి ప్రకటించింది. దీంతో మ్యాచ్ రిఫరీ డేవిడ్ బూన్ ఇరు జట్లకు శిక్షను ఖరారు చేసింది. ఈ మ్యాచ్‌లో, రెండు జట్లూ నిర్ణీత సమయానికి 3 ఓవర్లు వెనుకబడి ఉన్నాయి. ఆ తర్వాత రెండు జట్ల మొత్తం 11 మంది ఆటగాళ్లలో 15 శాతం మ్యాచ్ ఫీజును మినహాయించాలని రిఫరీ నిర్ణయించారు. అలాగే, నిబంధనల ప్రకారం వెనుకబడిన ప్రతి ఓవర్‌కు ఒక పాయింట్ కోత విధించారు. ఈ విధంగా న్యూజిలాండ్, ఇంగ్లండ్ చెరో 3 పాయింట్లు కోల్పోయాయి. ?దీంతో వరల్డ్ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ రేసుకు చేరుకోవడంలో వీటి పరిస్థితి దాదాపు మరింత దిగజారింది.

బంగ్లాదేశ్ చారిత్రాత్మక విజయం

108 పరుగుల తేడాతో వెస్టిండీస్ చిత్తు

ఢిల్లీ: వెస్టిండీస్‌తో జరిగిన రెండో టెస్టులో బంగ్లాదేశ్ చారిత్రాత్మక విజయం సాధించింది. ఆతిథ్య వెస్టిండీస్‌ను ఏకంగా 101 పరుగుల తేడాతో చిత్తుగా ఓడించింది. తద్వారా కరేబియన్ గడ్డపై పదిహేనేళ్లలో తొలి టెస్టు గెలుపు నమోదు చేసింది. అంతేకాకుండా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్-2023-25 పాయింట్ల పట్టికలో వెస్టిండీస్‌ను వెనక్కి నెట్టింది. కాగా రెండు టెస్టులు, మూడు వన్డేలు, మూడు టీ20లు ఆడేందుకు బంగ్లాదేశ్ కరేబియన్ పర్యటనకు వెళ్లింది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య అంటిగ్వా వేదికగా తొలి టెస్టు జరుగగా, విండీస్ 201 పరుగుల తేడాతో భారీ విజయం సాధించింది. దీంతో సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలో నిలిచింది. అయితే రెండో టెస్టులో మాత్రం బంగ్లాదేశ్ వెస్టిండీస్‌కు ఊహించని షాకిచ్చింది. జాకర్ అలీ బ్యాట్‌తో, తైజుల్ ఇస్లాం బాల్‌తో చెలరేగడంతో బ్రాత్ వైట్ బృందాన్ని మట్టికరిపించింది. జమైకా వేదికగా జరిగిన ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన బంగ్లా తొలుత బ్యాటింగ్ చేసింది. బ్యాటర్లంతా నామమాత్రపు స్కోర్లకే పరిమితం కావడంతో తొలి ఇన్నింగ్స్‌ల 164 పరుగులకే ఆలైట్ అయింది. ఓపెనర్ షాద్‌మన్ ఇస్లాం 64 పరుగులు, కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ 36 పరుగులతో రాణించడంతో ఈ మేర స్కోరు సాధించింది. ఇందుకు బదులిచ్చేందుకు సిద్ధమైన విండీస్ 146 పరుగలకే కుప్పకూలింది. బంగ్లా యువ పేసర్ నహీద్ రాణా 5 వికెట్లుతో చెలరేగి విండీస్ బ్యాటింగ్ ఆర్డర్ పతనాన్ని శాసించాడు. ఈ క్రమంలో 18 పరుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ మొదలుపెట్టిన బంగ్లాదేశ్ 268 పరగులు సాధించింది. కెప్టెన్ మెహదీ హసన్ మిరాజ్ 42 పరుగులతో రాణించగా, వికెట్ కీపర్ బ్యాటరన జాకర్ అలీ 91 పరుగులతో దుమ్ములేపాడు. ఈ నేపథ్యంలో పర్యాటక బంగ్లాదేశ్ వెస్టిండీస్ ముందు 287 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. అయితే టార్గెట్‌ను ఛేదించే క్రమంలో వెస్టిండీస్‌ను ప్రారంభం నుంచే బాంగ్లా బౌలర్లు తిప్పలు పెట్టారు. ముఖ్యంగా సిన్సన్నర్ తైజుల్ ఇస్లాం ఓపెనర్లలో మ ఐకేల్ లాయిస్ 6 పరుగులతో పాటు, కెప్టెన్ బ్రాత్‌వైట్ 43 పరుగుల వద్ద ఔట్ చేసి వికెట్ల పతనానికి నాంది పలకగా, పేసర్లు టస్కిన్ అహ్మద్, హసన్ మహమూద్, నహీద్ రాణా అతడికి సహకారం అందించారు. ?ఇక విండీస్ బ్యాటర్లలో కేవం హోల్డ్ 55 పరుగులతో అర్ధ శతకం చేసి కాసేపు పోరాడే ప్రయత్నం చేయగా, తైజుల్ ఇస్లాం అతడిని పెవిలియన్‌కు పంపి మరోసారి దెబ్బ కొట్టాడు. ?క నహీద్ రాణా షమార్ జోసెఫ్ 8 పరుగులకు 10వ వికట్‌గా వెనక్కి పంపడంతో విండీస్ కథ ముగిసిపోయింది. 185 పరుగలకే వెస్టిండీస్ ఆలౌట్ కాగా, బంగ్లా 101 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. తద్వారా సిరీస్‌ను 1-1తో సమం చేసింది.

విశ్వసనీయ వాణిజ్య కేంద్రంగా భారత్

న్యూఢిల్లీ, డిసెంబరు 4: ప్రపంచంలో అత్యంత సమర్థమత మైన, విశ్వసనీయ వాణిజ్య కేంద్రంగా అవతరిం చడమే భారత్ లక్ష్యమని కేంద్ర వాణిజ్య శాఖ కార్యదర్శి సంజయ్ మల్హోత్రా ప్రకటించారు. ఆర్థిక ఆపరేటర్ల (ఏఈవోలు) భాగస్వామ్య విస్తరణ, సమగ్ర స్వేచ్ఛా ఆర్థిక కేంద్రాలు, వినూత్న మైన విధా నాలను ప్రోత్సహించడం వల్ల ఇది సాధ్యమవుతుందని చెప్పారు. సులభమైన వాణిజ్యం, అంతర్జాతీ య అనుసంధానతతో నూతన బెంచ్‌మార్క్‌లను (ప్రమాణాలు) ఏర్పాటు చేయాలనే భారత్ సత్యం అని ఢిల్లీలో జరిగిన అంతర్జా తీయ ఎఇఒల సదస్సు లో భాగం గా మల్హోత్రా తెలిపారు, టెక్నాలజీ, విశ్వాసం రెవెన్యూ విభాగా నికి రెండు స్తంభా లుగా పేర్కొన్నారు. ప్రత్యక్ష, పరోక్ష పన్నుల నిర్వహణలో భారత్ టెక్నాలజీని అమలు చేస్తున్నట్లు చెప్పారు. అప్పీళ్లు, రీఫండ్‌లు చెల్లింపులు తదితర సేవలన్నీ ఆన్‌లైన్‌లో అందిస్తున్నట్లు వివరిం చారు. బిలియన్ల కొద్దీ బిల్లులను యేటా జారీ చేస్తు న్నాం. టెక్నాలజీసాయం లేకుండా ఈ స్థాయిలో నిర్వహా ణ సాధ్యంకాదు. భారత్ అన్ని పోర్టు లను ఆటోమేట్ చేయాలను కుంటోంది. 20 ప్రధాన పోర్టుల్లో 17 పోర్టులు ఇప్పటికే ఆటో మేట్‌గామారాయి.పోర్టుల్లో అన్నిసేవలను, అన్నిసమయా ల్లో ఎలక్ట్రానిక్ రూపం లో అందించేందుకు కృషి చేస్తున్నాం అని పేర్కొ న్నారు.

స్టీల్‌మ్యాన్ టెలికం షేర్ల ర్యాలీ

ముంబై, డిసెంబరు 4: దేశీయ స్టాక్ మార్కెట్లు ఒడిదొడుకుల్లో ఉన్నప్పటికీ కొన్ని కంపెనీల షేర్లు మాత్రం అవేవీ పట్టిం చుకోకుండా రాకెట్ వేగంతో దూసుకుపోతున్నా యి. అయితే ఏకంగా 20శాతం పెరిగి స్టాక్ మార్కెట్లో అందరి దృష్టిని ఆకర్షిస్తున్న కంపెనీ షేర్లు టాక్ ఆఫ్ ది టౌన్ కావటానికి కారణం ముఖేష్ అంబానీ కంపెనీ అని తెలుస్తోంది. వివరాల్లోకి వెళితే.. స్టీల్‌మ్యాన్ టెలికాం కంపెనీ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 20శాతం అప్పర్ సర్క్యూట్ తాకింది. ఇన్వెస్టర్ల నుంచి షేర్ల కొనుగోలు కోసం భారీగా స్పందన రావటంతో ఒక్కో షేరుధర ఈక్రమంలో రూ.154.80 రేటు వద్దకు ఇంట్రాడేలో చేరుకున్నాయి. అయితే కంపెనీ షేర్లలో హఠాత్తుగా భారీ పెరుగుదల రావటం, ఇన్వెస్టర్లు షేర్ల కొనుగోలు కోసం ఆతృతపడటానికి పెద్ద కారణం ఒకటి ఉంది. కంపెనీ రిలయన్స్ జియో సంస్థ నుంచి ఏకంగా రూ.147 కోట్ల విలువైన వర్క్ ఆర్డర్ పొందినట్లు వెల్లడి కావటంతో స్టాక్ ధర రాకెట్ వేగం తో పరుగులు పెట్టడం ప్రారంభించింది.కంపెనీ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్స్ ప్రకారం,ఇండోర్ స్మాల్ సెల్స్, ఇండోర్ అండ్ అవుట్ డోర్ వైఫై, ఎంటర్‌ప్రైజ్ యూబీఆర్ నిర్వహణ కోసం ఫ్రంటెండ్, బ్యాక్ ఎండ్ మరియూ సూపర్‌వైజరీ టీమ్‌ను అందిస్తుంది. ఈడీల్ దాదాపు 3 ఏళ్లపాటు ఉండనుందని తెలుస్తోంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ. 123.84 కోట్ల కంటే అంబానీ సంస్థ నుంచి పొందిన ఆర్డర్ విలువ చాలా ఎక్కువగా ఉండటంగమనార్హం. టెలికాం పరిశ్రమలో కంపెనీకి సర్వీస్ ప్రొవైడర్‌గా గుర్తింపు ఉన్న సంగతి తెలిసిందే. కమ్యూనికేషన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను నిర్వహించడం, విస్తరించడంపై కంపెనీ దృష్టి సారిస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా రెండవ అతిపెద్ద టెలికాం మార్కెట్ గా ఉన్న భారత్ గడచిన దశాబ్ద కాలంగా రిలయన్స్ జియో ఎంట్రీతో టెక్నాలజీ పరంగా కూడా భారీ మార్పులను చూస్తోంది.

గగనతలంలో 17 కోట్ల మంది!

తీవ్రమైన వడి గాలులు, ఇతర వాతావరణ సంబంధ అంత రాయాలతో 2024 ఏప్రిల్-సెప్టెంబర్ కాలం పాక్షి కంగా ప్రభావితమైంది. భారతీ య విమానయాన సంస్థలకు అంతర్జాతీయ ప్రయాణికుల ట్రాఫిక్ వృద్ధి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ప్రథమార్ధంలో 16.2 శాతంగా ఉంది ఇకపై వివరాలు ద్వితీయార్ధం పుంజుకోవచ్చు. 2024 ఏప్రిల్-సెప్టెంబర్ మధ్య విమానయాన సంస్థల ఆదాయాలు పెరిగాయి. విమా నాలు నిలిచిపోయాడు. అధిక ఇంధన ధరలు ఇందుకు కారణం. కానీ ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ద్వితీయార్ధం ప్రయాణీదుల సంఖ్య ఏరిగి ఆదాయం పుంజుకోవొచ్చని అంచనా. ఎయిర్లైన్స్ వ్యయాలనిర్మాణం సాధారణంగా రెండు విషయాల రైన్ ఫ్యూయల్ (ఏటిఎఫ్) ధరలు, రూపాయి మారకు కదలిక ఆధారంగా ఉంటుంది. ధరతో 202425 మొదటి ఎనిమిది నెలల్లో సగటు ఏటిఎఫ్ ధరలు 6.8కాలం తగ్గి కిలోలీటరుకు రూ.36,192కు చేరుకున్నాయి. మొత్తం వ్యయా ల్లో ఇంధన ఖర్చులు దాదాపు 30 నుంచి 40 శాతం వరకు ఉంటాయి. నిర్వహణ వ్యయాలు 3550 శాతంగా ఉన్నా యి. విమానాల లీజు చెల్లింపులు, ఇందన ఖర్చులు, విమానాలు, ఇంజన్ నిర్వహణ వ్యయా లు డాలర్ పరంగా నిర్ణయించబడతాయి. కొన్ని విమానయాన సంస్థలు విదేశీ కరెన్సీ రుణాన్ని కలిగి ఉన్నాయి. దేశీయ విమానయాన సంస్థలు కూడా తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనుగుణంగా వచ్చే ఆదాయా లపై విదేశీ కరెన్సీలో నికర చెల్లింపులు చేయాల్సిన రేటింగ్ ఏజెన్సీ. దేశీయ, అంతర్జాతీయ విమాన ప్రయా ణికుల ట్రాఫిక్‌లో నిరంతర వృద్ధి మధ్య భారతీయ విమానయాన పరిశ్రమపై స్థిర(స్టేబుల్)రేటింగ్‌ను కొనసాగించండి. 2024-25లో విమానయాన పరిశ్రమనష్టం రూ.2,000 రూ.3,000 కోట్ల వరకు ఉంటుందని చెబుతోంది.

మరో సిమెంట్ కంపెనీపై అదానీ ఫోకస్ !

ముంబై, డిసెంబరు 4: దాదాపు రెండేళ్ల గా అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారంలో కొనుగోళ్లను చేపడుతోంది. అంబుజా, ఏసీసీ సిమెంట్స్ నుంచి ఇప్పటి వరకు దాదాపు అరడజనుకు పైగా కంపెనీల్లో కీలక వాటాలను కొనుగోలు చేసిన సంగతి తెలిసిందే. దీంతో అదానీ గ్రూప్ సిమెంట్ వ్యాపారంలో మొదటి స్థానంలో ఉన్న బిర్లాలకు చెందిన అల్ట్రాటెక్‌తో పోటీ పడుతోంది. ఈ క్రమంలో అదానీ గ్రూప్ మరో కీలక కొనుగోలు కోసం సిమెంట్ రంగంలో చర్చలు కొనసాగిస్తోందని వార్త వెలుగులోకి వచ్చింది. తాజాగా అదానీ గ్రూప్ సంస్థ అంబుజా సిమెంట్ ప్రస్తుతం స్టార్ సిమెంట్ కంపెనీలో కీలక వాటాల కొనుగోలు కోసం చర్చలు జరుపుతున్నట్లు వెల్లడైంది. అదానీ తన వ్యాపార విస్తరణ ప్రణాళికలో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. చర్చలు ఏ స్థాయిలో ఉన్నాయి. లావాదేవీ వివరాలు వంటి విషయాలు బయటకు రానప్పటికీ ఈ డీల్ మూల్యాంకనం కోసం కన్సల్టెన్సీ సంస్థ ఇవై నియమించినట్లు తెలిసింది. ఈ విషయంపై ఇప్పటి వరకు అదానీ గ్రూప్ కానీ, స్టార్ సిమెంట్ కానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. దేశంలోని ఈశాన్య ప్రాంతంలో స్టార్‌సిమెంట్ కంపెనీకి మెజారిటీ మార్కెట్ వాటా ఉన్నందున ఈ వ్యూహాత్మక కొనుగోలు జరుగుతోందని నిపుణులు చెబుతున్నారు.ఈశాన్య రాష్ట్రాల్లో సిమెంట్ వ్యాపారంలో కింగ్‌గా కొనసాగుతున్న స్టార్ సిమెంట్ సంస్థకు ప్రస్తుతం 7.7 మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థం ఉన్నాయి. అయితే 2030 నాటికి కంపెనీ దీనిని దాదాపు 25 మెట్రిక్ టన్నుల వార్షిక ఉత్పత్తి స్థాయిలకు పెంచాలని చూస్తున్నట్లు సమాచారం. కంపెనీకి మేఘాలయలో కంపెనీకి ఉత్పత్తి ప్లాంట్ ఉంది. 2001లో స్థాపించబడిన కంపెనీ దేశంలోని పేరుగాంచిన సిమెంట్ కంపెనీల జాబితాలో స్థానాన్ని దక్కించుకుంది.

Printed and Published by Girish Sangi, CMD And Manging Editor On Behalf Of Aga AGA Publications LTD, MGM Hospital road Warangal , TELANGANA-506002 RIN No ; 64849/96 Editor * Damerla Saibaba, * Responsible for Selection Of News Under the PRB Act. Regd : No.H/SD/337/12-14 postal line liance-L/R NP WGL-8/12-14